సంపాదకీయం

# మహిళలు మహారాణులే



మహిళలు మహారాణులే ...ప్రస్తుతప్రపంచ చరిత్రలో మహిళకు ఇచ్చే అరుదైన గౌరవం మరి దేనికి ఇవ్వబడట లేదు. ఇది చరిత్ర సత్యం. ప్రతీ మగాడి అభివృద్ధి వెనుక మహిళ కారణం. అయినప్పటికీ ప్రతీ పురుషుడు మహిళలను నోటిమాటలతో పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. కానీ క్రియా రూపంలో మహిళకు ఇవ్వవలసిన స్థానాన్ని ఇవ్వలేకపోతున్నారు. ప్రతీ రంగంలో పురుషునితో సమానంగా స్త్రీని చూడలేకపోతున్నారు. ఒకనాటి బలహీనమైన ఘటముగా స్త్రీని చిత్రీకరించి సమాజంలో స్త్రీ తన సత్తాను చూపే పరిస్థితిని ఆనాడు కల్పించకపోవడమే ఈనాడు ప్రతీ మహిళ వెనుకబడుటకు కారణం. అయినా నేటి మహిళ పురుషులతో సమానంగా తన సత్తాను నిరూపించుకుంటుంది. కానీ భార్య రూపంలో,కుమారై రూపంలో,తల్లి రూపంలో సోదరీ రూపంలో ఇలా ఏదో రూపంలో సంస్కృతి,సంప్రదాయల నడుమా అణచబడుతూనే ఉంది. వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వం కూడా సరైన రీతిలో మహిళకు తగు రీతిలో రిజర్వేషన్లు కూడా కల్పించలేకపోతుంది. ఒక ప్రక్క మహిళ తన మనుగడ కోసం పోరాటం సాగిస్తుండగా,మరో ప్రక్క లైంగిక దాడులతో,మానవ మృగాల కంబంధ హస్తాలలో బలైపోతుంది. తనను తాను రక్షించుకొనే పోరాటం చేస్తునే ఉంది. రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ భద్రత కోసం ఎన్ని చట్టాలు చేసిన,ఎన్ని రక్షణ వలయాలు ఏర్పాటుచేసిన బలి అవుతూనే తనను తాను కాపాడుకుంటూ తన ఉనికిని చాటుతూనే ఉంది నేటి మహిళ. పురుష అహంకార లోకంలో ప్రతి మహిళ తనకున్న హక్కులను కాపాడుకుంటూ,ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన తానున్న స్థితిలో దేశానికి,సంఘానికి,సమాజానికి తను లేని లోటును చూపకుండా సేవలు చేస్తూ ఉంటుంది. స్త్రీ గొప్పతనాన్ని ఎలా వర్ణించగలుగుతాము...?తన నోరు తెరిచి నడుము కట్టుకొని సమాజసేవ కొరకు సహాయంలేని వారికి,కష్టలలో ఉన్నవారికి న్యాయం కోసం పోరాడుతుంది. గుణవతియైన భార్యగా,తన భర్తకు ముత్యం కంటే అమూల్యమైనదిగా ,నమ్మకమైన దానిగా తాను బ్రతికే కాలంలో కుటుంబానికి,భర్తకు మంచి చేస్తూ కష్టపడి కుటుంబంలో వున్న ప్రతీ ఒక్కరిని లాలించి,పాలించి,ప్రొత్సహించి,తను వెలుగుతూ తనను నమ్ముకున్నవారి కొరకు కరిగిపొతుంది. తను చేసే ప్రతీ పనిలో జ్ఞానముతో ఇతరులకు లాభకరముగా నమ్మకంగా తన సేవలు అందిస్తుంది. ఇంత సౌందర్య సుగుణాలు కలిగిన స్త్రీకి తగు రీతిలో న్యాయాన్ని చేయ్యలేని పురుషులు,నాయకులు,ప్రభుత్వాలు,సంస్థలు తలవంచుకోకతప్పదు. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే మహిళా దినోత్సవాలను అడంభరముగా జరిపి చేతులు దులుపుకొనుట కంటే స్త్రీని స్త్రీగా గుర్తించగలిగితే చాలు. నేటి మహిళ ఎదుర్కొంటున్న సమస్యలు రాబోయే తరాల మహిళలు ఎదుర్కొకుండా మహిళలకు రావలసిన, చెందాల్సిన హక్కులు,రిజర్వేషన్లు, కల్పించే విధంగా చిత్త శుద్ధితో అధికారులు, నాయకులు,రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తే మహిళ అబలగా కాకుండా ఒక శక్తిగా ఎదుగుతుంది.

ఎడిటర్,
**తాళ్ళూరి ప్రసన్న కుమార్**
B.Com., B.L., MLisc., PGWMMT., PGDY.,
**Cell : 88866 14444**

Human Rights Protection Council For Social Justice
www.hrpcsj.com, Toll Free: 9505554666

LOGO

**ఈ సంస్థ బ్లడ్ బ్యాంక్,బ్లడ్ డొనేషన్, హ్యూమన్ రైట్స్ ఎడ్యూకేషన్ ప్రోగ్రామ్‌లు, ఆనాధ పిల్లల శరణాలయాలు, హ్యూమన్‌రైట్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లు ఉచితంగా ఈ సంస్థ సేవ చేస్తుంది.**
**ఎవరికైన బ్లడ్ కావలసిన, లేక హ్యూమన్ రైట్స్ ఎడ్యూకేషన్ మెటీరియల్స్ కావలసిన,ఎక్కడైనా హ్యూమన్ రైట్స్ ఎడ్యూకేషన్‌పై స్పెషల్ క్లాసులు చెప్పాలన్నా... ఇవన్నీ ఉచితంగా అంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్టాలలో మా ప్రతినిధులు మీకు సేవ చేయడానకి సిద్దంగా ఉన్నారు. మీకు ఏ సహాయం కావలసిన మమ్ముని సంప్రదించండి.**

Sudhakar Photo

Shri Sarilla Sudhakar,National Chairman
Cell No:9182627311, Hyderabad

# ఇంటర్నెట్ ప్రజల ప్రాథమిక హక్కు సుప్రీంకోర్టు



హ్యూమన్ రైట్స్,విజయవాడ,ఫిబ్రవరి 2020: ఇంటర్నెట్ సదుపాయంపై సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన తీర్పు వెలువరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ఇంటర్నెట్ ప్రజల ప్రాథమిక హక్కు అని తెలిపింది. వాక్ స్వాతంత్ర్యం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ఈ-బిజినెస్ నిర్వహించడం ఇటీవల కాలంలో ఇంటర్నెట్ ద్వారా ఎక్కువగా జరుగుతోందని, ఆ సేవల్ని నిరవధికంగా నిలిపివేయకూడదని స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లో ఇంటర్నెట్‌పై విధించిన ఆంక్షల్ని వారంలోగా సమీక్షించాలని కశ్మీర్ పాలనా యంత్రాంగాన్ని ఆదేశించింది. కశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దు చేసిన తర్వాత ఇంటర్నెట్ తదితరాలపై విధించిన ఆంక్షలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది. పౌరుల స్వేచ్ఛను,వారి భద్రతను సమతుల్యం చేయడమే కోర్టుల పని అని ఆయన పేర్కొన్నారు. 'భావప్రకటనా స్వేచ్ఛ' ఏదైనా వృత్తిని చేపట్టే స్వేచ్ఛ, ఇంటర్నెట్ ఆధారంగా జరిగే వ్యాపార లావాదేవీలన్నింటికీ రాజ్యాంగంలోని ఆర్టికల్19(1),ఆర్టికల్19(1)(జీ) రక్షణ కల్పిస్తోందని జస్టిస్ ఎన్వీ రమణ తన 130 పేజీల తీర్పులో పేర్కొన్నారు.

ప్రాథమిక హక్కుల్ని కాలరాయకూడదు:- సీఆర్‌పీసీ144వ సెక్షన్ ద్వారా జారీ చేసే ఉత్తర్వులు ప్రజల ప్రాథమిక హక్కుల్ని కాలరాస్తాయని, వాటిపై నిరవధికంగా ఉక్కుపాదం మోపకూడదని ధర్మాసనం పేర్కొంది. అత్యవసర సేవలైన ఆసుపత్రులు, విద్యాసంస్థలతో పాటుగా ప్రభుత్వ వెబ్‌సైట్లు,ఈ బ్యాంకింగ్ రంగంలో ఇంటర్నెట్‌ను తక్షణమే పునరుద్ధరించాలని ఆదేశించింది.


**మోదీ సర్కార్‌కు పెద్ద ఝలక్:** కాంగ్రెస్:-ఇంటర్నెట్ సదుపాయం ప్రజల ప్రాథమిక హక్కు అని తేల్చి చెప్పడం ద్వారా సుప్రీంకోర్టు మోది సర్కార్‌కు గట్టి ఝలక్ ఇచ్చిందని కాంగ్రెస్ పేర్కొంది. ప్రజల అసమ్మతి జ్వాలల్ని నిషేదాజ్ఞల ద్వారా ఎక్కువ కాలం తొక్కి పెట్టి ఉంచలేరని కాంగ్రెస్ నాయకుడు రణదీప్ సింగ్ సుర్జేవాలా ట్వీట్‌చేశారు. మోదీ సర్కార్ చేస్తున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సుప్రీం తీర్పు ద్వారా 2020లో తొలి దెబ్బ తగిలిందన్నారు. మొదటిసారిగా సుప్రీంకోర్టు కశ్మీర్ ప్రజల మనోభావాలపై మాట్లాడిందని కాంగ్రెస్ ఎంపీ గులాం నబీ ఆజాద్ అన్నారు.

# చట్ట నిబంధనలు పాటించని పోలీసులపై చర్యలు తీసుకోండి :హైకోర్టు




హ్యూమన్ రైట్స్,అమరావతి, మార్చి, 2020:- చట్ట నిబంధనలను పాటించని పోలీసులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ గౌతమ్‌సవాంగ్‌కు హైకోర్టు స్పష్టం చేసింది. చట్ట ప్రకారమే నడుచుకునేలా వారికి తగిన శిక్షణ తరగతులు నిర్వహించాలంది. సర్చ్ వారెంట్ లేకుండా ప్రజల ఇళ్లలోకి వెళ్లడం,అరెస్ట్ వారెంట్ లేకుండా అరెస్ట్ చేయడం వంటివి చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని డీజీపీకి సూచించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రాజేష్‌కుమార్, జస్టిస్ దొనాడి రమేషలతో కూడిన ధర్మాసనం గతనెల 14న ఉత్తర్వులు జారీ చేసింది. తన కుమరుడు రెడ్డి గౌతమ్, కోడలు లోచినిలను విశాఖపట్నం 4వ టౌన్ పోలీసులు గత ఏడాది అక్టోబర్ 28న విజయవాడలోని వారి ఇంటి వద్ద అక్రమంగా నిర్బంధించారంటూ రెడ్డి గోవిందరావు గత ఏడాది హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాకలు చేశారు. ఈ పిటిషన్‌పై పలుమార్లు విచారణ జరిపిన హైకోర్టు,క్షేత్రస్థాయిలో ఏం జరిగిందో తెలుసుకునేందుకు సీనియర్ సివిల్ జడ్జి చేత విచారణ జరిపింది. ఆ నివేదికను పరిశీలించిన ధర్మాసనం,డీజీపీ వ్యక్తిగత హాజరుకు ఆదేశాలిచ్చింది. ఈ ఆదేశాల మేరకు ఆయన శుక్రవారం ధర్మాసనం ముందు హాజరయ్యారు.పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ, విచారణను ఈ నెల 25కి వాయిదా వేసింది.

# మహిళల రక్షణను బాధ్యతగా భావించి పనిచేయాలి : డీజీపీ సవాంగ్



హ్యూమన్ రైట్స్,మార్చి,అమరావతి,2020:-దిశ కంట్రోల్ రూమ్ ఆపరేటర్లు మహిళల రక్షణను బాధ్యతగా భావించి పనిచేయాలని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. దిశ కంట్రోల్ రూమ్‌లలో పనిచేసేందుకు ఎంపికైన యువతీ యువకులకు గుంటూరు జిల్లా మంగళగిరిలో తొలివిడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. డీజీపీ మాట్లాడుతూ దీనిని ఒక ఉద్యోగంలా కాకుండా సేవా భావంతో పనిచేయాలన్నారు. 'దిశ'ప్రత్యేక అధికారిణి దీపికా పాటిల్, ఆడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యన్నార్,డీఐజీ పాల్‌రాజు పాల్గొన్నారు.

# అద్దె గర్భాల బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఓకే



హ్యూమన్ రైట్స్,మార్చి,2020:– మహిళలు తమ ఇష్టంతో గర్భాశయాన్ని ఇతరులకు అద్దెకివ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఓకే చెప్పింది. ఈ మేరకు అద్దె గర్భం నియంత్రణ బిల్లు – 2020పై బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఆమోద ముద్ర వేసింది. వితంతువులు,విడాకులు పొందిన వారూ ఇతరులకు తమ గర్భాన్ని అద్దెకు ఇవ్వొచ్చని బిల్లు స్పష్టం చేసింది. సరోగసీపై గతంలోని ముసాయిదా బిల్లులన్నింటినీ అధ్యయనం చేసి రాజ్యసభ సెలెక్ట్ కమిటీ ఇచ్చిన సూచనలు అన్నింటినీ తాజా బిల్లులో పొందుపరిచనట్లు కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ మీడియాతో చెప్పారు. సరోగసీని వాణిజ్యానికి వాడకుండా నిరోధించడం,మంచి ఉద్దేశమైతే సరొగసీకి సహకరించడం ఈ కొత్త బిల్లు లక్ష్యాలని మంత్రి చెప్పారు. కొత్త బిల్లు ప్రకారం దేశంలో భారత్‌కు చెందిన దంపతులు మాత్రమే సరోగసి చేపట్టేందుకు వీలుంటుందని మరో కేంద్రమంత్రి స్మృతి ఇరానీ తెలిపారు. అబార్షన్ మొదలుకొని సరోగసి వరకూ వేర్వేరు అంశాల్లో మహిళల హక్కులపై ప్రధాని మోదీ విశాల దృక్పథంతో వ్యవహరిస్తున్నారని ఆమె చెప్పారు. సరోగసీ చట్టాలను సవరిస్తూ గత ఆగస్టులో లోక్‌సభ ఒక ముసాయిదా బిల్లును ఆమోదించింది. అయితే దగ్గరి బంధువులే అద్దెకు గర్భాన్ని ఇవ్వొచ్చనే నిబంధనపై విమర్శలొచ్చాయి. దీంతో బిల్లును రాజ్యసభ సెలెక్ట్ కమిటీకి పంపింది. బిజేపీ ఎంపీ భూపేందర్ యాదవ్ నేతృత్వంలోని కమిటీ సరోగసీకి సంబంధించి అన్ని వర్గాల వారితోనై చర్చించి బిల్లులో సవరణలను ప్రతిపాదించింది. సూచనలు చేసింది. వీటిని పొందుపరిచిన బిల్లును కేబినెట్ ఆమోదించగా బడ్జెట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే వీలుంది.

# మహిళా భద్రత కోసం తెలంగాణ పోలీస్ హాక్ - ఐ మొబైల్ యాప్

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020: మహిళల భద్రత కోసం తెలంగాణ పోలీస్‌లు హాక్ ఐ మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. ముఖ్యంగా ఒంటరి ప్రయాణంలో మహిళలకు సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను అప్రమత్తం చేసేలా దీనిని తీర్చి దిద్దారు.

**హాక్–ఐలో ఎస్.ఓ.ఎస్ విభాగం :**హాక్–ఐలో ఎస్.ఓ.ఎస్ విభాగం ఉంటుంది. ప్రాథమిక సమాచారాన్ని ఇందులో రిజిస్టర్ చేసుకోవాలి. హెల్త్ డేంజర్ వంటి అంశాలను పొందుపరచడంతోపాటు కుటుంబ సభ్యులు సన్నిహితులకు చెందిన 5 ఫోన్ నెంబర్‌లు ఫీడ్ చేయాలి. అత్యవసర సమయంలో ఈ ఎస్.ఓ.ఎస్‌ను నొక్కితే చాలు. కంట్రోల్ రూం జోనల్ డిసిపి,డివిజనల్ ఏసిపిలతో పాటు సమీపంలో ఉన్న పెట్రోలింగ్ వాహనాలకు సెల్ ఫోన్ వినియోగదారుల లోకేషన్ జిపిఎస్ వివరాలతో సహా చేరుతుంది. వినియోగదారులు పొందుపరచిన 5 నెంబర్లులకు సమాచారం వెళ్తుంది. ఎస్.ఓ.ఎస్.ను నొక్కిన 9 సెకన్లకు అధికారులు రంగంలోనికి దిగి జిపిఎస్ ద్వారా బాధితురాలు ఉన్న ప్రాంతానికి చేరుకుంటారు. నెట్ లేకున్నా ఎస్.ఓ.ఎస్.మొబైల్ డేటా అందుబాటులో లేకపోయిన లేదా మొబైల్ డేటా ఆన్‌లో లేకపోయిన ఎస్.ఓ.ఎస్.ను డయల్ 100కు అనుసంధానిస్తూ కొత్త వెర్షన్ రూపొందించారు. బాధితులు ఎస్.ఓ.ఎస్.బటన్ నొక్కగానే ఆటోమెటిక్‌గా అది కాల్‌గా మారిపోయి డయల్ 100కు చేరుతుంది. సిబ్బంది యాలర్ట్ అవుతారు.హాక్–ఐ మొబైల్ యాప్ ద్వారా డయల్ 100కు సైతం ఫోన్ చేసే ఏర్పాటు చేశారు. ఫిర్యాదు దారులు బాధితులు ఎవరైనా నేరుగా 100 డయల్ చేయకుండా ఈ యాప్ ద్వారా కూడా సంప్రదించే అవకాశం అందుతుంది. మహిళల భద్రమైన ప్రయాణం కోసం హాక్ ఐలో ఏర్పాటు చేసిన మరో విభాగమే ఉమెన్ ట్రావెల్ మేడ్ సేఫ్. వాహనం ఎక్కేముందు సదరు ప్రయాణికురాలు హాక్ ఐ యాప్‌లోని ట్రావెల్ మేడ్ సేఫ్ విభాగంలోని డెస్టినేషన్‌ను ఫీడ్ చేయ్యల్సి ఉంటుంది. వారు ఎక్కుతున్న బస్‌కు ఆటో,కేబ్ నంబర్లను ఫోటో లేదా మెనువల్‌గా నమోదు చేయ్యాలి. కమీషన్ రేట్‌లోని ఐటి సెల్ ఆ ప్రయాణాన్ని పర్యవేక్షిస్తు ఉంటుంది. గమ్యం చేరేవరకు ప్రయాణికురాలు సురక్షితంగా గమ్యం చేరిన తరువాత సమాచారం ఇచ్చే వరకు పర్యవేక్షణ కొనసాగుతూ ఉంటుంది. ఈ మధ్యలో ఎప్పుడు అవసరమైన నిమిషాలలో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుంటారు.

**దిశ సంఘట దరిమిలా తాజాగా దిశ చట్టాన్ని రూపొందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా హాక్–ఐ తరహాలోనే మహిళల భద్రత కోసం బి–సేఫ్ మొబైల్ యాప్‌ను ఇటీవల ప్రారంభించింది.**

# శతాబ్దానికో అంటువ్యాధి

## 1720లో యూరప్‌లో,.. 1820లో ఆసియాలో,.. 1920లో స్పానిష్‌లో,.. 2020లో చైనాలో,... 3020......లో..



హ్యూమన్ రైట్స్,రాజమండ్రి,మార్చి,2020:-ఈ ప్రపంచంలో ఏదోఒక మూల శతాబ్దానికో అంటువ్యాధి ప్రబలుతుంది. గత ఘటనలను ఒక సారి చరిత్ర తిరగేస్తే ఇది నిజమేనని నమ్మవచ్చు. ప్రస్తుతం కోవిడ్(కరోనా వైరస్) మాదిరిగానే 1720,1820,1920లలో కూడా ప్రపంచాన్ని అంటువ్యాధి కుదిపేసాయి.దీనివల్ల వేలాదిమంది ఈ అంటువ్యాధుల ద్వారా చనిపోయారని పరిశోధకులు చెప్తున్నారు. దీనిని బట్టి చూస్తే స్వార్ధం కోసం ఎవరైన కావాలనే వీటిని సృష్టించి జనంపైకి వదులుతున్నారా.? అనే అనుమానం కూడా వస్తుంది. ఇంకా మునుముందు ఎలాంటి వ్యాధులు వస్తాయో అనే భయం కలుగకమానదని ఏలియన్ న్యూస్ అనే వెబ్ మీడియా పేర్కొంది.

**1720లో** యూరప్ ప్రజలను బ్యుబోనిక్ ప్లేగ్ కలవరపెట్టింది. ఫ్రాన్సులోని మర్సెయిల్స్‌లో బయటపడిన ఈ వ్యాధి ఒక నగరంలో 50వేల మందిని బలిగొన్నది. మొత్తం మీద ఫ్రాన్సు దేశవ్యాప్తంగా లక్షల మంది ఈ వ్యాధితో చనిపోయారు.

**1820లో** కలరా యూరప్‌ను అతలాకుతలం చేసిన ప్లేగుకు 100ఏళ్ళు పూర్తవుతుండగానే కలరా ఆసియా దేశాలను కబళించింది. ఫిలిప్పైన్స్,థాయ్‌లాండ్ , ఇండోనేసియా దేశాల్లో ఈ వ్యాధి కూడా లక్షమంది ఉసురుతీసింది. కలరా బ్యాక్టీరియాతో కలుషితమైన చెరువు నీటిని తాగి ప్రజలు ఈ వ్యాధి బారినపడ్డారు. **1920లో** ఇటీవల కాలంలో ప్రపంచానికి బాగా పరిచయమైన పేరు స్పానిష్ ఫ్లూ, 100 కోట్ల మంది ఈ బారినపడగా ఒక కోటి మంది మృత్యువాతపడ్డారు. మానవ జాతి చరిత్రలోనే పెనువిషాదం మిగిల్చిన భయంకర వ్యాధి ఇది. **2020లో** స్పానిష్ ఫ్లూ వచ్చిన వందేళ్ల తర్వాత చైనాలో కరోనా వైరస్ విజృంభించింది. రోజులు గడిచేకొద్దీ ఈ వ్యాధి వ్యాప్తి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. అంతర్జాతీయ సమాజాన్ని భయాందోళనలకు గురిచేస్తోంది.

# పోర్న్ వలలో బాల బాలికలు




హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020: ప్రపంచంలో అత్యధికగల పిల్లలు జనాభా కలిగిన దేశం మనదే. ప్రపంచ వ్యాప్తంగా పోర్న్ సైట్స్‌కు సరుకుగా మారుతున్నది మన పిల్లలే. ఒడిస్సా వంటి వెనుకబడిన రాష్ట్రలలో తల్లితండ్రులు తెలిసే తమ పిల్లలను పోర్న్‌కు ముడిసరుకుగా మారుస్తున్నారనేది కఠోర వాస్తవం. ఆ రాష్ట్రాలలోని కొన్ని ఊళ్ళల్లో పూరిగుడిసెలలో సైతం కెమెరాలు ఉంటాయి. విదేశాల నుంచి క్లయింట్స్ ఎప్పుడు పింగ్ చేస్తే అప్పుడు ఆ కెమెరాల ముందుకు వచ్చి క్లయింట్స్ ఎలా కావాలంటే అలా యాక్ట్ చేస్తుంటారు పిల్లలు. లైంగిక వేధింపులు,లైంగిక దాడులకు గురైన బాలికలకు ప్రభుత్వం నష్ట పరిహారం చేల్లిస్తుంది. ఎఫ్.ఐ.ఆర్. నమోదు కాగానే 25వేలు చార్జి షీటు వేసాకా 50వేలు, తీర్పు వెలువడ్డాకా 25వేలు ఇలా మొత్తం 1లక్షరూపాయల వరకు నష్టపరిహారం ఉంటుంది. బాలికల ఎస్.సి, ఎస్.ఎస్టీ వర్గాలకు చెందిన వారైన లేదా దారుణమైన పరిస్థితులల్లో ఉంటే ఆయా పరిస్థితులను బట్టి ఈ నష్ట పరిహారం 3 నుంచి 8 లక్షల రూపాయల వరకు ఉంటుంది. ఈ చట్టం ప్రకారం నేరాన్ని రుజువు చేసుకోవాల్సిన బాధ్యత నిందితుడిదే ఇది వరకు తమకు అన్యాయం జరిగిందని నిరూపించుకోవాల్సిన బాధ్యత బాధితులపైనే ఉండేది. అలాగే 18ఏళ్ళలోపు పిల్లల మీద అగాయిత్యం జరిగిన లేదా వాళ్ళే ఏదైనా నేరం చేసిన వాళ్ళ పేర్లు , వ్యక్తిగత వివరాలు ఏది కూడా పోలీస్ రికార్డులలో,కోర్టు రికార్డులలో నమోదు చేయకూడదు. కోడ్ నెంబర్స్ ఉండాలి. అలాగే 3ఏళ్ళ వరకు మాత్రమే ఆ నేరాం గురించి రికార్డుల్లో ఉండాలి ఆ తరువాత ఆ వివరాలు తొలగించాలి.

# మహిళలపై జరుగు అఘాయిత్యాల నిరోధానికి ఇండియన్ పీనల్ కోడ్ చట్టాలు

హ్యూమన్ రైట్స్,విజయవాడ,మార్చి,2020: మహిళలపై అఘాయిత్యాల నిరోధానికి ఇండియన్ పీనల్ కోడ్ లాంటి చాలా చట్టాలు ఉన్నాయి. పిల్లలపై లైంగిక అఘాయిత్యాలను అరికట్టడానికి లైంగిక నేరాల నుంచి బాలలకు రక్షణ చట్టం, (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఎగైనెస్ట్ సెక్సువల్ ఆఫెన్‌సెస్ పోక్సో యాక్ట్) గృహ హింస నిరోధక చట్టం,బాల్యవివాహ నిషేద చట్టం, సతీ నిషేద చట్టం, నిర్భయచట్టం,ఆంధ్రప్రదేశ్‌లో దిశ చట్టం మొదలైనవి ఉన్నవి. ఇవన్ని అమలులో ఉన్న చాలామంది మహిళలకు చట్టపరంగా తమకున్న హక్కులపై అవగాహన లేదు. దీని కారణంగా ఎంతోమంది స్త్రీలు రకరకాల హింసను మౌనంగా భరిస్తు వస్తున్నారు.

# మహిళలపై కొనసాగుతున్న దురాచారములు




హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020: నాగరిక సమాజాన్ని కూడా పట్టి పీడిస్తున్న దురాచార జోగిని ఇప్పుడు దీనిని నేరంగా పరిగణిస్తున్న మెహబూబ్‌నగర్, నిజామాబాద్ వంటి చోట్ల ఇంకా ఈ అనాగరిక,అనాచారం కొనసాగుతుంది. ఈ నేరానికి ఆయువుపట్టు పేదరికం. సాంఘీక నిమ్నతలే వయసొచ్చిన ఆడపిల్లలను దేవునికి అంకితం చేయడం పేరుతో ఆమెను లైసెన్స్ వేశ్యగా మార్చుడం అన్నమాట. పల్లెల్లో ఈ నేరం బారినపడి చాలామంది ఆడపిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయి. దీనిని రూపుమాపడానికి ప్రభుత్వాలు, చట్టాలు తెచ్చిన యాథేశ్చగా రాజ్యమేలుతునే ఉంది.

ట్రాఫికింగ్ ప్రాస్టిట్యూషన్:–పట్టణంలో మీ బిడ్డకు మంచి పని ఉంది. నెలకు 15వేల రూపాయల వరకు సంపాదించుకొవచ్చు. ఉండటానికి ఇల్లు,తిండి అన్ని వాళ్ళే ఇస్తారు అంటూ పట్టణం పోయి బాగా సంపాదించుకున్న ఊరి కుర్రాడు,లేక ఆ ఊరి నడివయస్సు మహిళో పేదరికంలో మగ్గుతున్న కుటుంబాల్లో ఆశలు రేకేతిస్తారు. అమ్మ,నాన్నలు ఆ ఇంటి ఆడబడుసును వీళ్ళతో పట్టణం బస్సు ఎక్కిస్తారు. ఆ పిల్ల పునే రెడ్‌లైట్ ఏరియాలోనో, ముంబాయి కమిటిపురాలోనో, కలకత్తా సోనాగంజ్‌లోనో తెలుతుంది. ఇవి ట్రాఫికింగ్ వ్యభిచారా నేరాలు. రెండు ఒకదానికొకటి అనుసంధానమైన భూతాలు. రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాదు యావత్తు భారతదేశాన్ని పట్టిపీడిస్తూన్న పీశాచాలు. వీటిని ఆరికట్టడానికి మన దగ్గర ఉన్న చట్టాలకు కొదవలేదు. కాని అమలు చేసే చిత్తశుద్ధికి కొరత. అందుకే ఏటా వేల మంది ఆడపిల్లలు ఈ నేర కోరలకు చిక్కి చీకటి కూపంలో మగ్గుతున్నారు.

# కనిపించని నేరాలు - నిర్భయ చట్టంగా వర్తింపు

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:చిన్న పిల్లలను సెక్స్‌వల్ అబ్యూజ్‌కి గురిచేయడం దగ్గర నుంచి డొమెస్టిక్ లేబర్‌ను వేధించడం వరకు అయితే ఇవి ఇప్పుడు చట్టం పరిధిలోకి వచ్చాయి. భవన నిర్మాణాలు, ఫ్యాక్టరీలు, ఇటుక బడ్డీలు, బీడీ కంపెనీలు, పోలాలు వంటి చోట్ల దగ్గర మహిళా కార్మికులు మహిళా శ్రామికులను శారీరకంగా,మానసికంగా వేధించడం (కులం పేరుతో శారీరక రంగు,రూపు గురించి తులనాడడం,తిట్టడం,చేయి చేసుకోవడం,కోరిక తీర్చమని అడగడం) నేరమే. పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడం ఉన్నవాటిలో సరైన వసతులు అంటే వాటికి తలుపులు లేకపోవడం,ఉన్నా బోల్ట్‌లు లేకపోవడం, క్రింద నేల కనిపించేలా తలుపులు ఉండటం, కంతలు,సందులు ఉండటం, టాయిలెట్లల్లో మగ్గులు,బకెట్లు లేకపోవడం నిర్వహణ సరిగా లేకపోవడం వంటివన్ని నేరమే. అంతేకాదు పబ్లిక్ టాయిలెట్లలలో గోడల మీద స్త్రీల ప్రైవేట్ పార్ట్ బోమ్మలు వేయడం, పిచ్చి రాతలు వ్రాయడం, అసభ్యకరమైన గీతలు గీయ్యడం, వంటివన్ని నేరాలే. అలాగే ఇలాంటి పబ్లిక్ టాయిలెట్ల దగ్గర కాపాలాదారులు లేకపోవడం వంటివి.




**మహిళలకు భరోసా ఈ చట్టాలు:–** పాఠశాలలు,రైల్వే స్టేషన్లు,బస్‌స్టాండ్‌లు ఇతర పబ్లిక్ ప్రదేశాలలో మహిళలకు సరైన మరుగుదొడ్ల వసతులు లేకపోవడం కూడా నేరమే. అలానే మహిళలకు నాప్‌కిన్స్ (నెలసరి ప్యాడ్స్) అందుబాటులో లేకపోవడము నేరమే. షాపింగ్‌మాల్స్‌లోని ట్రాయల్ రూమ్స్‌లో టాయిలెట్లలో అలాగే సినిమా హాలు వంటి పబ్లిక్ ప్రదేశాలలోని టాయిలెట్లలోని రహస్య ప్రదేశాలలో కెమెరాలు అమర్చుడం నేరము. దీనిని వాయోరిజం క్రింద పరిగణిస్తారు. బస్‌ల్లో ఇతర రద్దీ ప్రదేశాలలో స్త్రీలను తాకడం, అసభ్యకరంగా మాట్లాడటం,అసభ్యకరమైన సైగలు చేయడం, స్త్రీలకు, పురుషులకు ప్రైవేట్ పార్ట్స్ చూపడం, అలాగే కార్యాలయాలలో ఉద్యోగినుల పట్ల అమర్యాదగా ప్రవర్తించడం వారిని తూలనాడడం,వేధించడం, సెక్స్‌వల్‌గా అబ్యూజ్ చేయడం వారిని అవమానించడం వంటివన్ని నేరాలే 354,509,ఉమెన్ ఇన్‌సల్‌టింగ్ సెక్షన్‌ల క్రింద వీటికి శిక్షలు ఉంటాయి. పబ్లిక్ మీద అమ్మాయిల మీద కన్నెయ్యడం వెంబడించడం, ఈవ్‌టీజింగ్ వంటి వన్ని నేరాలన్న సంగతి విధితమే. అంతేకాదు ఇంట్లో కూడా స్త్రీలను,ఈడుచ్చోని అమ్మాయిలను తాత మొదలుకొని,తండ్రి,బాబాయి, పెద్దన్న,అన్న,మేనమామ, ఇలాంటివాళ్ళు ఎవరైన పరుష పదజాలంతో మాట్లాడటం, వ్యక్తిగత స్వేచ్ఛ హారించేలా, తీవ్రమైన నిఘా పెట్టడం, శీల రక్షణ పేరుతో వారిని కట్టడ చేయడం, శీలం పేరుతో వాళ్ళ ఆత్మభిమానం దెబ్బతినేలా మాట్లాడడం వంటి వన్ని నేరాలే. గృహహింస చట్టం క్రింద అలాగే ఇంట్లో ఆడపిల్లలను అబ్బాయిలతో పోల్చి తిట్టడం, చులకన చేయడం,వివక్ష చూపించడం వంటివి నేరాలే.

# చట్టప్రకారం లైంగిక వేధింపులనగా .....ఇవే...!

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020: మహిళల పట్ల లైంగిక దాడికి పాల్పడిన,లైంగిక దాడికి ప్రయత్నించిన శారీరక సంబంధం పెట్టుకొవాలంటు బలవంతం పెట్టిన లేదా అందుకోసం అదే పనిగా బతిమాలుతూ విసిగిస్తున్న వారిపట్ల అశ్లీల పధజాలం ప్రయోగించిన అసభ్యకరమైన సైగలు చేసిన అదే పనిగా కన్ను ఆర్పకుండా చూస్తూ ఇంబ్బంది కలిగించిన అనవసరంగా తాకుతూ ఇబ్బంది పెట్టిన లైంగిక పరమైన చేస్టలతో శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఇబ్బందులు కలిగించిన అలాంటి చర్యలన్నింటికి చట్టం లైంగిక వేదింపులుగానే పరిగణిస్తుంది. రాజ్యాంగంలోని 14,15 అధికరణల ప్రకారం పురుషులతోపాటు, మహిళలకు సమాన హక్కులు ఉన్నాయి. మహిళలపై ఎలాంటి వేదింపులు జరిగిన రాజ్యంగం వారికి కల్పించిన సమానత్వపు హక్కును ఉల్లంఘించడంగానే చట్టం పరిగణిస్తుంది. అలాగే రాజ్యంగంలోను 21 అధికరణ ఎటువంటి వేధింపులు లేని సురక్షితమైన వాతావరణంలో తమకు నచ్చిన వృత్తి వ్యాపారాలు చేసుకొనే హక్కు కూడా మహిళలకు ఉంది.

# బాల బాలికలకు భరోసా



హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,మార్చి,2020: పిల్లలు అంటే బాలురు బాలికలు పోక్సో మహిళల మీద ఆగాయిత్యాలు జరిగితే కేసు నమోదు చేయడంలో సహాయపడటం నుంచి తీర్పు వరకు సమస్తం ఒకే చోట అందించడానికి ఏర్పడిందే భరోసా' లైంగిక వేధింపులు,లైంగిక దాడికి గురైన పిల్లలు పోలీసులు,కేసులు,కోర్టులు నిందితుల గుర్తింపు మొదలైన ప్రక్రియలో మానసికంగా మరింత నలిగిపోయే ప్రమాదం ఉంది. అలాంటి ఇబ్బందులను తప్పించడానికి పోలీస్ యూనిఫాం గంభీరమైన కోర్టు హాలు తికమకపెట్టే డిఫెన్సు వాదన నిందుడి కసి చూపులు ఆసుపత్రికి వెళ్ళడాలు వంటి వన్ని లేకుండా ఇంటిలాంటి వాతావరణంలో సమస్తం సమకూర్చుతుంది భరోసా. మెడికల్ ఎగ్జామ్‌నేషన్ కోసం క్లినిక్ కూడా ఉంది. మెడికల్ ఎగ్జామినేషన్ అక్కడే జరిగేలా ఇందుకోసం హెల్త్ డిపార్ట్‌మెంట్ తరుపున ఒక డాక్టర్‌ని కూడా ఏర్పాటు చేశారు. అంతేకాదు సంఘటన తాలుకూ ట్రామా నుంచి బయటపడి న్యాయవిచారణలో సహాకరించేలా సైకలాజికల్ కౌన్సిలింగ్ కూడా ఉంటుంది. అన్నిటికన్న ముఖ్యం కోర్టు విచారణ జరుపుతున్నపుడు పిల్లలకు నిందితుడు కనిపించని విధంగా ఏర్పాటు ఉంటుంది. కోర్టు కూడా పెద్ద హాలులా కాకుండా డ్రాయింగ్ రూంలా కట్టారు. అవసరమైన పిల్లలకు పునరావాసాన్ని కల్పిస్తారు అక్కడ . ఈ భరోసా సెంటర్‌ను ప్రస్తుతం హైదరాబాద్,వికారబాద్‌లో ఉన్నాయి. త్వరలోనే హైదరాబాద్ కమిషనరేట్‌లో మరోకటి సైబారాబాద్ కమీషనరేట్,రాచకొండ కమీషనరేట్‌లో,ఖమ్మం,నల్గొండ, సూర్యపేట, ఒరంగల్,సంగరెడ్డిల్లో ఏర్పాటుచేయనున్నారు. ముఖ్య విషయం ఈ భరోసా సెంటర్‌ల్లోనే కోర్టుకు రెండు ప్రవేశ ద్వారాలు ఉంటాయి. ఒక ద్వారాం కేవలం జడ్జి,బాదిత పిల్లలకు మాత్రమే. ఇంకొక ద్వారం మిగిలిన వారందరి కోసం అంటే పిల్లలు ఎక్కడ నిందుతుల కంట పడకుండా ఉండుటకు ఈ చర్యలు తీసుకున్నారు.

# మహిళ ఆత్యచారాలపై ప్రభుత్వ గణాంకాలు

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,మార్చి,2020: నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో వెల్లడించిన లెక్కల ప్రకారం 2001 నుంచి 2017 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 4లక్షల15వేల 786 ఆత్యాచారా సంఘటనలపై కేసులు నమోదు అయ్యాయి. ఈ లెక్కల ప్రకారం చూసుకుంటే దేశ వ్యాప్తంగా ప్రతిరోజు సగటున 67 ఆత్యాచారాలు జరుగుతున్నాయి. దేశంలో సగటున ప్రతి గంటకు 3 మహిళలు ఆత్యచారాల బారిన పడుతున్నారు. ఏఎన్‌సిఆర్‌బి తాజా నివేదిక ప్రకారం 2017లో నమోదు అయ్యిన నేరాల సంఖ్య 3లక్షల59వేల849.

# మూడు రాజధానులకు హ్యూమన్ రైట్స్ సంస్థ మద్దతు

హ్యూమన్ రైట్స్,పాలకొల్లు,మార్చి,2020:- మూడు రాజధానుల విషయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ స్టేట్ ఎస్.సి.సెల్ ఛైర్మన్ క్రిష్ణమూర్తి అన్నారు. రాజకీయ కోణంలో కాకుండా కేవలం ప్రాంతాల అభివృద్ధిని,ప్రజల అభివృద్ధి అభివృద్ధిని చూసే మా సంస్థ మూడు రాజధానులకు మద్దతు పలుకుతుందన్నారు. గత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్‌ను మాత్రమే అభివృద్ధి చేయుట వలన తెలంగాణలో ఉన్న హైదరాబాద్ చుట్టూ ప్రక్కల ప్రాంతాలే కాదు, ఆంధ్రప్రదేశ్,రాయలసీమ అభివృద్ధికి నోచుకోలేకపోయింది. దీనివల్ల రాష్ట్రం రెండు ముక్కలు అయ్యింది. ఒకే వేళ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఈ నిర్ణయం తీసుకోకపోతే రేపు ప్రాంతాలు అభివృద్ధి చెందకపోతే ఆంధ్రప్రాంతం కూడా రెండుగా చీలే అవకాశము లేకపోలేదని అన్నారు. మా సంస్థ అబివృద్ధికి పెద్దపీఠవేస్తూ ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తూ, తండ్రిలా బాధ్యతాయుతంగా రాష్ట్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండటమే కాదు. పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు.

ఇతరుల భావాలతో ఆటలాడకూడదు..అలా చేస్తే, నీవు గెలవచ్చు..కాని, ఓ మంచి వ్యక్తిని నువ్వు జీవితాంతం కోల్పోవచ్చు..

# షార్ట్ ఫిల్మ్‌తో యువతులకు అవగాహన




హ్యూమన్ రైట్స్,విజయవాడ,మార్చి,2020:– లఘు చిత్రాలతో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేపట్టనుంది. హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రిక విలేకరితో నేషనల్ డైరెక్టర్ మాలతి లత, స్టేట్ ప్రెసిడెంట్ టి.శ్యామ్,ఎ.పి.అండ్ తెలంగాణ ఛైర్మన్ పి.సి.ఆదిత్యతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రస్తుతం బాలికలు,యువతులు, ప్రేమ,ఫ్యామిలి ప్రాబ్లమ్స్‌తో,టెన్షన్స్,పరిస్థితుల ప్రభావమునకు బలైపోతున్నారు. కారణాలు ఏమైనా పదవతరగతి నుండి ఇంటర్,డిగ్రీ విద్యార్థినులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనివల్ల అనేకమంది ప్రాణాలు బలవంతంగా తీసుకుంటున్నార., నిండు నూరేళ్ళ జీవితం ఆవిరైపోతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ సభ్యులు కొంతమంది కలిసి ఆర్థిక సహకారంతో సంస్థ కల్చరల్ అండ్ హెరిటేజ్ సెల్ ఎ.పి.అండ్ తెలంగాణ రీజినల్ ఛైర్మన్‌గా సేవలందిస్తున్న సినీ డైరెక్టర్ పి.సి ఆదిత్యతో ఆడపిల్లలు ఆత్మహత్యలు చేసుకోకూడదు. ఎందుకు చేసుకోకూడదు..? జీవితం యొక్క విలువేంటి..? దేశానికి ఎంత మీవల్ల లాభం కలుగుతుంది...?తల్లి తండ్రులు పిల్లలపై పెట్టుకున్న ఆశలు ఏమిటి..? వాటిని వారి భవిష్యత్‌ను షార్ట్ ఫిల్మ్ రూపంలో ప్రతీ బాలిక,యువతులు,మహిళలు చూసి ధైర్యంగా వారి జీవిత విధానాలకు సరైన మార్గదర్శకాలు ఏర్పాటుచేసుకొనేలా సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ మొదటి వారంలో ఈ చిత్రం నిర్మాణం పూర్తి చేసుకుని యూట్యూబ్‌లో ప్రత్యక్షమౌతుందని సంస్థ నేషనల్ డైరెక్టర్(విమెన్ సెల్) మాలతి లత హైదరాబాద్ తెలియజేసారు. ఈ చిత్రానికి దాదాపు 30నుంచి 40వేల రూపాయలు ఖర్చుఅవుతుందని యువతులను దృష్టిలో ఉంచుకొని వారి భవిష్యత్‌ను చక్కదిద్దే క్రమంలో సహాయపడటం మన బాధ్యత అని దీనికి నిర్మాత బాధ్యతలను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ టి.శ్యామ్ తీసుకుంటున్నానని ఆయన తెలిపారు.

# గుజరాత్‌లో నగ్నంగా నిల్చోబెట్టి వైద్య పరీక్షలు



హ్యూమన్ రైట్స్,సూరత్,మార్చి,2020 :–'పీరియడ్స్'లో ఉన్న విద్యార్థినులను గుర్తించేందుకు కాలేజ్ హాస్టల్‌లో వారి లోదుస్తులను విప్పించిన అమానవీయ ఘటన మరువకముందే..అదే రాష్ట్రంలో మరో ఘటన జరిగింది. వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చిన సూరత్ మున్సిపల్ కార్పొరేషన్(ఎస్ఎంసీ)లోని ట్రైనీ మహిళా క్లర్క్‌లను అందరినీ ఒకేచోట నగ్నంగా నిల్చోబెట్టి అవమానించారు. దీనిపై గత నెల22 శుక్రవారం సూరత్ మున్సిపల్ కమిషనర్ విచారణకు ఆదేశించారు. సూరత్ మున్సిపల్ కార్పొరేషన్‌లో క్లర్క్‌లుగా శిక్షణ పూర్తి చేసుకున్న 10మంది మహిళలు,నిబంధనల్లో భాగంగా వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి గైనకాలజీ విభాగంలో వైద్యులు,సిబ్బంది వారిని ఒకే గదిలో వివస్త్రలుగా నిల్చోబెట్టి పరీక్షించారు. అవివాహితులకు గర్భ నిర్ధారణ పరీక్షలు చేశారు. వారిని అభ్యంతరకర ప్రశ్నలతో అవమానించారు. ఈ ఘటన సూరత్ మున్సిపల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీజెర్చ్‌లో గురువారం జరిగింది. దీనిపై వారు సూరత్ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు. దాంతో విచారణ జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ కమిషనర్ కమిటీని నియమించారు. ట్రైనీ క్లర్క్‌లపై జరిగిన ఈ అమానవీయ ఘటన విమర్శలకు కారణమైంది. శిక్షణ అనంతరం విధులను నిర్వర్తించేందుకు అవసరమైన శారీరక సామర్థ్యం వారికి ఉందా?లేదా? అనే విషయాన్ని నిర్ధారించేందుకు ఎస్ఎంసీలో క్లర్క్‌లుగా ఎంపికైనవారికి తప్పని సరిగా చేస్తారు. అయితే,వైద్య పరీక్షలు జరిపిన తీరే అభ్యంతరకరంగా ఉందని ఎస్ఎంసీ ఉద్యోగ సంఘం విమర్శించింది. ప్రతీ మహిళకు ప్రత్యేకంగా,ఒంటరిగా పరీక్షలు జరపడం పద్ధతి. అక్కడి డాక్టర్లు అభ్యంతరకర రీతిలో గర్భధారణపై ప్రశ్నలు అడిగారని సంఘం ప్రధాన కార్యదర్శి చెప్పారు.

# ఇరాన్‌లో ఇరానీ చాయ్ లేదు

హ్యూమన్ రైట్స్,విజయవాడ,మార్చి,2020:– ఇరానీ ఛాయ్ అని ఎక్కడ అడిగినా అలాంటిదేమీ లేదు. విథౌట్ మిల్క్ డికార్షన్‌తో రకరకాల టీ పొడులతో చేసిన చాయ్‌లే తాగుతున్నారు. పాలేకాదు,చక్కెర కూడా కలపుకోరు. ఓసుగర్ టాబ్లెట్‌లాంటిది నోట్లో వేసుకుని టీ తాగుతారు. ఇరాన్ పోయి ఇరానీ ఛాయ్ తాగలేదని ఇక్కడి ఫ్రెండ్స్‌కి ఎలా చెప్పాలో అర్థం కావట్లేదు! హైదరాబాద్‌లో గల్లీ గల్లీలోనూ ఇరానీ చాయ్ ఉంటుందని చెబితే ఆశ్చర్యపోయారు. మా ఆఫీసు ఎదురుగా ఉన్న సర్వీ హోటల్‌లో ఇరానీ చాయ్ తాగుతామని చెప్పా..పైగా ఆ హోటల్ యజమానులు ఇరానీ వాళ్లు కావడం అదో తృప్తి.

# డొమెస్టిక్ వయొలెన్స్ 2005 యాక్ట్ అంటే.....!

హ్యూమన్ రైట్స్,అమరావతి,మార్చి,2020: హింసలేని కుటుంబాలలో మహిళలు ఆనందంగా బ్రతకాలని రాజ్యాంగంలో మహిళా హక్కులకు సంబంధించి హామి ఉంది. పెళ్ళి కాని, పెళ్ళి అయ్యిన స్త్రీలు పెళ్ళిలాంటి బంధంలోన్న స్త్రీలకు గృహహింసల నుంచి రక్షణ కల్పించేందుకు ఏర్పాటు చేసిన చట్టమే. డొమెస్టిక్ వయోలెన్స్ 2005 యాక్ట్. (గృహ హింస నుంచి మహీళలకు రక్షణ చట్టం.)మహిళ మీద జరిగే అనేక హింసా రూపాలను గుర్తించిన ఏకైక చట్టం ఇది. శారీరక, మానసిక,ఆర్థిక,లైంగిక హింసల నుంచి స్త్రీలకు రక్షణ కల్పించి తగిన ఉపసమానాలను, పరిష్కారాలను ఇస్తుంది ఈ చట్టం. వీటిలో రాజ్యాంగం కల్పించిన చట్టాలు : వీటిలో సెక్షన్ 18: రక్షణ ఉత్తర్వులు హింసను ఆపాలని,హింసించే పనులు చేయరాదని మహిళ పనిచేసే చోటికి వెళ్ళరాదని, దారి కాచి వేదించరాదని,ఆమె నివసించే ప్రదేశానికి వెళ్ళి వేధించరాదని, ఇచ్చే ఉత్తర్వులే రక్షణ ఉత్తర్వులు. లేక ప్రొటెక్షన్ ఆర్డర్స్. సెక్షన్ 19:– మహిళలను ఇంటి నుంచి వెళ్ళగొట్టకుండా ఇచ్చే ఉత్తర్వులు. వీటినే రెసిడెన్షియల్ ఆర్డర్స్ లేక నివాస ఉత్తర్వులు అంటారు. సెక్షన్ 20:జీవన భృతికి సంబంధించిన ఉత్తర్వులు అంటే మెయిటెనెన్స్ ఆర్డర్స్. సెక్షన్ 21: మైనర్ పిల్లల ఆధీనపు ఉత్తర్వులు అంటే కస్టడీ ఆర్డర్స్. సెక్షన్ 22: నష్ట పరిహారపు ఉత్తర్వులు అంటే మానసికంగా వేధించినందుకు హింసించినందుకు పొందే కాంపెన్‌సేషన్ ఆర్డర్స్ గృహ హింస చట్టం,సివిల్ చట్టం, జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖవారిని సంప్రదించి అక్కడే ఫిర్యాదు నమోదు చేయించుకోవాలి. ప్రొటెక్షన్ ఆర్డర్స్ కేసును నమోదు చేయడంలో సహాయపడే కోర్టుకు పంపి విచారణ ప్రారంభం అయ్యేలా చేస్తారు. కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు దేనినైనా ప్రతివాదులు ఉల్లంగిస్తే అప్పుడు మాత్రమే క్రిమినల్ చర్యలు తీసుకొనేందుకు వీలుంటుంది. జైలు శిక్ష జరిమానా విధించవచ్చు.

**రెండో పెళ్ళి నేరమే...**భార్య బ్రతికి ఉండగానే ఆమెకు విడాకులు ఇవ్వకుండా రెండోపెళ్ళి చేసుకుంటే నేరం. దీనినే ఐపిసి సెక్షన్ 494 ప్రకారం బైగామి అంటారు. ఈ నేరానికి 7ఏళ్ళ జైలు శిక్షపడుతుంది. రెండవ పెళ్ళి చెల్లకుండా పోతుంది. అయితే మొదటి భార్యకు మగ పిల్లవాడు పుట్టలేదని మగ సంతానం కోసం రెండవ పెళ్ళి బలవంతంగా ఆమె దగ్గర అనుమతి తీసుకున్న ఇది బైగామి క్రింద నేరమే అవుతుంది. పైగా ఆ అంగీకారం, అనుమతి చెల్లవు.

# హ్యూమన్ రైట్స్ పేరుతో బెదిరింపులకు పాల్పడితే కంప్లైంట్ ఇవ్వండి : హైకోర్టు అడ్వకేట్ నోముల

హ్యూమన్ రైట్స్,విజయవాడ,మార్చి,2020:– తెలుగు రాష్ట్రాలలో హ్యూమన్ రైట్స్ సంస్థల పేరుతో బెదిరింపులు లేక దందాలు చేస్తే వెంటనే తెలియజేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లీగల్ అడ్వజర్ మరియు హైకోర్టు అడ్వకేట్ నోముల ప్రసన్నకుమార్ అన్నారు. హ్యూమన్ రైట్స్ అనే సంస్థలు ప్రజల అభ్యుదయానికి,అభివృద్ధికి,వారి హక్కుల సాధనకు కృషి చేయడానికే కాని బెదిరించడానికి కాదని అన్నారు.కొన్ని సంస్థల వల్ల మానవత్వపు విలువలతో,స్వచ్ఛందంగా పనిచేస్తున్న మాలాంటి సంస్థలకు చెడ్డపేరు వస్తుంది. కాబట్టి అలా ఎవరైనా ఏ సంస్థ అయినా బెదిరింపులకు పాల్పడినట్లు గాని, బాధితులు కాని ఎవరైనా వ్యక్తుల ఉంటే వెంటనే మా సంస్థ 9505554666 టోల్‌ఫ్రీగా పిలువబడే నెంబర్‌కి తెలియజేయండి. వెంటనే వారిపై ఎన్.హెచ్.ఆర్.సి. మరియు హెచ్.ఆర్.సి.కి కంప్లైట్ చేసి వాళ్ళపై చట్టపరమైన చర్యలు తీసుకొనేలా చూస్తాము. అలానే మా సంస్థకు సంబంధించిన వ్యక్తులు ఎవ్వరూ ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడరు.నిబద్ధత,మంచి మానవత్వం కలిగినవారిని షరతులతోనే వారిని ఎంపికచేసి తీసుకుంటాము. ఎందుకంటే మేము హ్యూమన్ రైట్స్ అవగాహన కార్యక్రమాలు,హ్యూమన్ రైట్స్ సర్టిఫికేట్ కోర్సు, బ్లడ్ డొనేషను,అనాధపిల్లలు,వృద్ధులకు సహాయం, తదితర కార్యక్రమాలను మాత్రమే చేస్తున్నాము. ఒకవేళ అటువంటి వారు మా సంస్థ నుండి బెదిరింపులకు పాల్పడిననట్లు తెలిస్తే మేము వారిని స్వచ్ఛంధంగా తొలగిస్తూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని పత్రికా ముఖంగా వారిని తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతే కాకుండా మా సంస్థ సభ్యులు ఏ జిల్లాలో ఉంటే ఆ జిల్లా పోలీస్ మరియు కలెక్టర్ వారికి మా వివరాలు తెలియజేయడం జరుగుతుంది. ప్రతీ జిల్లాలో లీగల్ అడ్వజర్స్‌ని పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

# గ్రేటర్ హైదరాబాద్‌లో మహిళల భద్రతకు భరోసా

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,మార్చి,2020: గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రస్తుతం మూడు కమీషనరేట్‌లు ఉన్నాయి. అవి హైదరాబాద్, సైబరాబాద్,రాచకొండ. గ్రేటర్ జనాభా 1.17కోట్లు హైదరాబాద్ మహానగరంలో మహిళల రక్షణ కోసం మూడు కమీషనరేట్‌లు చొరవ తీసుకుంటూ పలు చర్యలు చేపడుతున్న నగరంలో మహిళల పట్ల నేరాలు జరుగుతునే ఉన్నాయి. మహిళా రక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం 2014 ఎడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్వాతిలక్రా నేతృత్వంలో షీ టీమ్స్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలోను మొత్తం 300 షీ టీమ్స్ పనిచేస్తున్నాయి. షీ టీమ్స్‌లో 1500 మహిళా పోలీసులు పనిచేస్తున్నారు. మహిళలకు మరింత భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం 2019లో ఉమెన్ సెఫ్టీ వింగ్‌ను కూడా ఏర్పాటుచేసింది. అదే ఏడాది ఎన్.ఆర్.ఐ. భర్తల ఆగడాలను అరికట్టేందుకు ఎన్.ఆర్.ఐ.సెల్‌ను ఏర్పాటు చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 3 కమీషనరేట్లలోను కలుపుకొని 2015 – 2019 సంవత్సరాల మధ్య కాలంలో మహిళలకు సంబంధించిన నేరాలపై 19,270కేసులు నమోదు అయ్యాయి.

, **హైదరాబాద్ షీ టీమ్ వాట్సాప్ నెంబర్స్ :9490616555, 9490617444,9490617111.**

*ఈ ప్రపంచం ఎదర్కోనే చాలా ఇబ్బందులకు కారణం..అశాంతిని రగిలించే చెడ్డ వ్యక్తులు కాదు, మంచి వ్యక్తుల మౌనం.*

# మహిళల భద్రత మన బాధ్యత వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ

హ్యూమన్ రైట్స్,మార్చి,అమరావతి,2020:-'మహిళల భద్రత మన బాధ్యత' అనే నినాదంతో 2020ని మహిళా భద్రత సంవత్సరంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని, ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలోని పోలీసులంతా పనిచేయాలని డీజీపీ డి.గౌతమ్ సవాంగ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరులో దిశ పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఇప్పటికే ప్రారంభించిన 6పోలీస్ స్టేషన్లతో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు18 దిశ స్టేషన్లు ఏర్పాటయ్యాయని చెప్పారు. శాంతి భద్రతల ఏడీజీ రవిశంకర్ అయ్యాన్నార్‌తో కలిసి రాష్ట్రంలోని 967 పోలీస్ స్టేషన్ల సిబ్బందితో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. పోలీసు కుటుంబ సభ్యులు గ్రామ మహిళా సంరక్షణ అధికారులు, మహిళా మిత్రులు,విద్యార్థులతోనూ ముచ్చటించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ:- 1.మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించడంలో మనమంతా కీలక పాత్ర పోషించాలి. 2.పోలీస్ స్టేషన్లకు మహిళలు నిర్భయంగా వచ్చి బాధలు చెప్పుకునే పరిస్థితి కల్పించాలి. 3.దిశ యాప్‌ను ప్రతి మహిళా డౌన్‌లోడ్ చేసుకునేలా చైతన్యం తీసుకురావాలి. 4.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ బిల్లు నవ శకానికి నాంది. 5. మనమంతా సమన్వయంతో కొత్త స్ఫూర్తిని నింపుతూ ముందుకు సాగితేనే దిశ చట్టానికి సార్థకత చేకూరుతుంది.

# కమీషనరేట్ ఆధ్వర్యంలో షీ ఫర్ హర్‌తో ఈవ్ టీజింగ్‌కు చెక్

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,మార్చి,2020: ఈవ్ టీజింగ్‌ను కళాశాలల్లో విద్యార్థునులపై రేగింగ్ వేధింపులతో అరికట్టడానికి రాచకొండ పోలీస్ కమీషనరేట్ 2017లో షీ ఫర్ హర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం క్రింద ప్రతి కాలేజ్ నుండి ఇద్దరు చొప్పున సీనియర్ విద్యార్థినులను వాలంటీర్లుగా ఎంపిక చేసి విద్యార్థినిలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. వేధింపుల బారిన పడ్డా విద్యార్థినిలు పట్ల ఈ కార్యక్రమం ద్వారా తమ పేర్లు గోప్యంగా ఉండేలా ఫిర్యాదు చేసే వెసులబాటును కూడా కల్పిస్తున్నారు. షీ ఫర్ హర్ ద్వారా గత మూడేళ్ళలో 24 కేసులు నమోదు అయ్యాయి.

# పర్యావరణానికి హాని కలుగకుండా అభివృద్ధికి కృషి : ప్రధాని మోదీ



హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి, 2020: పర్యావరణానికి హానికలగని రీతిలో సుస్థిర,సంతులిత అభివృద్ధి సాధించడం భారత్ అవలంభిస్తున్న విధానమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలో పెరుగుదల 2 డిగ్రీల సెల్సియస్‌లోపే ఉండాలన్న పారిస్ పర్యావరణ ఒప్పందాన్ని అమలు చేస్తున్న అతికొద్ది దేవాల్లో భారత్ ఒకటని గుర్తు చేశారు. వన్య వలస జాతుల పరిరక్షణపై గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరుగుతున్న13వ 'కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్(సాపీ-13)ఆఫ్ ద కన్వెన్షన్ ఆన్ ది కన్సర్వేషన్ ఆఫ్ మైగ్రేటరీ స్పీషీస్ ఆఫ్ వైల్డ్ ఎనిమల్స్(సీఎంఎస్)"ని ఉద్దేశించి ప్రధాని మోదీ గతనెల 17న వీడియో మాధ్యమం ద్వారా ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణ సమతుల్య జీవన విధానం, గ్రీన్ డెవలప్‌మెంట్..తదితర విలువలతో కూడిన కార్యాచరణతో వాతావరణ మార్పుపై భారత్ పోరాడుతోందని మోదీ తెలిపారు. 'సంతులిత అభివృద్ధిని మా ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుంది. పర్యావరణానికి హాని చేయకుండానే అభివృద్ధి సాధ్యమని మేం నిరూపిస్తున్నాం అన్నారు. వలస జాతులు ఈ భూగ్రహాన్ని అనుసంధానానిస్తాయి మనం ఉమ్మడిగా వాటికి ఆహ్వానం పలుకుదాం' అని సీఓపీ-13కి స్లోగన్ థీమ్‌గా పెట్టారు. కన్వెన్షన్ అధ్యక్ష బాధ్యతలను వచ్చే మూడేళ్లు భారత్ నిర్వహించనుందని ప్రధాని వెల్లడించారు. వలస పక్షుల పరిరక్షణ కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. పర్యావరణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరమని పర్యావరణ మంత్రి జవదేకర్ అన్నారు. **జనాభా తగ్గుతోంది**:-అంతరించే ప్రమాదంలో ఉన్న వన్య వలస జాతుల్లో అత్యధిక శాతం జాతుల జనాభా గణనీయంగా తగ్గుతోందని 13వ సీఎంఎస్ సీఓపీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ప్రాథమిక అంచనాయేనని, పూర్తిగా నిర్ధారణ చేసేందుకు సహకారం అవసరమని సీఎంఎస్ కార్యనిర్వాహక కార్యదర్శి అమీ ఫ్రేంకెల్ పేర్కొన్నారు.

# వికేంద్రీకరణతోనే రాష్ట్ర అభివృద్ధి: స్టేట్ డైరెక్టర్ నక్కా వరప్రసాద్

హ్యూమన్ రైట్స్,రావులపాలెం,మార్చి,2020:– పాలనా వికేంద్రీకరణవల్ల రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ స్టేట్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ నక్కా వర ప్రసాద్ అన్నారు.మూడు రాజధానుల ఏర్పాటు వల్ల రాయలసీమ,ఉత్తరాంధ్ర ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. మూడు రాజధానులను ఏర్పాటు చేయాలన్న విభిన్నమైన ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి మంత్రంతో ముందు వెళ్ళుతున్నారు. దీనివల్ల రాష్ట్రం,ప్రాంతాలు,అభివృద్ధితోపాటు యువకులు,యువతులకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుడదని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన తీసుకున్న నిర్ణయాన్ని ప్రతీ ఒక్కరూ స్వాగతించాలని హితవు పలికారు. మూడు రాజధానుల అభివృద్ధికి మా సంస్థ పూర్తి మద్ధతు ఇస్తుందని ఈ సందర్భముగా ఆయన తెలిపారు.

# పోలీసు పరిధిలో మహిళలకు మార్గ దర్శకం

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,మార్చి,2020 :– సైబరాబాద్ రాచకొండ పోలీసు కమిషనరేట్‌ల పరిధిలో ఇంటా,బయట వేధింపులు, ఈవ్‌టీజింగ్,సైబర్ నేరాలు, గృహహింస,ఒత్తిడి సంబంధించి కుటుంబసభ్యులు, మిత్రులు,పోలీసులకు చెప్పుకోని విషయాలను మార్గదర్శక్‌ల దృష్టికి తీసుకొస్తే మార్గనిర్దేశం చేస్తారు. అది ఏ రకమైనా సమస్య అయినా ఓపికతో వింటారు. వారికి న్యాయ సహాయమూ,పోలీసుల సహాయమూ,సైకలాజిల్ సమాయమూ..ఇలా వారికి ఏది అవసరమో గుర్తించి ఆయా నిపుణుల వద్దకు పంపిస్తారు. వేధింపులైతే బాధితురాలి పేరును బహిర్గతం చేయకుండా పోలీసుల ద్వారా చర్యలు తీసుకునేలా సమాయం అందిస్తారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సహకారంతో 2016 జనవరిలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో, అదే ఏడాది అక్టోబర్‌లో రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో దీన్ని ప్రారంభించారు. రెండు కమిషనరేట్లలో ఇప్పటికి 585 మంది మార్గదర్శక్‌ల ద్వారా 185 కేసులు పరిష్కరించారు.

# రామ కీర్తనలతో 'రామాయణ ఎక్స్‌ప్రెస్'

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020:– రామాయణ ఇతివృత్త నేపథ్యంతో కూడిన రైలును మార్చి చివర్లోగా తీసుకొస్తామని రైల్వేబోర్డు ఛైర్మన్ వీకే యాదవ్ శుక్రవారం తెలిపారు. ఈ రైలు లోపలా బయటా రామాయణాన్ని జ్ఞప్తికి తెచ్చేలా తీర్చిదిద్దుతామని, రైల్లో రామాయణ కీర్తనలు ఉంటాయన్నారు. దేశం నలుమూలల నుంచి రామాయణంతో ముడిపడి ఉన్న ప్రాంతాలగుండా ఈ రైలు నడిపిస్తామని చెప్పారు. 'రామాయణ్ ఆన్ వీల్స్'గా ఈ రైలు ప్రాముఖ్యత పొందుతుం దన్నారు. వచ్చే వారంలో ఈ రైలుకు సంబంధించిన షెడ్యూల్ రూట్ మ్యాప్ విడుదలవుతుందని తెలిపారు. ఐఆర్‌సీటీసీ ప్యాకేజీలను తయారు చేస్తోందన్నారు.



# ఏపీ గవర్నర్ విశ్వభూషణ్‌కు గౌరవ డాక్టరేట్



హ్యూమన్ రైట్స్,అమరావతి,మార్చి,2020:– ఏపీ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు పంజాబ్‌లోని దేశ్‌భగత్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. సామాజిక శాస్త్ర రంగాల్లో ఆయన చేసిన విశేష కృషికిగాను ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్టు విశ్వవిద్యాలయం ప్రకటించింది. న్యాయ నిపుణుడిగా, ప్రజాప్రతినిధిగా, రచయితగా ఆయన సమాజానికి విశేష సేవలు అందించారని కొనియాడింది. వర్సిటీ ఏడో స్నాతకోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయం కుపతి జోరాసింగ్ గవర్నర్‌కు గత నెల 14వ తేదీన డాక్టరేట్ ప్రధానం చేశారు.

## కాకినాడకు పెట్రో కెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్

హ్యూమన్ రైట్స్,రాజమండ్రి,మార్చి,2020:– సింగపూర్‌లోని జురాంగ్‌పార్క్ తరహాలో పెట్రోలియం,కెమికల్స్ అండ్ పెట్రోకెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (పీసీపీఐఆర్‌ల) ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్స్ అండ్ పెట్రో కెమికల్స్ కార్యదర్శి పి.రాఘవేంద్రరావు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో (ఐఐసీటీ) శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖ – కాకినాడల్లో ఇలాంటి పెట్టుబడుల ప్రాంతం ఒకదాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రం ఇప్పటికే నిర్ణయించిందని రాఘవేంద్రరావు చెప్పారు. సుమారు120 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

# వ్యక్తిగత కారణాలతో హైకోర్టు జస్టిస్ ధర్మాధికారి రాజీనామా

హ్యూమన్ రైట్స్,బొంబాయి,మార్చి,2020:– బొంబాయి హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండో వారైనా జస్టిస్ సత్యరంజన్ ధర్మాధికారి రాజీనామా చేశారు. కుటుంబపరమైన,వ్యక్తిగత కారణాల వల్ల ముంబైకి వెలుపల తాను విధులు నిర్వర్తించలేనని ఆయన పేర్కొన్నారు. పదోన్నతిపై తనను వేరే రాష్ట్ర హైకోర్టుకు ప్రధనా న్యాయమూర్తిగా నియమించినప్పటికీ ముంబై నుంచి బయటకు వెళ్ళేందుకు సిద్ధంగాలేనని తెలిపారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు పంపించానని శుక్రవారం ఆయన మీడియాకు వెల్లడించారు. ముంబైలో తాను నిర్వర్తించాల్సిన కొన్ని వ్యక్తి గత బాధ్యతలున్నాయని తెలిపారు. 2003లో జస్టిస్ ధర్మాధికారి బొంబాయి హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2022లో ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది.

# ఆధార్‌తో లింకు కాకుంటే పాన్ కట్ మార్చి 31 వరకు గడువు




హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020:– శాశ్వత ఖాతా నెంబర్ (పాన్) విషయంలో ఆదాయ పన్నుశాఖ తుది హెచ్చరికను జారీ చేసింది. ఆధార్ నెంబర్‌తో పాన్ కార్డు అనుసంధానం తప్పదని ఇప్పటికే పలుసార్లు సూచించి,గడువు తేదీలను పొడిగిస్తూ వచ్చిన ఐటీశాఖ...లింక్ కాని పాన్ కార్డులను పనిచేయకుండా (ఇన్ ఆపరేటివ్) చేయనున్నామని శుక్రవారం ప్రకటించింది. ఇందుకు మార్చి31వ తేదీని గడువుగా నిర్ణయించింది. ఆదాయ పన్ను చట్టం సెక్షన్ 139ఏఏ సబ్ సెక్షన్(2) ప్రకారం..2017 జూలై ఒకటి వరకు జారీ చేసిన పాన్ కార్డులకు ఆధార్ అనుసంధానం తప్పనిసరని, పేర్కొన్న గడువు తేదీ లోపు లింక్ చేయకుంటే ఇన్‌ఆపరేటివ్ చేసేందుకు ఇన్‌కం ట్యాక్స్ రూల్స్‌లో 114ఏఏఏ చేర్చినట్లు ప్రకటించింది. జనవరి 27 నాటికి 30.75 కోట్ల పాన్‌లకు ఆధార్ అనుసంధానం జరగ్గా, ఇప్పటికీ 17.58 కోట్ల పాన్ కార్డులు లింక్ కాలేదని వెల్లడించింది.

# మనుషుల క్రయవిక్రయాలపై,నిర్బంధ పనిపై నిషేధం

## దోపిడీకి వ్యతిరేక హక్కు - ఈ ఆర్టికల్ ప్రకారం నిషేదించబడినవి..!

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:–ఈ ఆర్టికల్(23) వీటిని నిషేధిస్తుంది. 1.మనుషుల క్రయవిక్రయాలు,2.బెగార్,3.ఇతరత్రా నిర్బంధ శ్రమలు. ఈ ఉల్లంఘనలు నేరమైనవి. ఈ ఉల్లంఘనలకి పాల్పడిన వ్యక్తులు శాసనం ప్రకారం శిక్షింపబడతారు.

**మనుషుల క్రయవిక్రయాలు అంటే ఏమిటి..?:–** అవినీతికరమైన పనులకి (నీతిబాహ్యమైన) మనుషుల క్రయవిక్రయాలని వాటి కోసం మనుషులని ఉపయోగించడాన్ని 'మనుషుల (క్రయవిక్రయాలు') అంటారు.

**'బెగార్' అంటే ఏమిటి..? :–** ఎలాంటి పారితోషికం లేకుండా ఎవరైనా వ్యక్తి శ్రమనిగానీ సేవనుగానీ బలవంతంగా ఇవ్వడాన్ని 'బెగార్'అంటారు. స్పష్టంగా చెప్పాలంటే నిర్బంధ శ్రమ అని అర్ధం.

**ఈ నేరాలు చేసిన వ్యక్తుల్ని శిక్షించే చట్టాలు:–** 1.కనీస వేతనాల చట్టం,2.నిర్బంద శ్రమ నిర్మూలనా చట్టం 1976,3.అవినీతికర క్రయవిక్రయాలని నిరోధించే చట్టం,1986.

ఫ్యాక్టరీ ఉద్యోగాలలో పిల్లల నియామకాలపై నిషేధం:– ఫ్యాక్టరీ ఉద్యోగాలలో పిల్లల నియామకాలపై నిషేధం:– ఫ్యాక్టరీలలోగానీ, గనులలోగాని అపాయకరమైన పనులలోగానీ 14 సంవత్సరాలు నిండని పిల్లల్ని నియమించడాన్ని నిషేధించడమైనది.

# మహాత్ముడి స్ఫూర్తి ఇప్పుడు చాలా అవసరం

హ్యూమన్ రైట్స్,ఐక్యరాజ్యసమితి,మార్చి,2020:– ఢిల్లీలో చెలరేగిన అల్లర్లపై ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటొనియో గ్యుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు నెలకొనాల్సిన పరిస్థితి ఏర్పడిన ప్రస్తుత తరుణంలోనే..శాంతి,అహింస బోధించిన మహాత్మాగాంధీ స్ఫూర్తి అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. సమాజంలో అంతా కలిసిమెలసి జీవించేందుకు గతంలో కన్నా ఇప్పుడే మహాత్ముడి స్ఫూర్తి అవసరం ఎంతో ఉందన్నారు. హింసను విడనాడాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'భారత్‌లో నెలకొన్న పరిస్థితిని ప్రధాన కార్యదర్శి నిశితంగా పరిశీలిస్తున్నారు. అల్లర్ల సందర్భంగా ఢిల్లీలో చోటు చేసుకున్న మరణాలపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి,సంయమనం పాటించాలని కోరుతున్నారు' అని గ్యుటెరస్ ప్రతినిధి తెలిపారు.

# మహిళలపై జరుగుతున్న నేరాలపై సంబంధిత సెక్షన్లు

## ప్రతీ మహిళా ఈ సెక్షన్లు గుర్తించుకోవాలి

హ్యూమన్ రైట్స్, కాకినాడ,మార్చి,2020:- నేటి సమాజంలో మహిళలపై అనేక ఘోరాలు,నేరాలు జరుగుతున్నాయి. మహిళలకు ప్రభుత్వం అనేక చట్టాలు చేసి స్త్రీలకు భద్రతను ఏర్పాటుచేస్తున్నాయి. కాని నేటి సమాజంలో మహిళకు ఏ చట్టం కాని ఏ సెక్షన్లు కాని మహిళకు ఉపయోగపడటులేదు. ఇందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. అయితే సమాజంలో ఏ మహిళ తక్కువ కాకుడదు, భయపడకూడదు అంటే కనీసం చట్టం కల్పించిన సెక్షన్‌లను తెలుసుకొని వాటిని ఉపయోగించినప్పుడు మాత్రమే స్త్రీ ఒక శక్తిగా ఎదుగుటకు దోహదపడతాయి. అనే ఉద్ధేశ్యంతో ఈ విషయాలను మీకు తెలియజేస్తున్నాము.

**ఐపిసీ-304బి**:- వరకట్న హత్యలను ఈ సెక్షన్లు నేరంగా పరిగణిస్తున్నది. వివాహం జరిగిన 7ఏళ్లలోగా ఒక మహిళా కాలిన గాయాలు లేదా శరీరంపై ఇతర గాయాల కారణంగా మరణించినట్లయితే చట్టం వరకట్న హాత్యగా పరిగణిస్తుంది. ఇలాంటి సంఘటనల్లో నిందితులకు ఏడేళ్ల జైలు శిక్ష నుంచి యావజ్జీవ కారాగారశిక్ష ఉంటాయి. **ఐపిసీ-326ఎ,326బి**:-యాసిడ్ దాడుల సంఘటనల్లో నిందితులకు ఈ సెక్షన్‌ల క్రింద 5ఏళ్ళకు తగ్గకుండా యావజ్జీశిక్ష వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. **ఐపిసీ-354**:-బలప్రయోగం ద్వారా మహిళల గౌరవానికి భంగం కలిగించిన సంఘటనల్లో ఈ సెక్షన్ క్రింద ఏడాది నుంచి 5ఏళ్ళ వరకు జైలు శిక్ష జరిమాన విధించే అవకాశాలు ఉంటాయి. ఐపిసీ-354ఎ:-మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే నిందుతులకు ఏడాది వరకు జైలు శిక్ష లేదా జరిమాన లేదా రెండు కలిపి కూడా విధించే అవకాశాలు ఉంటాయి. మహిళలను అసభ్యంగా తాకడం ఆశ్లీల చిత్రాలను దృశ్యలను వారికి చూపడం శృంగారం కోసం వేధించడం, మహిళలపై ఆశ్లీల వ్యాఖ్యాలు చేయడం వంటి చర్యలు ఈ సెక్షన్ క్రింద లైంగిక వేధింపులుగా పరిగణిస్తారు. ఐపిసీ-354బి:-బలవంతంగా మహిళల దుస్తులను తొలగించేందుకు ప్రయత్నించడం లేదా దుస్తులను విడిచిపెట్టేలా మహిళలను బలవంత పెట్టడం దుస్తులను తొలగించే ఉద్ధేశ్యంతో మహిళలపై దాడి చేయడం ఈ సెక్షన్‌ల క్రింద నేరంగా పరిగణిస్తారు. ఈ నేరానికి 3ఏళ్ల నుంచి 7ఏళ్ల వరకు జైలు శిక్ష జరిమాన విధించే అవకాశం ఉంది. **ఐపిసీ-354సి**:-మహిళలు ఏకాంతంగా దుస్తులు మార్చుకుంటూ ఉంటుండగా లేదా స్నానం చేస్తుండగా చాటునుంచి వారిని గమనించడం,రహస్యంగా లేదా అనుమతి లేకుండా వారి ఏకాంతం లోకి జొరబడి ఫోటోలు, వీడియోలు తీయడంవంటి చర్యలను ఈ సెక్షన్‌ల క్రింద నేరంగా పరిగణిస్తారు. ఈ నేరానికి 3ఏళ్లనుండి 7 ఏళ్ల వరకు జైలు శిక్ష ,జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. ఐపిసీ-354బి:-ఒక మహిళ నిరాసక్తతను అయిష్టతను స్పష్టంగా తెలియజేసిన ఆమెను అదే పనిగా వెంటాడడము ఆమెతో మాట్లాడుటకు ప్రయత్నించడం, ఆమె సోషల్ మీడియా ఇంటర్నెట్ కార్యాకలాపాలను నిరంతరం గమనిస్తుఉండటం వంటి చర్యలను ఈ సెక్షన్ క్రింద నేరంగా పరిగణిస్తారు. మొదటి సారి ఈ నేరానికి పాల్పడితే 3ఏళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. మరోసారి ఈ నేరానికి పాల్పడితే 5ఏళ్లవరకు జైలు శిక్ష జరిమాన విధించే అవకాశాలు ఉంటాయి. **ఐపిసీ-366**:-బలవంతపు పెళ్ళి కోసం లేదా అనైతిక శృంగారం కోసం మహిళలను కిడ్నప్ చెయ్యడాన్ని ఈ సెక్షన్ క్రింద నేరంగా పరిగణిస్తారు. ఈ నేరానికి పాల్పడినవారిని 10ఏళ్ళ వరకు జైలు శిక్ష జరిమానా విధించే అవకాశం ఉంది. ఐపిసీ-366ఎ:-బలవంతపు శృంగారం కోసం లేదా మాయమాటాలతో మభ్యపెట్టి శృంగారంలో పాల్గొనేలా చేయడం కోసం 18ఏళ్ళ లోపు బాలికలను ఒకచోట నుండి మరోక చోటికి తరలించుకొనిపోవడం ఈ సెక్షన్ క్రింద నేరంగా పరిగణిస్తారు. ఈ నేరానికి 10ఏళ్ల వరకు జైలు శిక్ష జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. ఐపిసీ-366బి:-బలవంతపు శృంగారం కోసం లేదా అనైతిక శృంగారము కోసం విదేశాలనుంచి లేదా జమ్మూకాశ్మీర్ నుంచి 21సంవత్సరాలు వయస్సు అమ్మాయిలను భారతదేశంలోనికి తీసుకునిరావడం నేరం. దీనికి 10ఏళ్ల వరకు జైలు శిక్ష,జరిమానా ఉంటుంది. **ఐపిసీ-372**:-18ఏళ్ల వయసు బాలికలను వ్యభిచారం కోసం లేదా అనైతిక శృంగారం కోసం ఇతరులకు విక్రయించడం లేదా ఇతరుల యొద్ద డబ్బు తీసుకొని మైనర్ బాలికలతో వ్యభిచారం చేయించడంలాంటి చర్యలు నేరం. ఈ నేరానికి పాల్పడినవారికి 10ఏళ్ల వరకు జైలుశిక్ష, జరిమాన ఉంటాయి. **ఐపిసీ-373**:-18ఏళ్లలోపు బాలికల కోసం వ్యభిచారం కోసం ఆనైతిక శృంగారం కోసం కోనుగొలు చేయడం లేదా డబ్బు చెల్లించి వారిని వ్యభిచారం కోసం వాడుకోవడం వంటి చర్యలను ఈ సెక్షన్ క్రింద నేరాలుగా పరిగణిస్తారు. ఈ నేరానికి పాల్పడిన వారిని 10ఏళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే వీలు ఉంటుంది. **ఐపిసీ-375:**-మహిళా ఇష్టానికి విరుద్ధంగా ఆమె అంగీకారం లేకుండా శృంగారం జరపడాన్ని ఈశిక్ష అత్యాచారంగా పరిగణిస్తుంది. బేదిరించడం ద్వారా అంగీకారం పొంది శృంగారం జరిగిన మత్తులో ఉన్నప్పుడు శృంగారం జరిపిన ఈ సెక్షన్ ఆత్యచారంగానే పరిగణిస్తుంది. ఈ సెక్షన్ అత్యచారానికి పూర్తి నిర్వచనం ఇస్తుంది. ఐపిసీ-376:-పోలీసు అధికారులు, జైలు అధికారులు, ఆర్మీ అధికారులు,సైనికులు సహా ఏఏ వ్యక్తుల లైంగిక దాడులకు పాల్పడే అవకాశం ఉందో ఈ సెక్షన్ విపూలీకరిస్తుంది. ఈ సెక్షన్ క్రింద నేరం రుజువైతే నిందితులకు యావజ్జీవశిక్ష విధించే అవకాశాలు ఉంటాయి. ఐపిసీ-376ఎ:-అత్యాచారం జరపడంతోపాటు బాధితురాలిని తీవ్రంగా గాయపరచి ఆమెను శాశ్వత వికలాంగురాలైయ్యేలా చేసినా నిందితుడు చేసిన గాయాల కారణంగా బాధితురాలు మరణించిన ఈ సెక్షన్ క్రింద 20ఏళ్ల జైలు శిక్ష నుంచి మరణశిక్ష విధించే అవకాశం ఉంటుంది. ఐపిసీ-376బి:- వేరుగా ఉంటున్న మహిళపైన లేదా విడాకులు పొందిన మహిళ పైన ఆమె ఇష్టానికి విరుద్ధంగా ఆమె భర్త శృంగారం జరిపినట్లయితే ఈ సెక్షన్ దానిని ఆత్యాచారంగానే పరిగణిస్తుంది. ఈ నేరానికి 2ఏళ్లనుండి 7ఏళ్ల వరకు జైలు శిక్ష,జరిమానా విధించే అవకాశం ఉంటుంది. **ఐపిసీ-376సి:**-అధికారంలో ఉన్న వ్యక్తులు ప్రభుత్వ ఉద్యోగులు లేదా భాధితురాలిపై అధికారం చెలాయించే పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులు ఆమెను లోంగదీసుకొని శృంగారంలో పాల్గొనడాన్ని ఈ సెక్షన్ అత్యాచారంగా పరిగణిస్తుంది. ఈ సెక్షన్ క్రింద నిందితులకు 6ఏళ్ల నుండి 10ఏళ్ల వరకు జైలు శిక్ష,జరిమానా విధించే అవకాశం ఉంది. ఐపిసీ-376డి:- ఒకరికంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒక మహిళపై అత్యాచారం జరపడాన్ని ఈసెక్షన్ సామూహిక అత్యాచారంగా పరిగణిస్తుంది. సామూహిక అత్యాచారాలకు పాల్పడిన నిందితులకు 20ఏళ్ల నుంచి యావజ్జీవ కారాగార శిక్ష పడే అవకాశం ఉంటుంది. **ఐపిసీ-376ఇ:**-ఒకసారి అత్యాచార కేసులో దోషిగా తెలిన వ్యక్తికి తిరిగి మరోసారి అదే నేరానికి పాల్పడినట్లయితే ఈ సెక్షన్ క్రింద యావజ్జీవ శిక్ష, మరణశిక్ష విధించే అవకాశం ఉంటుంది. ఐపిసీ-498ఎ:-వరకట్న నిషేద చట్టం 1921లోని సెక్షన్ 324 క్రింద వరకట్నం అడగడం ఇవ్వడం కూడా నేరమే. వరకట్నం కోసం భర్త ,అత్తమామలు,ఆడబడుచులు లేదా భర్త తరుపున ఇతర బంధువులు ఎవరైనా ఒక మహిళను వేధింపులకు గురిచేస్తే ఐపిసీ498ఎ సెక్షన్‌తోపాటు వరకట్న నిషేద చట్టంలోని సెక్షన్ 3,4 క్రింద కేసులు నమోదు చేస్తారు.

*ఈ ప్రపంచం ఎదర్కోనే చాలా ఇబ్బందులకు కారణం..అశాంతిని రగిలించే చెడ్డ వ్యక్తులు కాదు, మంచి వ్యక్తుల మౌనం.*

# మన శాస్త్రవేత్తల నైపుణ్యం గొప్పది-పరిశోధనల్లో మహిళలు 15శాతమే

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020:– జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ భారతీయ శాస్త్రవేత్తల నైపుణ్యాన్ని ప్రశంసించారు. 'మన శాస్త్రవేత్తల వినూత్న ఆలోచనలు,పరిశోధనల పట్ల వారి మార్గదర్శకాలు దేశానితోపాటు ప్రపంచానికి ఎనలేని కీర్తిని తెస్తాయి' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దీంతో భారత్ శాస్త్ర,సాంకేతిక రంగం వృద్ధిలో కొనసాగడమే కాక..యువతకు సైన్స్ పట్ల ఉత్సుకతను పెంపొందించేందుకు దోహదం చేస్తుందన్నారు. 'మన శాస్త్రవేత్తలను గౌరవించుకునేందుకు జాతీయ సైన్స్ దినోత్సవం ఒక మంచి సందర్భం'అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా భారత్‌లో పరిశోధన,ఆవిష్కరణల్లో అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందన్నారు. శాస్త్ర,సాంకేతిక రంగాల్లో మహిళలు తక్కువ సంఖ్యలో ఉన్నారని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వ్యాఖ్యానించారు. పరిశోధన,అభివృద్ధి రంగాల్లో మహిళలు 15 శాతానికే పరిమితం అయ్యారని పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శాస్త్రవేత్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశంలోని పరిశోధన,అభివృద్ధి సంస్థల్లో లింగ సమానత్వం,అభివృద్ధికి సంబంధించి మూడు కార్యక్రమాలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రారంభించారు.

# జడ్జీలను వివాదాల్లోకి లాగకండి: సుప్రీంకోర్టు న్యాయమూర్తి

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020:– ఎవరి గురించైనా నాలుగు మంచి మాటలు చెబితే..కొంతమందికి నచ్చడం లేదు' అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ మిశ్రా వ్యాఖ్యానించారు. 'జడ్జిలను వివాదాల్లోకి లాగకండి' అని చమత్కరించారు. ఇటీవల జరిగిన ఒక అంతర్జాతీయ న్యాయ సదస్సులో ప్రధాని మోదీని జస్టిస్ మిశ్రా ప్రశసించడంపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ల్యుటెన్స్‌ఢిల్లీ ప్రాంతంలోని ఖాన్ మార్కెట్ ఎదురుగా ఉన్న పాఠశాలలను సీజ్ చేయడంపై దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం జస్టిస్ మిశ్రాపై వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని సుసంపన్న ప్రాంతాల్లో ఖాన్ మార్కెట్ ప్రాంతం ఒకటి. విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది ఏఎం సింఘ్వీతో జస్టిస్ మిశ్రా..మీరు కూడా ఖాన్ మార్కెట్ దగ్గర్లోనే నివసిస్తున్నారు కదా ! ఆ ప్రాంతంలో సంపన్నులు ఉంటారు అన్నారు. దానికి సింఘ్వీ..' నేను 30 ఏళ్ల క్రితమే ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయాను.ఖాన్ మార్కెట్ అనేది ఇప్పుడు తప్పు పదంగా మారింది..అయినా ఆ ప్రాంతంలో మంచి కాఫీ షాప్స్ ఉన్నాయి. జడ్జీలు కూడా ఖాన్ మార్కెట్లో షాపింగ్ చేస్తుంటారు. అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. దీనికి స్పందిస్తూ...జడ్జీలను వివాదాల్లోకి లాగకండి' అని చమత్కరించారు.

# జైలులో స్కిల్ డెవలప్‌మెంట్ యూనిట్ : హోంమంత్రి



హ్యూమన్ రైట్స్,కడప,మార్చి,2020:– దేశంలోనే తొలిసారిగా కడప కేంద్రకారాగారంలో రూ. 4.70కోట్ల వ్యయంతో స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యులర్ ఫర్నిచర్ యూనిట్ నెలకొల్పుతున్నట్లు రాష్ట్ర హోంశాఖామంత్రి మేకతొటి సుచరిత తెలిపారు. కడప కేంద్రం కారాగారంలో ఫిబ్రవరి29 శుక్రవారం ఉదయం ఆమె ఈ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. కేంద్ర కారాగారంలో ఖైధీలతో కాసేపు మాట్లాడారు. మహిళా ప్రత్యేక కారాగారాన్ని సందర్శించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ స్విడ్జర్లండ్‌లో తప్ప మరెక్కడ లేని మాడ్యూలర్ యూనిట్‌ను కడప కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే 4నెలల్లో ఈ యూనిట్ పూర్తవుతుందని అన్నారు. ఖైధీలలో పరివర్తన కోసం చేపట్టిన సంస్కరణలలో భాగంలో ఈ యూనిట్ నెలకొల్పోతున్నామని అన్నారు. ఖైధీలలో వృత్తి నైపుణ్యం పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దిశ యాప్‌ని ప్రారంభించిన 12 రోజుల్లోనే లక్ష 50వేల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు. ప్రత్యేకంగా కోర్టుల ఏర్పాటు కోసం ప్రభుత్వం 87కోట్లు ఇప్పటికే మంజూరు చేసిందన్నారు. స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్న మాజీ సి.ఎం. చంద్రబాబు రాజకీయంగా ఉనికిని చాటుకొనేందుకు గురువారం విశాఖ వచ్చారన్నారు. బయట వ్యక్తులెవ్వరు ఆయనను అడ్డుకోలేదన్నారు. ప్రజలే అడ్డుకున్నారన్నారు. కడప పోలీస్ పేరుతో పోస్టర్లను ఆమె విడుదల చేశారు. సమావేశంలో డిప్యూటీ సి.ఎం.అంజద్‌బాషా,ఎంపి.వై.ఎస్.అవినాష్ రెడ్డి,ప్రభుత్వ ఛీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు,జైళ్ళ శాఖ రాష్ట్ర డిజి అసన్‌రాజా,జైళ్ళశాఖ డి.ఐ.జి.వరప్రసాదరావు,జిల్లా కలెక్టర్ హరికిరణ్,ఎస్.పి.అన్బురాజన్ పాల్గొన్నారు. అంతకుమునుపు సుచరిత అమీన్‌పీర్ దర్గాను సందర్శించారు.

# షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్‌లకు నిధులు


హ్యూమన్ రైట్స్,విజయవాడ,మార్చి,2020:–రాష్ట్రంలో మాల సంక్షేమ కార్పొరేషన్, మాదిగ సంక్షేమ కార్పొరేషన్,రెల్లీ మరియు ఇతర షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్‌లకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి ఉద్యోగులు, ఫర్నిచర్ నిధులు కేటాయించేందుకు 4గురు సభ్యుల కమిటీని ఫిబ్రవరి 27గురువారం నియమించింది. ఏపి ఎస్‌సి,సిఎఫ్‌సిరి సాంఘీక సంక్షేమశాఖ డిప్యూటీ కార్యదర్శి ఎన్ఐసి ఏపి కంప్యూటర్స్ నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు.



# జస్టిస్ మురళీధర్ బదిలి

హ్యూమన్ రైట్స్,ఢిల్లీ,మార్చి,2020:–గురువారం ఫిబ్రవరి 27వ తేదీన బిజేపి నేతలపై ఎఫ్.ఐ.ఆర్.నమోదుకు ఆదేశించిన జస్టిస్ మురళీధర్ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ బదిలి అయ్యారు. ఆయనను పంజాబ్ అండ్ హర్యాణా హైకోర్టుకు బదిలీ చేస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి. సిఏఏ వ్యతిరేక ఆందోళనలపై విద్వేష ప్రసంగాలు చేసిన బిజేపి నేతలపై ఎఫ్.ఐ.ఆర్.నమోదు చేయ్యాలని బుధవారం విచారణ సంధర్భంగా జస్టిస్ మురళీధర్ ఆదేశించడం తెలిసిందే. జస్టిస్ మురళీధరన్‌తోపాటు ముంబాయి హైకోర్టు న్యాయమూర్తి రంజిత్ వసంతరావు మోరే,కర్ణాటకా హైకోర్టు జడ్జి రావి విజయకుమార్ ,మాలి మత్తులను బదిలిచేస్తూ కేంద్రం న్యాయశాఖ బుధవారం వేరువేరు ఉత్తర్వులు జారీచేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించాక రాష్ట్రపతి ఈ బదిలీలకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నంది. జస్టిస్ మురళీధర్ ఢిల్లీ హైకోర్టులో మూడవ సీనియర్ జడ్జి సీఏఏ నిరసన కారులపై విద్వేషపూరిత ప్రసంగాలు చేసిన బీజేపి నేతలు కపిల్ మిశ్రా,అనురాగ్ ఠాకూర్, పర్వేశ్ వర్మలపై కేసు నమోదు చేయడంలో ఢిల్లీ పోలీసుల వైఫల్యాల్ని జస్టిస్ మురళీధర్ తీవ్రంగా తప్పుపట్టారు. కొందరిని రక్షించేందుకే....ఢిల్లీ అల్లర్లు కేసునుంచి కొందరి బిజెపి నేతలను రక్షించేందుకే జస్టిస్ మురళీధర్‌ని బదిలీచేసారని కాంగ్రెస్ ఆరోపించింది. న్యాయవ్యవస్థపై కేంద్రం బెదిరింపు దోరణికి పాల్పడుతుందని స్పష్టమైందని విమర్శించింది. ఈ బదిలీ న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య అని న్యాయాన్ని అణిచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ విమర్శించారు. గతంలో అనుమానస్పద పరిస్థితుల్లో చనిపోయిన జస్టిస్ లోయాను ఒక ట్వీట్‌లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రస్థావించారు. సుప్రీంకోర్టులో సిఫార్సుల మేరకే.....జస్టిస్ మురళీధర్ బదిలీ సుప్రీంకోర్టు కొలిజియం ఫిబ్రవరి 12న సిఫార్సుల మేరకే జరిగిందని న్యాయశాఖమంత్రి రవిశంకర్ పేర్కొన్నారు. సాధారణ పరిపాలనాపరమైన బదిలీనే రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. సాధారణంగా సంబంధిత న్యాయమూర్తి నుంచే అనుమతి తీసుకున్న తరువాత బదిలీ చేస్తామన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు. అందుకే దేశ అత్యున్నత వ్యవస్థలను నాశనం చేయ్యాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని అన్నారు. జస్టిస్ లోయాను రాహుల్‌గాంధీ ప్రస్తావించడంపై స్పందిస్తూ రాహుల్ సుప్రీంకోర్టు కన్నా తానే ఎక్కువ అనుకుంటున్నారని ఎద్దేవా చేసారు. జడ్జి బదిలీకి సంబంధించి ఫిబ్రవరి 12న సుప్రీం కొలీజియం సిఫారసులు చేసిందని, ఈ నిర్ణయం ఇప్పుడు ఆకస్మికంగా తీసుకున్నది కాదని కేంద్రమంత్రి జవదేకర్ వివరించారు.

# సమాజంలో నేటి మహిళ




హ్యూమన్ రైట్స్,విజయవాడ,మార్చి,2020: ఎక్కడైతే స్త్రీ గౌరవించబడుతుందో ఆ దేశం సస్యశ్యామలంగా ఉంటుంది. బ్రతుకు ముళ్ళబాటలో జతగా స్నేహితురాలిగా కన్నీళ్ళు తుడిచే వేళ తొబుట్టువుగా వెనుకంజ వేసేటప్పుడు వెన్నుతట్టిన భార్యగా పురిటినొప్పులు బాధ తెలియని పురుషజాతికి తల్లిగా ఎల్లప్పుడు ప్రక్కన ఉండేది స్త్రీ. పూర్వం స్త్రీలను అబల అనగా బలంలేనివారు అనేవారు కానీ నేడు స్త్రీలు బయటకు వచ్చి పోటీగా పురుషులతో సమానంగా చదువుతూ, ఉద్యోగాలు చేస్తూ ,పురుషులకు పరిమితమైన విజయాన్ని సైతం దక్కించుకుంటున్నారు. పూర్తి ఆర్థిక స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. అధునిక కాలంలో ఆడది అబలకాదు సబల అని పురుషులతో సమాన స్థాయికి చేరుకోగలదు అని నిరూపించుకుంటున్నారు. నేటి సమాజంలో ఆంక్షల సంకెళ్ళను తెంచుకొని అన్ని రంగాలలో ముందుకు సాగుతుంది. దేశానికి ప్రధానమంత్రులు,దేశాధ్యక్షులు అవుతున్నారు. అంతరిక్షానికి వెళ్తున్నారు. ఒకప్పుడు పురుషులు మాత్రమే చేయ్యగల పనులు నేటి మహిళలు చేస్తున్నారు. ఎన్నో రంగాలలో ఆడవాళ్ళు మరింత ముందుకు సాగుతున్నారు. సమాజంలో నేటికి కొన్ని చోట్ల ఆడవాళ్ళు అవమానాలు పడుతున్నారు. వారి స్వేచ్ఛ అభివృద్ధి కోసం పోరాడుతూనే ఉన్నారు. విజయాలను సాధిస్తునే ఉన్నారు. ఒక కుటుంబం అభివృద్ధి చేయ్యాలంటే ఆ ఇంటి భార్య చేతుల్లో ఉంటుంది. నేటి సమాజంలో మహిళలు ఉద్యోగాల్లో అనేక ఒత్తిడులను ఎదుర్కొంటున్నారు. సమాజంలో రోజురోజుకి తమ ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతూనే ఉంది.

# బైండోవర్ అంటే

హ్యూమన్ రైట్స్,ఒంగోలు,మార్చి,2020:- ఎన్నికల సందర్భంగా పోలీసులు పాత నేరస్తులను గుర్తించి స్టేషన్‌కు పిలిపించి బైండోవర్ చేస్తుంటారు.అసలు బైండోవర్ అంటే ఏమిటి? దాన్ని ఎందుకు ఉపయోగిస్తారనే దానిపై చాలా మందికి అవగాహన లేదు. బైండోవర్ అంటే బాండ్ ఫర్ గుడ్‌గా బిహేవియర్‌గా చెప్తారు. ఒకవ్యక్తి వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని భావిస్తే ముందస్తు చర్యలలో భాగంగా పోలీసులు అతడిని  అదుపులోనికి తీసుకుని ఆర్డీవో,తాహసీల్ధార్ ఎదుట ప్రవేశపెడతారు. క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 107,108,109,110 సెక్షన్ల క్రింద బైండోవర్ చేస్తారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తులపై వదిలిపెడతారు. చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టనని బాండు పేపర్‌పై లిఖితపూర్వకంగా రాయించుకుంటారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ మొత్తాన్ని వసూలు చేస్తారు. బైండోవర్ చేసిన వ్యక్తిపై అనుమానం వస్తే పోలీసులు 24గంటలలోపు అదుపులో ఉంచుకోవచ్చు.

# 'నిరసన' ప్రాథమిక హక్కే సుప్రీంకోర్టు...!



హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి, 2020: ప్రజాస్వామ్యంలో ఒక చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలపడం ప్రాథమిక హక్కే కానీ, ఆ కారణంగా రహాదారుల దిగ్బంధనం జరగడం ఆందోళనకరమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రజలకు ఇబ్బంది కలగని ప్రాంతంలోకి తమ నిరసనల కేంద్రాన్ని మార్చుకోవాలని పౌరసత్వ సవరణ చట్ట (సీఏఏ) వ్యతిరేక ఆందోళనకారులకు సూచించింది. సీఏఏకి వ్యతిరేకంగా షహీన్‌బాగ్‌లో నిరసన కారణంగా ట్రాఫిక్‌కు ఇబ్బంది ఎదురవుతోందంటూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా పైవిధంగా స్పందించింది. భావ ప్రకటన ప్రజాస్వామ్యంలో అవసరమే కానీ..దానికీ హద్దులుండాలంది. మరో ప్రదేశానికి నిరసన ప్రాంతాన్ని మార్చేలా ఒప్పించాలని న్యాయవాది సంజయ్ హెగ్డేని ఆదేశించింది.

# సామాజిక మాధ్యంలో ట్రంప్‌దే మొదటి స్థానం



హ్యూమన్ రైట్స్,అహ్మదాబాద్,మార్చి,2020:- సామాజిక మాధ్యమంల ఫేస్‌బుక్ తనకు తొలిస్థానం,మోదీకి రెండో స్థానం ప్రకటించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్విట్టర్‌లో ప్రకటించారు. గత నెలలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల సందర్భంగా మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కూడా ట్రంప్ ఫేస్‌బుక్ తనకు మొదటి స్థానం , భారత ప్రధాని మోదీకి రెండో స్థానం ఇవ్వడాన్ని ప్రస్తావించారు. మోదీ ఫేస్‌బుక్ ఖాతాలో 4.4కోట్ల మంది ఫోలోవర్లు ఉండగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు 2.75 కోట్ల మంది ఫాలోవర్లున్నారు.లైక్ల దృష్ట్యా చూసినా ఇద్దరి మధ్య అంతరం భారీగా ఉంది. మోదీకి 4.45కోట్ల లైక్‌లు వస్తుండగా, అందులో సగానికి కొద్దిగా ఎక్కువ అంటే 2.6 కోట్లు ట్రంప్‌కు వస్తుంటాయి.

# ఆన్‌లైన్‌లో నమ్మకం మోసం..!

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020:-" ఆ దారిలో వెళ్లొద్దు యువరాజా..అపాయం పొంది ఉంటుంది అన్న హెచ్చరిక విన్న ప్రతీసారీ కాశీమజిలీ కథల్లో యువరాజు ఖచ్చితంగా అదే దారిలోనే వెళతాడు. అడ్డంకులన్నీ దాటుకొని చివరికి విజయం సాధిస్తాడు. అయితే నిజ జీవితం కాశీ మజిలీ కథకాదు కదా..! ఇప్పుడు ఎందుకీ ప్రస్తావన అని అనుకుంటున్నారా....? జాగ్రత్త చదవి ముందుకు వెళ్ళండి......

నెట్ ప్రపంచంలో కలిసేవారంతా నమ్మదగ్గవాళ్లేనని మహిళల్లో 66శాతం మంది విశ్వసిస్తున్నారట. ఆన్‌లైన్‌ల్లో చేయకూడని పనులు చేస్తున్న వాళ్లెందరు..?అరచేతి భూషణంగా మారిన స్మార్ట్‌ఫోన్లను ఏ తరం వాళ్ళు ఎలా ఎందుకు వాడుతున్నారు...? ఇలాంటి ఆసక్తికరమైన అంశాల అన్నింటికి యాంటీ సాఫ్ట్‌వేర్ తయారీ సంస్థ 'నార్టన్ లైఫ్‌లాక్ ఇండియా' సమాధానాలు వెతికింది. ఇండియా డిజిటల్ వెల్‌నెస్ రిపోర్ట్ పేరుతో దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో వెల్లడైన అంశాలు ఇవి.

# మహిళా బిల్లుకు మోక్షమెప్పుడు..?

హ్యూమన్ రైట్స్,తిరుపతి,మార్చి,2020:- చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లు దశాబ్దాలు గడుస్తున్నా పార్లమెంట్‌లో ఆమోదం పొందలేకపోయింది. మహిళా బిల్లు ఓట్లు కురిపించే ఒక ఆయుధంగా రాజకీయ పార్టీలకు ఉపయోగపడుతుంది. కేవలం అధికార పార్టీకి కాక అన్ని రాజకీయ పార్టీలు ఇదే తీరు ప్రదర్శించడం విచారకం. ప్రచారంలో మాత్రం మహిళలను ఆకాశానికి ఎత్తి పొగడ్తలతో ముంచెత్తడం,అధికారంలోకి రాగానే మహిళా బిల్లును విస్మరించడం అలవాటుగా మారింది. ప్రధాని మోదీ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాజ్యసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే అక్కడ సరయైన మెజారిటీ లేకపోవడం,బిల్లు సెలక్ట్ కమిటీకి నివేదించబడింది. మహిళా బిల్లులో తమకు కూడా కోటా కల్పించాలని బి.సి.లు, ఇతర వర్గాలు కోరడం ఇందులో మరొక గందరగోళం ఏర్పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్ష యు.పి.ఎ.తో పాటు బి.ఎస్.పి.,సమాజ్‌వాదీ పార్టీ, ఆర్.జె.డి లాంటి పార్టీలు సహితం వ్యతిరేకిస్తున్నాయి. వీరు తమ ఓట్లను కాపాడుకునే ప్రయత్నంలో అసలు బిల్లు యొక్క ప్రధాన్యతను విస్మరిస్తు, బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ రిజర్వేషన్లను వర్గీకరించి, 33శాతంలో 20శాతం బి.సిలకు ఇవ్వాలని బిల్లును వ్యతిరేకిస్తున్న పార్టీలు కోరుతున్నాయి. దీనికి అంగీకరిస్తే ఇతర రిజర్వేషన్లలో కూడా వర్గీకరణ కోసం డిమాండ్ వచ్చే ప్రమాదముందని,దీని వలన తేనెటీగల తుట్టె కదిలించినట్లవుతుందని కేంద్రప్రభుత్వం భయపడుతుంది. అన్ని పార్టీలు మహిళా బిల్లు విషయములో ఏకాభిప్రాయానికి వచ్చి, మహిళల సంక్షేమం పట్ల తమ చిత్తశుద్ధిని చాటుకోవాలి. మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవ సందర్భముగానైన పార్లమెంటు సమావేశాలలో అన్ని పార్టీలు పునరాలోచించి, మహిళా బిల్లును ఆమోదింపచేసి,మహిళలకు చేయూతనిచ్చే దిశగా కృషి చేయాలని ఆశిస్తూ....

# చట్టాలు వర్తమాన పరిస్థితులకు అద్ధం పట్టాలి:జస్టిస్ లావునాగేశ్వరరావు

హ్యూమన్ రైట్స్,మార్చి,2020:-చట్టాలు వర్తమాన పరిస్థితులకు అద్ధం పట్టేలా పరిణామం చెందుతూ ఉండాలని సుప్రీంకోర్టు జస్టిస్ లావు నాగేశ్వరరావు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో గతనెల 22న దేశరాజధానిలో మొదలైన అంతర్జాతీయ న్యాయ సదస్సులో 'న్యాయవ్యవస్థ మారుతున్న ప్రపంచం' అంశంపై ప్రధాని మోదీ ప్రారంభోపన్యాసం చేశారు.ఈ కార్యక్రమంలో జస్టిస్ లావు నాగేశ్వరరావు మాట్లాడుతూ 'చట్టాలు పరిణామం చెందడం అతి ముఖ్యమైన అంశం. దేశ ప్రగతి,సామాజిక పరిస్థితులను ఈ చట్టాలు ప్రతిబింబింపజేస్తాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు పరిణామం చెందనిపక్షంలో అది అన్యాయానికి దారితీస్తుంది. అని ఆయన అన్నారు. 'సమాజం,చట్టం మధ్య వారధిలా న్యాయమూర్తి పాత్ర ఉండాలి. వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా న్యాయస్థానాలు చట్టాలకు భాష్యాన్ని చెప్పాలి. ఇలాంటి సందర్భాల్లో న్యాయస్థానాలు జాగ్రత్త వహించాలి. ఇలాంటి సందర్భాల్లో రాజ్యాంగ లక్ష్యాలు,ఉద్దేశాలు ఓడిపోకూడదు. అని పేర్కొన్నారు. డెబ్బై ఏళ్లుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు నిష్పాక్షికంగా, స్వతంత్రంగా న్యాయంవైపు నిలబడ్డారని పేర్కొన్నారు.

**ఆన్‌లైన్ డేటాకూ రక్షణ ఉండాలి:-** వ్యక్తిగత గోప్యతా హక్కును ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు గుర్తించింది. దీని వల్ల ఫోన్ సంభాషణలేకాదు. ఆన్‌లైన్ డేటాకు రక్షణ కల్పించాలి. జాతి అభివృద్ధి,సామాజిక పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు మారాలి. ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న వివిధ న్యాయరీతులను అర్ధంచేసుకుని,పాటించడం ద్వారా న్యాయసమస్యలను మరింత సమర్ధంగా పరిష్కరించేందుకు వీలు కలుగుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థల్లో ఎంతో కీలకమైన ప్రాథమిక విలువలు,లక్ష్యాలను సాధించేలా జడ్జీలు తీర్పులిచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది.గత 70ఏళ్లలో ప్రజలకు ఇచ్చిన హక్కులను కాపాడేందుకు,చట్ట పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు జడ్జీలిచ్చిన తీర్పులే న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాయి.

# వేదాలు మన సంస్కృతికి, జ్ఞానానికి ప్రతీకలు గవర్నర్ విశ్వభూషణ్

హ్యూమన్ రైట్స్,తిరుపతి,మార్చి,2020:- వేదాలు మన సంస్కృతికి, జ్ఞానానికి ప్రతీకలని ఆంధ్రప్రదేశ్ హరిచందన్ తెలిపారు. వేదాలలోని అంశాలు మానవాళి శ్రేయస్సుకు దోహదపడతాయన్నారు. తిరుపతిలోని శ్రీ వెంటేశ్వర వేద యూనివర్శిటీ 5వ స్నాతకోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ యూనివర్శిటీ ఛాన్సలర్ హోదాలో విద్యార్ధులకు డిగ్రీలు అందజేశారు. కేంద్ర చిన్న తరహా పరిశ్రమలశాఖ సహాయమంత్రి ప్రతాపచంద్ర సారంగి ముఖ్యఅతిధిగా హాజరై స్నాతకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ప్రతాపచంద్ర సారంగితోపాటు విశాకకు చెందిన ప్రకాశ్‌రావుకు వాచస్పతి డిగ్రీలు, వేద పండితుడు మద్దులపల్లి సూర్యనారాయణకు మహామహోపాధ్యాయ అవార్డు ప్రధానం చేశారు. ఎంఫిల్,పిహెచ్‌డీ,పీజీ,యూజీ కోర్సులు పూర్తిచేసిన 351 మందికి డిగ్రీలు అందజేశారు. కార్యక్రమంలో వేదిక్ వర్శిటీ వీసీ ఎస్.సుదర్శనశర్మ రిజిస్ట్రార్ ఎం.రామచంద్ర పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా ముఠాల విషయంలో అప్రమత్తంగా ఉండండి...!

## మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత




హ్యూమన్ రైట్స్,తిరుపతి,మార్చి,2020:-పేదరికం,నిరక్షరాస్యతను అవకాశంగా తీసుకుని మహిళలు, బాలికల అక్రమరవాణాకు పాల్పడుతున్న ముఠాలపట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత సూచించారు. గురువారం స్థానిక హోటల్‌లో రైడ్స్ సంస్థ,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌లు మానవ అక్రమ రవాణాపై నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షన కమిషన్ చైర్‌పర్సన్ గంటా హైమావతి, స్టేట్ లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ నుంచి అతిధిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి కేశవాచారి కార్యక్రమంలో పాల్గొన్న వారి సందేహాలను తీర్చారు.

# 'పద్మ'అవార్డు గ్రహీతలకు సన్మానం

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,మార్చి,2020:-దేశంలో ప్రతిభకు కొదవలేదని,ప్రపంచవ్యాప్త పోటీని తట్టుకునేలా నైపుణ్యం సాధించేదిశగా యువతను తీర్చిదిద్దాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ సమీపంలో ఉన్న స్వర్ణభారత్ ట్రస్టు ఆధ్వర్యంలో గతనెల 22న 'పద్మ'అవార్డు గ్రహీతలు శ్రీభాష్యం విజయసారధి,చింతల వెంకట్‌రెడ్డి, పీవీ సింధుకు ఆయన చేతుల మీదుగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యానాయుడు మాట్లాడుతూ మన దేశానికి యువశక్తి ప్రధాన బలమని, యువతలోని ప్రతిభకు పదును పెట్టి,వారికి సరైన నైపుణ్యం అందించాలని కోరారు. దేశ సమగ్ర,సుస్థిరాభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నానికి కార్పొరేట్ రంగం,స్వచ్ఛంద సంస్థలు తోడుగా నిలిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టించవచ్చున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించేందుకు ప్రధానంగా కార్పొరేట్ రంగం బాధ్యత తీసుకోవాలని చెప్పారు. అంతుకుముందు యశోధ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ కె. శ్రీనివాస్,హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు సీహెచ్.కృష్ణప్రసాద్, యశోద ఆస్పత్రి చైర్మన్ జీఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా వైరస్ సోకకుండా జాగ్రత్తలు పాటించండి..



హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:- ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న వైరస్ మహమ్మారి ఇండియా దేశంలో కూడా ప్రవేశించినట్లు వార్త ఛానళ్ళు తెలియజేస్తున్న తరుణంలో ప్రతీ ఒక్కరూ ఈ వ్యాధి బారిన పడకుండా తగు మాత్రపు చర్యలు తీసుకుంటే మన ప్రాణాలను కాపాడుకోవచ్చు. నిజానికి ఈ వైరస్ 26 నుంచి 27 డిగ్రీలు కలిగిన వేడిలో చనిపోతుంది. దీనికున్న బరువును బట్టి నేలను చేరుతుంది. ఇది గాలి ద్వారా వ్యాపించదు. ఇది మన దేశ ఉష్ణోగ్రత వేడిని బట్టి వ్యాప్తి చెందడం కష్టమైనప్పటికి తగు మాత్రపు చర్యలు కచ్చితంగా తీసుకొవాలి. ఎందుకంటే కరోనా వైరస్ కణాలు చాలా పెద్దవి సుమారు 400-500 మైక్రో సైజులో కలిగి ఉంటాయి.ఈ వైరస్ బట్టలపై మీద 9 గంటలపాటు ఉంటుంది.చేతులపై 10 నిమిషాలు, ఏదైనా లోహపు ఉపరితలంపై 12 గంటలు ఉంటుంది. కాబట్టి ప్రతీ ఒక్కరూ చేతులు సబ్బుతో ఎప్పుడూ శుభ్రం చేసుకుంటుండాలి,లేకపోతే స్పిరిట్‌తో తుడుచుకుంటూ ఉండాలి. బట్టలు ఏ రోజుకారోజు ఉతుకుకోవాలి. ఐస్ క్రీములు, చల్లని పానీయాలు ఎట్టి పరిస్థితులలో తీసుకోకూడదు. జనసందోహం ఎక్కువగా ఉన్న చోట్లకు వెళ్ళకుండా ఉంటే మంచిది. గోరువెచ్చని నీటిలో ఉప్పు,చిటికెడు పసుపువేసి పుక్కిలించడం ద్వారా జలుబు, టాన్సిల్స్ క్రిములను నిర్మూలించడానికి తద్వారా ఊపిరితిత్తుల్లోకి ఈ వైరస్ బ్యాక్టీరియా చేరకుండా నివారించవచ్చు. దీనిని పూర్తిగా అరికట్టాలంటే ఒకేఒక్క మార్గం ముక్కుకి కర్చిపో, లేక మాస్క్ ఖచ్చితంగా వాడితే సరిపోతుంది. క్రొత్త వ్యక్తులతో మాట్లాడేటప్పుడు,కార్లో ప్రయాణించినప్పుడు, బస్‌ల్లో ప్రయాణించినప్పుడు,మాస్క్ ఖచ్చితంగా వాడాలి. క్రొత్త వ్యక్తులు ఇంట్లోకి వచ్చినప్పుడు ఎ.సి.ని ఆపివేయ్యండి.

# ప్రతీ ఒక్కరికి హక్కులపై అవగాహన కల్పించాలి :జిల్లా జడ్జి శ్రీహరి

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:- ప్రతీ ఒక్కరికీ హక్కులపై అవగాహన కల్పించాలని జిల్లా జడ్జి శ్రీహరి అన్నారు. కాకినాడలో ఫిబ్రవరి 29వ తేదీన కాస్మపాలిటన్ క్లబ్‌లో జరిగిన హ్యూమన్ రైట్స్ ఎడ్యుకేషన్ సెమినార్‌లో తూ॥గో॥జిల్లా జడ్జి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఎడ్యుకేషన్ సెమినార్‌లు రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రతీ శనివారం మేము మావంతు కృషిచేస్తామన్నారు. హక్కులపై అవగాహన కల్పించడానికి ఇలాంటి సంస్థలు ముందుకు రావాడం ఎంతో ఆనందించతగిన విషయమని వీటిద్వారా గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయి వారికి హక్కులపై అవగాహన కల్పించడం వీలౌతుందని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా సంస్థలో పనిచేయుచున్న వివిధ జిల్లాలకు చెందిన సంస్థ ఛైర్మన్లు,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఛైర్మన్ తాళ్ళూరి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈ సంస్థ తమ సేవలను అందిస్తుందని, ఈ సంస్థ ప్రతీ ఒక్కరి హక్కులను కాపాడుతూ, ప్రతి ఒక్కరూ తమ హక్కులను ఏవిధంగా పొందుకోవాలో తెలియజేస్తుందని చెప్పారు. ప్రతి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. పూర్తి స్థాయిలో స్కూల్ పిల్లల నుండి హ్యూమన్ రైట్స్‌పై అవగాహన కల్పించే విధంగా హ్యూమన్ రైట్స్ సర్టిఫికేట్ కోర్సు వచ్చే నెలలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా వ్యవహరించిన సంస్థ సౌత్ఇండియా ఛైర్మన్ బి.శ్రీకృష్ణ మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్‌పై ఎవరికి సరియైన అవగాహన లేదని, రాజ్యాంగం మనకు అనేక హక్కులను కల్పించిందని దానిని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని వాటితో పాటు సంస్థలో ఉన్న ప్రతీ ఒక్కరూ మానవత్వ విలువలను కాపాడాలని అన్నారు. మన రాష్ట్రంలో త్వరలో సంస్థ ద్వారా విశాఖపట్నం,రాజమండ్రి,విజయవాడలో మూడు చోట్ల బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రక్తం సరియైన సమయానికి అందక అనేకమంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని వాటిని అరికట్టడానికి తమ సంస్థ తన వంతు సహాయం రాష్ట్ర ప్రజలకు అందిస్తుందని ఆయన తెలిపారు. తెలంగాణ ఉమెన్ సెల్ స్టేట్ ఛైర్‌పర్సన్ మాలతి లత మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులలో స్వేచ్ఛగా జీవించే హక్కు, మత స్వాతంత్రపు హక్కు,మాట్లాడే హక్కు ప్రతీ పౌరుడు కలిగి ఉన్నాడని ప్రతీ ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగిఉంటే దానిని ఎలా సాధించుకోవాలో అర్ధమౌతుందని అన్నారు. నేషనల్ వైస్ ఛైర్మన్ బి.నాయక్ మాట్లాడుతూ త్వరలో హ్యూమన్ రైట్స్‌పై రెండురోజులు అవగాహన కార్యక్రమాలు విజయవాడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని హక్కులు అంటే ఏమిటి..? రాజ్యాంగం మనకు ఏమి కల్పించింది. వాటిని ఎలా ఉపయోగించుకోవాలి? వాటి వివరాలు తెలుసుకోవాడానికి ప్రతి ఒక్కరూ నేర్చుకోవడానికి ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రిక ఛీఫ్ ఎడిటర్ మాట్లాడుతూ ఈ సంస్థ ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని వాటిని పత్రిక ద్వారా తెలియజేస్తున్నామని, పత్రికల కంటే ప్రతి ఒక్కరూ గ్రామ స్థాయిలో ఉన్నవారికి హక్కులపై అవగాహన కల్పిస్తూ సంస్థలో సభ్యులుగా చేర్పించి వారి ద్వారా హ్యూమన్‌రైట్స్‌పై శిక్షణ తరగతులు ఏర్పాటుచేసి హక్కులను ప్రతీ ఒక్కరూ పొందుకొనేలా కృషిచేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జాయింట్ డైరెక్టర్ (ఉమెన్‌సెల్) పద్మవతి,సైకాలజిస్ట్ నాగిరెడ్డి,ఏ.పి. స్టేట్ ఎడ్మినిస్ట్రేటివ్ ఛైర్మన్ వై.వి.జగన్నాధరావు,ఏ.పిస్టేట్ ఛైర్మన్ సుబ్బారావు,ఏ.పి. స్టేట్ డైరెక్టర్ సుబ్బారావు, వైస్ ఛైర్మన్ మారే సుకుమార్, హ్యూమన్ రిసోర్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ సెల్ వర్కింగ్ కమిటీ ఛైర్మన్ పి.ఎం.చంద్రబాబు,కల్చరల్ అండ్ హెరిటేజ్ నేషనల్ డైరెక్టర్ గంగాధర్, ప్రకాశం జిల్లా ఛైర్మన్ పులి శ్రీనివాస్, మరియు ఆంధ్ర,తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి పథంలో వడిశలేరు గ్రామ**
**పంచాయతీ రంగంపేట మండలం**
**తూర్పుగోదావరి జిల్లా**
**శ్రీ.బి.వి.ఎన్.ఆచార్యులు**
**పంచాయితీ సెక్రటరీ.**
**వడిశిలేరు,రంగంపేట మండలం**
**ఫోన్:9493161086.**

**శ్రీ స్వరాజ్ ఖాదీ బండార్**
**మరియు**
**హేండ్‌లూమ్ సారీస్**
**అడ్రస్ : 4వ గేట్ మెయిన్ రోడ్డు, రాజమండ్రి.**
**జొన్నాదునల జగన్మోహన్‌రావు**
**ఫోన్ : 9490162729.**

# తెలంగాణ కళాశాలల్లో 'ఫైర్‌సేఫ్టీ' తప్పనిసరి



హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,మార్చి,2020:–అగ్నిమాపకశాఖ నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) లేనిదే వచ్చే విద్యా ఏడాది నుంచి ఏ భవనంలోనైనా జూనియర్ ,డిగ్రీ కళాశాలలు నిర్వహించేందుకు అనుమితినిచ్చేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విషయంలో కోర్టు ఉత్తర్వులను అమలుచేసేందుకు సహకరించాలని, ఫైర్ అనుమతి లేకుండా కళాశాలల నిర్వహణకు అనుమతించబోమని తెలంగాణ విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్రా రామచంద్రన్ తేల్చిచెప్పారు. హైకోర్టు ఉత్తర్వుల అమలు నేపథ్యంలో గతనెల 22న రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ కళాశాల యాజమాన్యాలు, వాటి అసోసియేషన్లతో ఎస్‌సీఈఆర్‌టీ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొన్ని కళాశాలల అగ్నిమాపక అనుమతి లేకుండానే నిర్వహిస్తున్నారంటూ హైకోర్టులో దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కోర్టు ఇచ్చిన తీర్పుపై చర్చించారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యాల తరపు ప్రతినిధి మాట్లాడుతూ కొన్ని కళాశాలలకు ఫైర్ ఎన్‌వోసీ లేదని,వచ్చే ఏడాదిలో కళాశాలను వేరే ప్రాంగణంలోకి మార్చేందుకుగాను ప్రస్తుతానికి అఫిడవిట్‌లను దాఖలు చేస్తున్నామని చెప్పారు. ఈ వాదనను తోసిపుచ్చిన ప్రభుత్వం ప్రతియేటా ఇదే సాకు చెప్పి తప్పించుకుంటున్నారని, ఈనెల 25లోపు సదరు కళాశాలకు అఫిలియేషన్ ఇచ్చేందుకు ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి అని, ఈ విషయంపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు కూడా ఉన్నాయని ఇంటర్‌బోర్డు కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్ స్పష్టం చేశారు. ఇందుకు స్పందించిన యాజమాన్యాల ప్రతినిధి ఇంటర్‌బోర్డు ఆదేశాలను పాటిస్తామని,అయితే వార్షిక పరీక్షలు త్వరలోనే ప్రారంభం కానున్నందున హైకోర్టు ఉత్తర్వుల అమలుకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కళాశాల విద్య కార్యదర్శి నవీన్‌మిట్టల్ కూడా పాల్గొన్నారు. అగ్నిమాపక అనుమతుల్లేని కాలేజీలకు ఇంటర్‌బోర్డు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో మూడ్రోజుల్లో వివరణ ఇవ్వాలని,యాజమాన్యాలు స్పందించకపోతే కళాశాలను మూసివేస్తామని ఇంటర్‌బోర్డు కార్యదర్శి జలీల్ స్పష్టం చేశారు. ఈనెల 25లోపు దీనిపై హైకోర్టు నివేదిక ఇస్తామని ఆయన వెల్లడించారు.


# రక్షణ కోసం పోరాట శిక్షణ

హ్యూమన్ రైట్స్,విజయవాడ,మార్చి,2020 :– ప్రస్తుత పరిస్థితులలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు మహిళల రక్షణకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాయి. ఎన్ని చేసిన,ఎంత చేసిన మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టే దిశగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ మహిళలకు కరాటేలో శిక్షణ తరగతులు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. దీనికోసం కరాటేలో బ్లాక్ బెల్ట్ కలిగిన మహిళ ట్రైనర్స్ ద్వారా అసక్తి కలిగిన యువతులకు శిక్షణా తరగతులు వేసవి శెలవులలో ఇచ్చుటకు సంస్థ కృషిచేస్తుంది. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ తెలంగాణ స్టేట్ విమెన్ అండ్ ఛైల్డ్ ప్రొటెక్షన్ సెల్ ఛైర్మన్ ఎస్.జె.ఎస్.ఎన్.కిషోర్ మరియు నేషనల్ జాయింట్ డైరెక్టర్ (విమెన్‌సెల్)శ్రీమతి పద్మవతి,నేషనల్ డైరెక్టర్ (విమెన్‌సెల్) మాలతి లత,స్టేట్ డైరెక్టర్ (విమెన్‌సెల్)శ్రీమతి విజయ,కల్చరల్ అండ్ హెరిటేజ్ సెల్ వైస్.ఛైర్మన్ జాన్, ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహించనైయున్నారు. ఈ అవకాశం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆడది అబల కాదు ఆది పరాశక్తిగా సమాజంలో తన మనుగడను ధైర్యంగా, ఆదర్శవంతగా కొనసాగింపచేయడం సంస్థ ముఖ్య ఉద్దేశ్యంగా సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

# గ్రామ న్యాయాలయయల ఏర్పాటుకు చర్యలు :మనోహార్‌రెడ్డి

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020 :– ఆంధ్ర రాష్ట్రంలో 42 గ్రామ న్యాయాలయాలు ఏర్పాటు చేసేందుకు న్యాయశాఖ చర్యలు తీసుకుంది. ఈ మేరకు న్యాయశాఖ ప్రభుత్వ సెక్రటరీ జి.మనోహార్‌రెడ్డి గత నెల 27బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పౌరులకు ఇంటి ముంగిటే న్యాయం అందించేలా గ్రామ న్యాయాలయాలు ఏర్పాటు చేయాలని భావించి పార్లమెంట్ 2008లో చట్టం తీసుకువచ్చింది. జిల్లాకు ఒక గ్రామ న్యాయాలయం కేటాయిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దీనిని జిల్లా కేంద్రం కాకినాడలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వ సెక్రటరీ జి.మనోహార్‌రెడ్డి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కోర్టుకు ఒక జూనియర్ సివిల్ జడ్జితోపాటు,ఉద్యోగులను నియమించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 30బస్కీలు తీస్తే ప్లాట్‌ఫారం టికెట్ ఫ్రీ



హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020 :-'ఫిట్ ఇండియా'కు ప్రచారం కల్పించేందుకు భారత రైల్వే ఓ సరికొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. ఢిల్లీలోని ఆనంద్ విహార్ రైల్వే స్టేషన్‌లో 30 బస్కీలు తీస్తే ఉచితంగా ప్లాట్‌ఫారం టికెట్ లభించనుంది. ఈ తరహా పథకాన్ని రైల్వే శాఖ అమలు చేయడం ఇదే మొదటిసారి. ఆనంద్ విహార్ రైల్వేస్టేషన్‌లో 'స్క్వాట్ మెషిన్'ను అధికారులు ఏర్పాటుచేవారు. దాని ముందు 30 బస్కీలు తీస్తే చాలు ప్లాట్‌ఫారం టికెట్ జనరేట్ అయి ఉచితంగా లభిస్తుంది. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రైల్వే స్టేషన్‌లో'దవాదోస్త్' జనరిక్ మెడికల్ షాప్‌ను కూడా రైల్వే ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రయాణికులకు నాణ్యమైన మందులను సరసమైన ధరలకే అందిస్తామని రైల్వే తెలిపింది. జెనరిక్ ఔషధాలను ప్రోత్సహిస్తున్న 'దవాదోస్త్'కు ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తోంది. ప్రస్తుతం రాజస్తాన్, ఢిల్లీలో 10 దవాదోస్త్ దుకాణాలున్నాయి. ఈ ఏడాది 100 దుకాణాలు. వచ్చే నాలుగేళ్ళలో 1,000 దుకాణాల ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు రైల్వే ఓ ప్రకటనలో పేర్కొంది.

# భారత శాస్త్రవేత్త బయోపిక్

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,మార్చి,2020 :- దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ జీవితం ఆధారంగా రెండు సినిమాలకు సంబంధించిన ప్రకటనలు ఇప్పటికే వచ్చాయి. నిర్మాత అనిల్ సుంకరతో కలసి,అభిషేక్ ఆర్ట్స్ బ్యానర్ అధినేత అభిషేక్ అగర్వాల్ ఈ సినిమాను నిర్మిస్తున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత జగదీష్ దానేటి,జానీ మార్టిన్ దర్శకత్వంలో ఇండో - హాలీవుడ్ చిత్రంగా కలామ్ బయోపిక్ తీస్తున్నట్లు ప్రకటించారు. కలామ్‌గా ఆలీ నడిస్తున్నారు. తాజాగా బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి కలామ్ జీవితంపై సినిమా తీస్తున్నట్లు ప్రకటించారు. మరోవైపు కలామ్‌పై సినిమా తీసే రైట్స్ మా దగ్గరే ఉన్నాయి. మరెవ్వరూ సినిమా తీయడానకి వీల్లేదు అని అభిషేక్ ఆర్ట్స్ సంస్థ పేర్కొంది. దాంతో అసక్తి ఏర్పడింది. ఇప్పుడు వేచి చూడాలి ఎవరికి రైట్స్ ఉన్నాయి...? ఎవరు తీస్తారు...? ఎప్పుడు ప్రారంభిస్తారు..?ఎప్పుడు రిలీజ్ చేస్తారు..? అంతవరకు అందరం వేచి చూద్దాం.త్వరగా రావాలని ఆశిద్దాం.

# టీడీడీ కి ఎర్త్ నెట్‌వర్క్ ప్రశంస


హ్యూమన్ రైట్స్,తిరుపతి,మార్చి,2020 :- ప్లాస్టిక్‌ను నిరోధించడానికి టీటీడీ చేపడుతున్న విధానాలను ఢిల్లీకి చెందిన స్వచ్ఛంధ సంస్థ నేషనల్ ఎర్త్ నెట్‌వర్క్ ప్రశంసించింది. ఆ సంస్థ దక్షిణ భారత ప్రాంతీయ సమన్వయకర్త జి.అక్షయ్,ఏపీ టీమ్ సభ్యులు రిఖీ భరత్‌చంద్‌లు మంగళవారం తాడేపల్లిలో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని కలిసి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ..పర్యావరణ హితం కోసం త్వరలో తిరుమలలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెడుతున్నామని,ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల స్థానంలో ప్రత్యామ్నాయాలను సమకూరుస్తామని వారికి వివరించారు.

## ట్రంప్ విందులో ప్రత్యేకతలు

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020 :- ట్రంప్,మోదీ మధ్య చర్యల అనంతరం హైదరాబాద్ హౌస్‌లో లంచ్ ఏర్పాటుచేశారు. మోదీ పక్కాశాఖహారి కావడంతో రెండు రకాల మెనూలు సిద్ధం చేశారు. ఈ లంచ్‌కి ఫస్ట్ లేడీ మెలానియా, ట్రంప్ కుమార్తె ఇవాంకా, అల్లుడు జేర్డ్ కుష్నర్‌లు హాజరయ్యారు. సారంగి,సంతూర్ జుగల్‌బందీ చేస్తూ హాయి గొలిపే సంగీతం, గాంధీజీకి అత్యంత ఇష్టమైన వైష్ణవ భజనలు వస్తూ ఉంటే ఈ లంచ్ కార్యక్రమం జరిగింది. భజనలు, ఘజల్స్,పాశ్చాత్య సంగీత,హిందీ సినిమా పాటల్ని ప్లే చేశారు. అణువణువున దేశభక్తి ఉప్పొంగే మిలేసుర్ మేరా తుమ్హారా పాట కూడా వినిపించారు. హిందీ ఆపాత మధురాలైన మేరే గీత్ అమర్ కర్ దో, పీయూ తోసే నైనా లగేరే,సత్యం శివం,సుందరం వంటివి గీతాలు ప్లే అవుతూ ఉంటే, అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో భోజనాలు చేశారు. పైనాపిల్,మస్టర్డ్ సీడ్స్‌తో తయారు చేసిన అనాస్ సన్నావ్,పనసపండుతో తయారు చేసిన సూప్, రకరకాల రోటీలు ,నాన్‌లు, ఖర్జురం,హల్వా,అంజీర్ ఐస్‌క్రీమ్,చోటీ స్వీట్స్ వంటివి వెజ్ మెనూలో ఉన్నాయి. ఇక నాన్‌వెజ్ వంటకాల్లో కశ్మీర్ కుంకుం పువ్వు వేసిన రిచ్ గ్రేవీతో తయారు చేసిన కోడికూర, చికెన్ పఫ్‌లు,మసాలా తక్కువగా వేసిన మటన్ కర్రీ,పింక్ సాల్మన్ స్వీట్ బాసిల్ చట్నీ వడ్డించారు.

# తాజ్‌మహాల్ మహా అద్భుతం

## తాజ్ అందాలను పరిచయం చేసిన గైడ్ నితిన్ కుమార్ ముచ్చట్లు



హ్యూమన్ రైట్స్,ఆగ్రా,మార్చి,2020 :- దవళ కాంతుల్లో మెరిసిపోయే ప్రేమ సౌధం తాజ్‌మహాల్‌ని చూసీ చూడగానే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆశ్చర్యచకితులయ్యారు. కాసేపటి తర్వాత తేరుకున్న ఆయన నోటి వెంట మహా అద్భుతం అనే మాట వెలువడింది. గతనెల 24 సోమవారం ట్రంప్ దంపతులు తాజ్‌మహాల్ అందాలను వీక్షించిన విషయం తెలిసిందే మొఘల్ చక్రవర్తి షాజహాన్ నిర్మించిన చలువరాతి ప్రేమ మందిరం తాజ్ చరిత్ర. గొప్పదనం గురించి ట్రంప్ దంపతుకు నితిన్ కుమార్ అనే స్థానిక గైడ్ వివరించారు. తాజ్‌మహాల్ నిర్మాణం వెనుక శ్రామికులు పడిన కష్టం,ముంతాజ్‌పై షాజహాన్‌కు ఉన్న ప్రేమ,ఔరంగజేబు తన తండ్రి షాజహాన్‌ను ఎలా బందీచేశాడో అన్నీ వివరంగా చెప్పాను. షాజహాన్ మరణించిన తర్వాత ముంతాజ్ సమాధి పక్కనే ఆయన సమాధిని ఏర్పాటు చేయడాన్ని వివరించాను. వారిద్దరి ప్రేమ బంధం విన్న ట్రంప్ ఎంతో ఉద్వేగానికి లోనయ్యారు. అని నితిన్ వెల్లడించారు. ఇక కాలుష్య కోరల్లో చిక్కుకున్న తాజ్‌కు మెరుపులు రావడానికి ముల్తానా మిట్టీ (బురదతో జరుపుతున్న ట్రీట్‌మెంట్) గురించి మెలానియా ట్రంప్ చాలా ఆసక్తి చూపించారన్నారు. అమెరికా అధ్యక్షుడికి తాజ్ గురించి వివరించి చెప్పిన నితిన్ రాత్రికి రాత్రి ఆగ్రాలో సెలిబ్రిటీగా మారాడు.

# మత స్వేచ్ఛపై మాట్లాడిన ట్రంప్



హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020:- ప్రధాని మోదీతో చర్చల సందర్భంగా భారత్‌లో మత స్వేచ్ఛ విషయమై సుదీర్ఘంగా చర్చించానని ట్రంప్ తెలిపారు. 'భారత్‌లో మత స్వేచ్ఛపై చర్చించాం. భారత్‌లో ప్రజలందరికీ మత స్వేచ్ఛ ఉండాలనే మోదీ కోరుకుంటున్నారు. ముస్లింలతో కలిసి పనిచేస్తున్నామని మోదీ నాకు చెప్పారు. గతంలోనూ పౌరులకు మతస్వేచ్ఛను అందించేందుకు భారత్ కృషిచేసింది అని ట్రంప్ వ్యాఖ్యానించారు. మోదీ అద్భుతమైన నేత అని, భారత్ గొప్ప దేశమని పేర్కొన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే పౌరులకు మతస్వేచ్ఛ అందించేందుకు భారత్ గొప్పగా కృషి చేసిందన్నారు.

# ఉచిత నిర్భంధ విద్యా చట్టం 2009 అమలు చేయాలి

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్,మార్చి,2020:-ఉచిత నిర్భంధ విద్యా చట్టం-2009 అమలు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఆ చట్టంలోని సెక్షన్12(1)సీ ప్రకారం14 ఏళ్ల లోపు విద్యార్థులకు ఉచిత నిర్భంధ విద్య అందించాలని పేర్కొన్నారు. న్యాయవాది తాండవ యోగేష్ దాఖలు చేసిన ఈ పిల్‌లో కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌లను ప్రతివాదులుగా చేశారు. ఉచిత నిర్భంధ విద్యా చట్టం-2009 చట్టం ప్రకారం ప్రైవేటు విద్యా సంస్థల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులకు 25శాతం సీట్లను కేటాయించాల్సి ఉందని అయితే ఆ చట్టాన్ని ప్రైవేట్ విద్యాసంస్థల్లో అమలుచేయడం లేదని తెలిపారు. విద్యాహక్కు చట్టం అమలుతో రాజ్యాంగంలోని14,21,21(ఏ) అధికరణలను అమలు చేసినట్టు అవుతుందన్నారు.

# ఆన్‌లైన్ డేటింగ్‌కు సానుకూలం




హ్యూమన్ రైట్స్,సికింద్రాబాద్,మార్చి,2020:-స్మార్ట్‌ఫోన్లు వచ్చాక ప్రపంచం అరచేతిలో ఇమిడిపోయిందంటే అతిశయోక్తి కాదు. చౌకగా డేటా లభిస్తుండటం,విస్తృత స్థాయిలో కంటెంట్ అందుబాటులో ఉండటం తదితర అంశాలతో నెట్టింట కాపురాలు చాలా ఎక్కువయ్యాయి కూడా. అయితే ఇది దేశం మొత్తమ్మీద ఒకేలా లేదు. మెట్రో నగరాల్లో ఒకరకంగా ఉంటే ..టైర్-1,టైర్-2 నగరాల్లో ఇంకో రకంగా ఉంది. ఆన్‌లైన్ డేటింగ్ విషయంలో అటు పురుషులు, ఇటు మహిళలు సానుకూలంగా ఉండటం ఆసక్తికరమైన అంశం. సర్వేలో పాల్గొన్న ప్రతి పదిమందిలో నలుగురు ఆన్‌లైన్ డేటింగ్‌ను సీరియస్ రిలేషన్‌షిప్స్ కోసం వాడుతుండగా మెట్రో నగరాల్లో ఈ సంఖ్య 55శాతంగా, టైర్-1 నగరాల్లో 68శాతం, టైర్-2 నగరాల్లో 21శాతంగా ఉండటం గమన్హాం. 1995 తరువాత పుట్టిన నవతరం యువత ఆన్‌లైన్ డేటింగ్‌ను క్యాజువల్ డేటింగ్ కోసం వాడుకుంటున్నట్లు ఈ సర్వే ద్వారా తెలిసింది. స్మార్ట్‌ఫోన్‌తో సౌకర్యాలు ఎన్ని ఉన్నప్పటికీ వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని నార్టన్ లైఫ్‌లాక్ ఇండియా డైరెక్టర్ రితేష్ చోప్రా హెచ్చరించారు.

# ఆన్‌లైన్‌లో మీ కెటగిరి ఏదీ...?

హ్యూమన్ రైట్స్,విశాఖపట్నం,మార్చి,2020:-(1). 1965-1979 పుట్టిన వారిని జెన్-ఎక్స్ అని అంటారు.(2). 1980-1994 పుట్టిన వారిని మిలినియల్స్ అంటారు.(3) 1995-2015 వరకు పుట్టిన వారిని జెన్ - జెడ్ అంటారు.ఇవి ఏమిటి అని అనుకుంటున్నారా...? ఒక్కసారి చదవండి.

**జెన్ - ఎక్స్ అంటే :-** 1965-1979 మధ్య జన్మించినవారు. అంటే ప్రస్తుతం 40-54 ఏళ్ల వయసు ఉన్నవారు వార్తా పత్రికలు, మ్యాగజైన్లు చదవడం,టీవీల్లో వార్తలు చూడటం ఈ తరం వారికి ఉన్న అలవాట్లు డిజిటల్ టెక్నాలజీలకూ సై అనే తరమిది. వారానికి కనీసం 7 గంటలపాటైనా వీరు ఫేస్‌బుక్ ప్రపంచంలో గడుపుతారని అంచనా. **మిలినియల్స్** అంటే :-1980-1994 మధ్య జన్మించిన వారు 'జెన్-వై' తరం యువత. వీరిలో 95శాతం మంది టీవీ చూసేవారే అయినా నెట్‌ఫ్లిక్స్ లాంటి ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌పై కూడా మక్కువ ఎక్కువ కనీసం 32శాతం మంది కంప్యూటర్ వాడుతుంటారు. ఒకటి కంటే ఎక్కువ సోషల్ మీడియా ఖాతాలుంటాయి. **40 అంటే :-** 1995-2015 మధ్య జన్మించిన వారు పదేళ్ల వయసులోనే మొబైల్‌ఫోన్ పట్టుకున్న తరం ఇది. రోజులో కనీసం మూడు గంటలపాటు స్మార్ట్‌ఫోన్లను వాడుతుంటారు. తల్లిదండ్రులతో కలిసి ల్యాప్‌టాప్‌లు,ట్యాబ్లెట్లపై వీడియో గేమ్‌లు ఆడే తరం కూడా ఇదే.

**ఆన్‌లైన్ డేటింగ్‌పై ఎవరి మాట వారిదే మరీ మీది...?**

నాకు సరిపోదనే వాళ్ళు **జెన్ - ఎ** 52శాతం **మిలినియల్స్** 40శాతం **జెన్ - జెడ్ 54 శాతం**

ఆన్‌లైన్‌లో అపరిచితులతో మాట్లాడటం రిస్క్ అనుకునేవాళ్ళు **జెన్ - ఎ** 34శాతం **మిలినియల్స్** 32శాతం **జెన్ - జెడ్ 29శాతం**

రిలేషన్‌షిప్‌లో ఉన్నామనే వాళ్ళు **జెన్ - ఎ** 30శాతం **మిలినియల్స్** 40శాతం **జెన్ - జెడ్ 25 శాతం**

వ్యక్తిగత సమాచారం నష్టపోతామనే వాళ్ళు **జెన్ - ఎ** 27శాతం **మిలినియల్స్** 21శాతం **జెన్ - జెడ్ 24 శాతం**

ఆన్‌లైన్ డేటింగ్‌పై చాలా చెడు సమాచారం విన్నమనే వాళ్ళు **జెన్ - ఎ** 28శాతం **మిలినియల్స్** 29శాతం **జెన్ - జెడ్ 25 శాతం**

ఆన్‌లైన్ డేటింగ్‌కు దూరంగా ఉండటంలో స్నేహితుల ప్రభావం ఎక్కువనే వాళ్ళు **జెన్ - ఎ** 12శాతం **మిలినియల్స్** 6శాతం **జెన్ - జెడ్ 7 శాతం**


లలిత ఐ.వి.ఆర్ ఎన్‌టైర్‌ప్రైజస్

ఇమ్మిడిశెట్టి వెంకన్న అండ్ సన్స్

అడ్రస్ : మెయిన్ రోడ్డు,

రాజానగరం

ఫోన్ : 9866998908

అభివృద్ధి గ్రామ పంచాయితీ

రాజానగరం మండలం

మేక ప్రసాద్ బాబు

పంచాయతీ సెక్రటరీ

అడ్రస్ : గ్రామ పంచాయితీ,

రాజానగరం

ఫోన్ : 9951999964

# మతపరమైన వివక్ష హానికరం : జస్టిస్ ఆలం

హ్యూమన్ రైట్స్,ఒంగోలు,మార్చి,2020:-మతపరమైన వివక్ష హానికరమని,చట్టాలను వ్యతిరేకించేవారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని ఐఏఎల్ జాతీయ సదస్సులో సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆలం అన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ),ఎన్ఆర్సీ వంటివి ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అఫ్తాబ్ ఆలం అన్నారు. పౌరసత్వ చట్టంతో దేశాన్ని చీల్చడం జరుగుతుందని తెలిపారు. మతపరమైన వివక్ష ప్రజాస్వామ్యానికి హానికరమని చెప్పారు. కక్ష సాధింపు చర్యలకు ఆ చట్టాలు ఆయుధాలు కాకూడదన్నారు. ఈ చట్టాలను వ్యతిరేకించే వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం తగదని తెలిపారు. నిరసన అన్న పదం ప్రస్తుతం ఓ ఆమోదయోగ్యంకాని పదంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ పౌరులుగా జీవిస్తూ ప్రతి వ్యక్తి తాను ఈ దేశ పౌరుడినని నిరూపించుకోవాలనడం దౌర్భాగ్యమన్నారు. గతనెల 22శనివారం ఉదయం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) 10వ జాతీయ మహాసభలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి జస్టిస్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్యానికి న్యాయస్థానాలు ఆయువుపట్టు అని,అలాంటి న్యాయస్థానాల మనుగడకు ప్రజల విశ్వాసమే ఆధారమన్నారు. న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకం సడలకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకు వెంకట శేషసాయి ప్రసంగిస్తూ రాజ్యాంగ హక్కులు పరిరక్షిస్తూ ప్రజాస్వామ్యాన్ని బతికించే విషయంలో న్యాయవాదులు ప్రధాన భూమిక పోషించాలని కోరారు. న్యాయవ్యవస్థ విశిష్ట సేవలు అందించిన న్యాయకోవిదులు వీకే కృష్ణయ్యర్, పద్మనాభరెడ్డి వంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఐఏఎల్ స్థాపించారని, వారి ఆదర్శాలతో న్యాయవాదులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జాతీయ అధ్యక్షుడు రాజేందర్ సింగ్ చీమా,తెలంగాణ ఐఏఎల్ కార్యదర్శి బి.ప్రభాకర్, కేంద్ర సమాచార మాజీ కమీషనర్ ప్రొఫెసర్ మాడభూషిశ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మన దేశ న్యాయవ్యవస్థకు 2వేల ఏళ్ల చరిత్ర : సుప్రీం సీజేఐ

హ్యూమన్ రైట్స్,మార్చి,2020:-సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ ఎస్ఏ బాబ్డే మాట్లాడుతూ 'మొఘల్,డచ్,పోర్చుగీస్,ఇంగ్లీషు ,సంస్కృతుల సమ్మేళనమే భారత్ అని పేర్కొన్నారు.దేశంలో సాధారణ న్యాయవ్యవస్థ 2వేల ఏళ్లపాటు పరిణామం చెందుతూ వచ్చింది. ఏళ్ల క్రితమే వ్యవస్థీకృతమైన చట్టాలు,న్యాయవ్యవస్థ ఉండేవి. న్యాయాధికారుల సమక్షంలో బహిరంగంగానే విచారణ జరిగేది'అని తెలిపారు. అప్పట్లోని పరిస్థితులను సీజేఐ ప్రస్తావిస్తూ ఒక వ్యక్తి దోషిత్వం నిరూపించేందుకు ఎలాంటి ఆధారాలు లేని సందర్భాల్లో 'కోడి కాలేయం' పరీక్ష ద్వారా నిర్ధారించేవారు. తీర్పునిచ్చే గ్రామపెద్ద కోడి కాలేయాన్ని బయటకు తీసి,పరీక్షించేవాడు. దానిని బట్టి అప్పటికప్పుడు దోషి ఎవరనేది ధ్రువీకరించే సంప్రదాయం ఈశాన్యరాష్ట్రాల్లోని గ్రామల్లో ఉండేది. అలాగే,ఎవరైనా వ్యక్తి పదవీ ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు పులి దంతాన్ని పట్టుకునే రివాజు ఉండేది. ఇలాంటివి మన సంప్రదాయల్లో భిన్నత్వానికి ఉదాహరణలు'అని తెలిపారు. 'పెరుగుతున్న సాంకేతికత ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చేసింది. ఫలితంగా నిర్ణయాల ప్రభావం సంబంధిత న్యాయస్థానం పరిధికి వెలుపలా ఉంటోంది' అని పేర్కొన్నారు.

# జనాకర్షక నిర్ణయాలతో రాజ్యాంగ హక్కులు ప్రభావితం : జస్టిస్ ఎన్.వి.రమణ


హ్యూమన్ రైట్స్,మార్చి,2020:-జనాకర్షక నిర్ణయాలు రాజ్యాంగ హక్కులను ప్రభావితం చేస్తాయని,న్యాయస్థానాలు ఈ సందర్భంలో సముచిత నిర్ణయం తీసుకుంటూ రాజ్యాంగ విలువల కాపాడాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ పేర్కొన్నారు.ఈ భూమిపై శాంతి ఉండాలంటే మన జాతి,మన తెగ,మన తరగతి,మనదేశం వంటి వాటిపై మన విధేయతను అధిగమించాలని, ప్రపంచ దృక్పథాన్ని కలిగి ఉండాలని మార్టిన్ లూథర్‌కింగ్ చెప్పిన సూక్తిని జస్టిస్ రమణ ఉటంకించారు. మహిళలు ప్రపంచ జనాభాలో సగం ఉన్నారు. మొత్తం ప్రపంచ పనిగంటల్లో మూడింట రెండో వంతు వారిదే. ప్రపంచ ఆదాయంలో పదోవంతు పొందుతారు. కానీ ప్రపంచ సంపదలో0.01శాతం కంటే తక్కువ సంపదను వారు కలిగి ఉన్నారు. చాలా దేశాలు తమ రాజ్యాంగం ద్వారా గానీ, మరో విధానంలో గానీ లింగ సమానత్వాన్ని,మహిళల గౌరవాన్ని గుర్తించాలి. నిత్యం వివక్షకు గురవుతున్న మహిళల అభ్యున్నతిని, చట్టంలో ఉన్నతమైన ప్రకటనలు చేయడం వల్ల ఉద్ధరించలేమని మనం అందరం గ్రహించాం. లింగ సమానత్వాన్ని కాపాడేందుకు న్యాయ వ్యవస్థకు తగినంత అవకాశాలు ఉన్నాయి. అందువల్ల లింగ సమానత్వం కాపాడడంలో ఎలాంటి రాజీ ఉండరాదని మనం గ్రహించాలి. అని పేర్కొన్నారు. 'పర్యావరణ పరిరక్షణకు మనం తీసుకునే చర్యలు కేవలం ప్రస్తుత తరానికే కాకుండా భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావణాన్ని అందించే గొప్ప పనిగా మనం గ్రహించాలి. అని అన్నారు. అంతర్జాతీయ సంస్థల ద్వారా ఇంటర్నెట్ సేవలు అందుతున్నందున ఈ టెక్నాలజీలో వ్యక్తమవుతున్న జాతీయ,అంతర్జాతీయ ఆందోళనలకు తగిన పరిష్కారం చూపాలని అభిప్రాయపడ్డారు.

# ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత మీడియాదే : రాష్ట్రపతి



హ్యూమన్ రైట్స్,మార్చి,2020:– ‘కొత్తగా వస్తున్న మాధ్యమాలు అనతికాలంలోనే ప్రజలకు చేరువ అవుతున్నాయి. ఈ క్రమంలో నిజాలను జనాలను తెలియజేయాల్సిన బాధ్యత మాధ్యమాలదే. కొన్ని సంవత్సరాలుగా సంప్రదాయ మాధ్యమాలు వాస్తవాలను వెలుగులోకి తేవడంతో విజయవంతం అయ్యాయి. అని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. 22శనివారం బెంగుళూరులోని హిందూ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ది హడిల్ నాలుగవ ఎడిషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. రాష్ట్రపతి మాట్లాడుతూ మాధ్యమరంగంలో వాస్తవాలు తెలియజేయడం స్వేచ్ఛ,స్వాతంత్ర్యం,న్యాయం,మానవీయత అనే ఐదు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఇటీవల కాలంలో కొత్తగా ఎన్ని పత్రికలు వచ్చినా..ఎప్పటి నుంచో ఉన్న వార్తా సంస్థలకు ప్రాధాన్యం తగ్గలేదన్నారు. క్రీడలు, వ్యాపారం,రాజకీయం,సామాజిక రంగాల వార్తలకు ప్రముఖ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోందన్నారు. సోషల్ మీడియా పెరిగిపోతున్నా, పత్రికలకు ప్రాధాన్యం తగ్గలేదన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ కూడా పత్రికా విలేకరిగా పనిచేశారని రాష్ట్రపతి గుర్తు చేశారు. సత్యం,ప్రామాణికమే మాధ్యమాల ప్రధాన ఆయుధం అన్నారు. మాధ్యమాల్లో నిజాయితీ,పాలనకు అధిక ప్రాదాన్యం ఇవ్వాలని సీఎం యడియూరప్ప అన్నారు. పాలనలోని పారదర్శకతను గుర్తించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియా రంగంపై ఉందని చెప్పారు. మంచి పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

# బోల్ట్ కంటే వేగం కంబళ వీరుని పరుగు



హ్యూమన్ రైట్స్,మార్చి,2020:–కంబళ పోటీల్లో ఉసేన్‌బోల్ట్ కంటే వేగంగా పరుగెత్తాడన్న రికార్డు సొంతం చేసుకున్న శ్రీనివాసగౌడ త్వరలో రన్నింగ్ ట్రాక్‌పైకి ఎక్కనున్నాడు. బురదతో నిండిన పొలంలో బర్రెలతో కలిసి పరుగెత్తే కంబళ పోటీల్లో గౌడ వంద మీటర్ల దూరాన్ని కేవలం9.55సెకన్లలో పూర్తి చేసి సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే. ఇటీవల స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా(శాయ్) దక్షిణభరత విభాగం డైరెక్టర్ అజయ్ భేల్, ఇతర అధికారులు కాసరగోడ్ జిల్లాలోని పైవలికేలో శ్రీనివాసతో మాట్లాడి శిక్షణకు ఆయనను ఒప్పించారు. బెంగుళూరులోని శాయ్ కేంద్రంలో శ్రీనివాస్‌కు శిక్షణ నివ్వనున్నారు. ఈ ఏడాది కంబళ పోటీలు ముగిశాక,ఏప్రిల్‌లో శ్రీనివాస శిక్షణ కేంద్రంలో చేరే అవకాశముంది. మూడు బిద్రిలో నిర్మాణ రంగ కార్మికుడిగా పనిచేస్తున్న శ్రీనివాస ఈ ఏడాది కంబళ పోటీల్లో ఏకంగా 39 పతకాలు కైవసం చేసుకోవడం విశేషం.

# ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ)గా బిమల్

హ్యూమన్ రైట్స్,మార్చి,2020:– ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ)గా ప్రస్తుత సమాచార కమిషనర్ (ఐసీ) అయిన బిమల్ జుల్కా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిద్ జుల్కా చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సమాచార కమిషనర్‌గా అమిత పండోవే బాధ్యతలు స్వీకరించారు. ఆమె చేత సీఐసీ జుల్కా ప్రమాణ స్వీకారం చేయించారు. అమిత సమాచార కమిషన్ కావడంతో కేంద్ర సమాచార కమిషన్‌లో మొత్తం కమిషనర్ల సంఖ్య సీఐసీతో కలిపి 7కు చేరుకుంది. మాజీ సీఐసీ సుధీర్ భార్గవ జనవరి11న పదవీ విరమణ చేసినప్పటి నుంచి సీఐసీ పోస్టు ఖాళీగానే ఉంది, సీఐసీ కాకుండా 10 మంది కమిషనర్లు ఉండాల్సిన కేంద్ర సమాచార కమిషన్‌లో కేవలం 6 మందే కమిషనర్లు ఉన్నారు. ప్రస్తుతం అమిత పండోవే నియామకం తర్వాత మరో 4 సమాచార కమిషన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలోని కమిటీ గతంలో సమాచార,ప్రసారశాఖ కార్యదర్శిగా పనిచేసిన జుల్కా పేరును సీఐసీ పదవికి,అమిత పండోవేను సమాచార కమిషనర్ పదవికీ సూచించింది.

# పనిచేస్తున్న సంస్థలకు విదేశీ విరాళాలను అడ్డుకోవద్దు

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,మార్చి,2020:– రాజకీయ లక్ష్యాలేవీ లేని, ప్రజాప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థలను విదేశీ నిధులను స్వీకరించకుండా అడ్డుకోకూడదని సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ఆ సంస్థలు రాజకీయ ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజాసంక్షేమం కోసం ధర్నా,బంద్, రాస్తారోకో తదితర చట్టబద్ధమైన నిరసనల ప్రదర్శనలు నిర్వహించినప్పటికీ వాటిని రాజకీయ పార్టీలుగానో,రాజకీయ సంస్థలుగానో పరిగణించకూడదని పేర్కొంది. అలా పరిగణించి, విదేశాల నుంచి విరాళాలను స్వీకరించే చట్టబద్ధ హక్కును వాటికి దూరం చేయకూడదని తెలిపింది. ఆయా సంస్థలను విదేశీ నిధుల కోసం రాజకీయ పార్టీలు ఉపయోగించుకుంటే మాత్రం..ఫారిన్ కంట్రిబ్యూషన్ (రెగ్యులేషన్)చట్టం(ఎఫ్‌సీఆర్ఏ) నుంచి తప్పించుకోలేరని జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు, జస్టిస్ దీపక్ గుప్తాల ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆయా సంస్థలు విదేశీ నిధులు స్వీకరించే హక్కును అడ్డుకునేముందు ఎఫ్‌సీఆర్ఏ నిబంధనలను కేంద్రం కచ్చితంగా అనుసరించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ చట్టం ప్రకారం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, పార్టీల ఆఫీస్ బేరర్లు విదేశీ నిధులను స్వీకరించకూడదు. రాజకీయ, లేదా రాజకీయ లక్షణాలున్న సంస్థలు విదేశీ నిధులు అందుకోకూడదు అని కోర్టు పేర్కొంది. ఎఫ్‌సీఆర్ఏలోని 5(1),5(4)సెక్షన్ల రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ ఇండియా సోషల్ యాక్షన్ ఫోరం (ఇన్సాఫ్) అనే స్వచ్ఛంధ సంస్థ వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టుపై వివరణ ఇచ్చింది. ఒక సంస్థను రాజకీయ సంస్థగా నిర్ధారించే అపరిమిత అధికారం ఎఫ్‌సీఆర్ఏలోని 5(1),5(4) సెక్షన్ల ద్వారా కేంద్రానికి దఖలు పడుతోందని,తద్వారా ఆ సంస్థలు విదేశీ నిధులను స్వీకరించకుండా కేంద్రం అడ్డుకుంటోందని, ఆ సంస్థ తన పిటిషన్‌లో ఆరోపించింది.

# కొప్పుల విజయ్‌కుమార్ హెచ్.ఆర్.పి.సి.ఐ.సభ్యుడు కాదు

హ్యూమన్ రైట్స్,కర్నూల్,మార్చి,2020:– కొప్పుల విజయ్‌కుమార్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు కాదని సంస్థ లీగల్ సర్వీస్ సెల్ ఎపి స్టేట్ ఛైర్‌పర్సన్ శివ వరలక్ష్మి అన్నారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ కొప్పుల విజయ్‌కుమార్ 2019 డిశంబర్ 30వ తేదీ వరకు మా సంస్థలో రాయలసీమ రీజనల్ ఛైర్మన్‌గా పనిచేస్తూ పలు సేవ కార్యక్రమాలు చేసారని అయితే తను వ్యక్తిగత కారణాల వల్ల సంస్థ నుండి వైదొలుగుతున్నట్లు నేషనల్ కమిటీకి తెలియజేశారని అన్నారు. కాబట్టి మా సంస్థ (హెచ్.ఆర్.పి.సి.ఐ.) కొప్పుల విజయ్‌కుమార్‌ను 2019 డిశంబర్ 31వ తేదీన ఆయనను తొలగిస్తున్నటు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లీగల్ కమిటీ ప్రకటించింది. కాబట్టి ఆయనకు మా సంస్థతో ఎటువంటి సంబంధాలు కాని లావదేవీలు కాని లేవు, దయచేసి రాయలసీమ ప్రజలు మరియు సంస్థ సభ్యులు ఎపి,(రాయలసీమ) మరియు తెలంగాణ సభ్యులందరికి పత్రికా ముఖంగా తెలియజేయడమైనది. ఒకవేళ ఆయనతో ఎటువంటి సంబంధాలు,లావాదేవీలు పెట్టుకొనిన వాటికి సంస్థకు గాని సంస్థ సభ్యులకు గాని ఎటువంటి సంబంధం ఉండదని తెలియజేస్తున్నాము.

# ఫ్లిప్‌కార్టుపై సీసీఐ దర్యాప్తుకు ఆదేశించిన ఎన్‌సీఎల్ఏటీ

హ్యూమన్ రైట్స్,కర్నూల్,మార్చి,2020:– ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌పై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)ను నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ) ఆదేశించింది. సీసీఐ తన డైరెక్టర్ జనరల్ (డీజీ) చేత ఈ దర్యాప్తును జరిపించాలని సూచించింది. జస్టిస్ ఎస్.జే ముఖోపాధ్యాయ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం సీసీఐ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెట్టి, తాజా దర్యాప్తునకు ఆదేశించింది. ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అన్‌ఫెయిర్ ప్రాక్టీసెస్‌ఉ పాల్పడిందని అఖిల భారత ఆన్‌లైన్ వెండార్స్ అసోసియేషన్(ఏఐఓవీఏ)2018 నవంబర్‌లో సీసీఐను ఆశ్రయించిన విషయం తెలిసిందే కాగా ఈ వాదనలో నిజంలేదని తేల్చింది. అయితే , ఈ విషయమై కేసు ఎన్‌సీఎల్ఏటీ వరకు వెళ్లగా డీజీ చేత పూర్తిస్థాయి దర్యాప్తు చేయించాలని ఆదేశించింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం ద్వారా చిన్న వర్తకులు నేరుగా వినియోగదారులకు వస్తువులను విక్రయించాల్సి ఉండగా ఇందుకు భిన్నంగా క్లౌడ్‌టైల్,డబ్ల్యూఎస్ రిటైల్ వంటి పెద్ద వర్తకులు, సప్లయర్లతో కుమ్మక్కై, విక్రయాలు నిర్వహించేందుకు ఫ్లిప్‌కార్ట్ అవకాశం కల్పించిందని ఏఐఓవీఏ ఆరోపిస్తుంది.

# చరిత్రలో - జూన్ నెల స్పెషల్

# మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:-1975లో యు.ఎన్.ఓ. స్త్రీల సమస్యలను చర్చిండానికి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఏ దేశానికి ఏ జాతికి చెందిన స్త్రీ అయినా సమానంగానే అణచివేతకు గురవున్న స్త్రీల సమస్యలపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరగాలని ఆ సమావేశం పేర్కొన్నది. 1975లోనే మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. 8-3-1910 డెన్మార్క్ రాజధాని కోపన్ హాగన్‌లో ఒక అంతర్జాతీయ మహిళా సభ జరిగింది. జర్మన్ కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జడ్కిన్ ప్రతి సంత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని చేసిన సూచన అంగీకరించబడింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం 8న తేదీన మహిళా దినోత్సవం జరుపబడుతున్నదని మరో కథనం. పదిగంటల పని దినం కోసం, పురుషులతో సమాన వేతనం కోసం 1845లో పశ్చిమ పెన్సిల్వేనియాలోని బట్టల మిల్లులో సమ్మె ప్రారంభమైంది. ఈ సమ్మెలో 5000 మంది స్త్రీ పురుషులు పాల్గొన్నారు. అయినా మహిళా కార్మికులే ప్రధాన పాత్ర నిర్వహించారు. ఈ పోరాటం క్రమంగా వివిధ ప్రాంతాలకు వ్యాపించింది. చివరకు 1857 మార్చి 8వ తేదీన ఈ సమ్మె విజయవంతమైంది. అందువల్లనే మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినం జరపాలని క్లారా జట్కిన్ ప్రతిపాదించిందని అంటారు.

# వినియోగదారుల దినోత్సవం

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:- అంతర్జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉధ్యమం 1960 సం॥లో హాలెండ్‌లోని హేన్ నగరంలో ఆరంభమైంది దానిపేరు అంతర్జాతీయ వినయోగదారుల యూనియన్(ఐ.సి.యు) మొదట్లో దాని ఉద్దేశ్యం ఉత్పత్తుల్ని పరీక్షించడం, వివిధ దేశాలలోని వినియోగదారు ఉధ్యమాన్ని సమన్వయం చేయడం.దాని కార్యక్షేత్రం ఎన్నో విధాల విస్తరించి ఓజోన్‌పొర దెబ్బతినడం,అపాయకరమైన వ్యర్ధపదార్ధాల విడుదల, నిషేధించిన మందులూ,క్రిమి సంహారకాలను ఇతరదేశాలకు అమ్మడం వంటి అనేక సమస్యలను కూడా పరిష్కరించడానికి ప్రయత్నిస్తోంది.1962లో నాటి అమెరికా అధ్యక్షుడు జాన్ కెనడీ చేసిన చారిత్రాత్మక ప్రసంగానికి గౌరవ సూచకంగా ఐ.సి.యు. మార్చి15న ప్రపంచ వినియోగదారుల దినోత్సవం జరపాలని ప్రతిపాదించింది. 1982 నుండి ఈ దినం ప్రపంచమంతటా పాటింపబడుతోంది. జాన్ కెనెడీ మొదట నాలుగు వినియోగదార్ల హక్కులను ప్రకటించాడు. 1. భద్రత హక్కు.2. సమాచార 2.సమాచార హక్కు 3.ఎంచుకునేందుకు హక్కు. 4.తన ఫిర్యాదును వినేటట్లు చేసే హక్కు.

నేషనల్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ డే.24-12-1986న భారత పార్లమెంట్ ఆమోదించిన వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై రాష్ట్రపతి ఆమోదముద్ర పడి, చట్ట రూపంలోకి వచ్చి భారతీయ వినియోగదారుల హక్కులకు చట్ట బద్ధత కల్పించిన రోజు డిశంబర్ 26వ తేదీ. అందుకే ఈ రోజు వినియోగదారుల హక్కుల రక్షణ దినోత్సవంగా జరుపుకోవటం ఆనవాయితీ.

# ప్రపంచ వికలాంగుల దినోత్సవం

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:- సుమారు 9 లక్షల మంది వికలాంగులున్న మన దేశంలో ప్రతిరోజూ 36 మంది వికలాంగ శిశువులు జన్మిస్తున్నారని అంచనా. యు.ఎన్.ఓ. 1981న సంవత్సరాన్ని. సార్క్1993వ సంవత్సరాన్ని వికలాంగుల సంవత్సరాలుగా గుర్తించాయి. శారీరక,మానసిక వికలాంగులకు కూడా న్యాయం,సమానత్వం, కల్పించాల్సి భాధ్యత ప్రభుత్వానికి ఉందని రాజ్యాంగంలోని 15(4)16(4) సమానత్వ అధికారణాలు వెల్లడిస్తున్నాయి. వికలాంగుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం 1976లో ఒక ఉత్తర్వు జారీ చేసింది. దాని ప్రకారం సి,డి క్యాటగిరి ప్రభుత్వ ఉద్యోగాలలో మూడుశాతం రిజర్వేషన్ సౌకర్యం వికలాంగులకు లభించింది. 8వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి 214 కోట్ల రూపాయలను కేటాయించింది. 1981లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికలాంగుల సహకార సంస్థను నెలకొల్పింది.

# అధికారుల పాటించాల్సి నియమావళి ఐ.రా.స

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:- శాసనాన్ని అమలుచేసే అధికారుల కోసం ఐక్యరాజ్యసమితి జారీ చేసిన ప్రవర్తనా నియమావళి.

ఆర్టికల్:-1, చట్ట వ్యతిరేకమైన చర్యలకి వ్యతిరేకంగా అందరు వ్యక్తులను కాపాడడానికి శాసనాలని అమలు చేసే అధికారుల ఎప్పుడూ సన్నద్ధులై చట్టం నిర్దేశించిన తమ విధులని నిర్వర్తించి, సేవలని అందించాలి. ఈ విధులని నిర్వర్తించే క్రమంలో అధికారులు వృత్తిపరంగా అత్యున్నత నైనుణాన్ని ప్రదర్శించాలి.

ఆర్టికల్ :-2, తమ విధులని నిర్వర్తించే క్రమంలో వ్యక్తుల గౌరవాన్ని, మానవ హక్కులని శాసనాన్ని అమలు చేసే అధికారులు రక్షించాలి.

ఆర్టికల్ :-3,అవసరమైనప్పుడు అధికారుల బలాన్ని ఉపయోగించవచ్చు. కానీ అది విధులని నిర్వర్తించడానికి అవసరమైన మేరకే ఉపయోగించాలి.

ఆర్టికల్ :-4, రహస్య విషయాలను రహస్యంగానే వుంచాలి విధులపరంగా గానీ న్యాయపరంగాగానీ అవసరమైనప్పుడు మాత్రమే బహిర్గతపరచాలి.

ఆర్టికల్ :-5, ఏ వ్యక్తిని కూడా అవమానవీయ చర్యలకు గురి చెయ్యకూడదు. ఏ అధికారి ప్రోత్సహించకూడదు. ఉపేక్షించకూడదు.

ఆర్టికల్ :-6 తమ అధీనంలో వున్న వ్యక్తుల ఆరోగ్యానికి పూర్తి రక్షణని శాసనాలని అమలు చేసే అధికారాలు కల్పించాలి. అవసరమైనప్పుడు చర్యలని వెంటనే చేపట్టాలి.

ఆర్టికల్:-7,శాసనం అమలు చేసే అధికారుల ఎలాంటి అవినీతికి పాల్పడకూడదు. అలాంటి చర్యలని వాళ్ళు వ్యతిరేకించాలి.

ఆర్టికల్ :-8, అమలులోవున్న శాసనాలని ఈ ప్రవర్తనా నియమావళి అధికారుల గౌరవించాలి. వీటి ఉల్లంగనలని సమర్ధవంతంగా వాళ్ళ శక్తి మేరకు ఎదుర్కోవాలి. ఈ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగిందని గానీ, జరుగుతోందనిగానీ ఎవరైనా అధికారికి సహేతుకంగా అనిపిస్తే ఆ విషయాన్ని వెంటనే పై అధికారులకి తెలియజేయాలి. అవసరమైన సందర్భాలలో అధికారం వున్న ఇతర అధికారులకి తెలియజేయ్యాలి.

# రాజ్యాంగం ఇచ్చిన మతస్వాతంత్ర్ర హక్కు

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:- ఆర్టికల్ 25 ప్రకారం భారతదేశ పౌరులకు మతస్వాతంత్రపు హక్కు మన రాజ్యాంగం కల్పించింది.

అంత:కరణ స్వాతంత్ర్యం మరియు మతాన్ని స్వీకరించి, ఆచరించి,ప్రచారం చేసుకునే హక్కు ఆర్టికల్ 25 కల్పించింది. ప్రతి వ్యక్తికి అందరితోపాటు సమానమైన మతస్వాతంత్ర్య హక్కు ఉంది. అందరికీ అంత:కరణ స్వాతంత్ర్య హక్కులు, ఇష్టమైన మతాన్ని స్వీకరించి,ఆచరించి ప్రచారం చేసుకునే హక్కులు వుంటాయి.

ఈ ఆర్టికల్ ప్రకారం ఏ శాసనాలు రూపొందించవచ్చు:-1.మత సంబంధమైన విషయాలతో సంబంధంవున్న ఆర్ధిక,విత్త రాజకీయ లేక సెక్యులర్ విషయాలని క్రమబద్దీకరించే,నిరోధించే శాసనాలను. 2.సాంఘిక సంక్షేమాన్ని సమకూర్చే శాసనాలని. 3.ప్రజా సంబంధమైన ప్రజలకి సంబంధించిన మత సంబంధమైన సంస్థలు అన్ని వర్గాల హిందువులకి అందుబాటులో వుండేట్టు లేక సంస్కరించేట్టు చేసే శాసనాలని.

దేవాలయాలలోకి ప్రవేశించే అర్హత :- దేవాలయాలలోకి ప్రవేశించడం గురించి హిందువులంటే సిక్కు,జైన్,బౌద్ధ మతాలన్నీ కూడా అని అర్ధం. అదేవిధంగా హిందుమత సంప్రదాయంతో సంబంధమున్న సంస్థలంటే ఈ మతాలన్నింటితో సంబంధంవున్న సంస్థలని అర్థం.

ఆర్టికల్ 26 అభయం ఇచ్చిన హక్కులు:- మతపరమైన వ్యవహారాన్ని నిర్వహించే అధికారం ఈ ఆర్టికల్ ఇచ్చింది. ప్రతి మత సంప్రదాయానికి చెందిన లేక తరగతి చెందిన వారికి ఈ హక్కులు వుంటాయి అవి: 1.మతపరమైన ధార్మిక సంస్థలను మరియు దానధర్మాలకు సంబంధించిన సంస్థలను స్థాపించడానికి నిర్వహించడానికి 2.మతపరమైన వ్యవహారాలను నిర్వహించడానికి. 3.స్థిర చరాస్తులను కలిగివుండడాన్ని, కొనడాన్నికి. 4.శాసనం ప్రకారం ఆ ఆస్తులని పరిశీలించడానికి.

మైనారిటీల ప్రయోజాలకి రక్షణ:- సాంస్కృతిక మరియు విద్యాపరమైన హక్కులు....భారతదేశంలో నివశిస్తున్న ఏ తరగతికి చెందిన పౌరుడికైనా విశిష్టమైన భాష,లిపి లేక సంస్కృతి స్వంతంగా వుంటే వాటిని పరిరక్షించుకునే హక్కు అతనికి వుంటుంది.(1)

ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యాసంస్థగానీ, ప్రభుత్వం ఇస్తున్న నిధులతో నిర్వహించబడుతున్న విద్యా సంస్థలలో మతం,జాతి,కులం లేక భాషల కారణంగా మాత్రమే అడ్మిషన్ని నిరాకరించడానికి వీల్లేదు.(2)

# మార్చి 8న మహిళా ఫ్రెండ్లీ పోలీస్ విధానం అమల్లోకి...



హ్యూమన్ రైట్స్,మార్చి,గుంటూరు,2020:- మహిళా దినోత్సవం రోజు నుంచే రాష్ట్రంలో 'మహిళా ఫ్రెండ్లీ పోలీస్' విధానం అమల్లోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు డీజీపీ కార్యయలం నుంచి అన్ని పోలీస్ స్టేషన్లకు వెళ్లాయి. ఈ మార్గదర్శకాల ప్రకారం... 1.ప్రతి పోలీస్ స్టేషన్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు, మహిళా మిత్ర,ఉమెన్ హెల్ప్‌లైన్ సెంటర్,వన్‌స్టాప్ సెంటర్‌తోపాటు ముఖ్యమైన ఫోన్ నంబర్లు బోర్డులో ప్రదర్శించాలి. 2.పోలీస్ స్టేషన్‌లో మంచినీరు మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలి. 3.పోలీస్ స్టేషన్‌ను పరిశు భ్రంగా ఉంచాలి. 4.ప్రతి మహిళను 'అమ్మా,తల్లీ,చెల్లీ,..రండి కూర్చోండి' అని గౌరవభావంతో మాట్లాడాలి. 5.పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళలనుకూర్చోబెట్టి వారి సమస్య తెలుసుకుని ధైర్యం కల్పించేలా వ్యవహరించాలి. 6.మహిళల రక్షణను దృష్టిలో ఉంచుకుని వీలైనంత ఎక్కువమంది మహిళా పోలీసులను వినియోగించాలి. 7. తరచూ ఓపెన్ హౌస్ నిర్వహించి మహిళలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి పోలీసులు 'మహిళా ఫ్రెండ్లీ'గా వ్యవహరిస్తారనే ధైర్యం ఇవ్వాలి. 8. మహిళల సమస్యల పరిష్కారంలో అత్యధికంగా మహిళా మిత్రులను,గ్రామ మహిళా సంరక్షణ పోలీసులను భాగస్వాముల్ని చేయాలి. 9. అక్రమ మద్యం తయారీని అరికట్టడం,మద్యంబెల్ట్ షాపులను లేకుండా చేయడంలో భాగంగా మహిళల్లో చైతన్యం తేవాలి. 10. పాఠశాలలు,కాలేజీలు, ప్రధాన కూడలి ప్రాంతాల్లో మహిళా కానిస్టేబుళ్లు,మహిళా మిత్రలు, మహిళ సంరక్షణ పోలీసులతో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేయాలి. 11.ఆ ప్రాంతాల్లో తరచూ మహిళలకు చైతన్య,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

# మహిళలు సాధించాల్సి లక్ష్యాలు

## 1.పార్లమెంట్‌లో..2.కార్పొరేట్ రంగంలో..3.పోలీసు,రక్షణ బలగాల్లో..

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:- లింగ వివక్షను రూపమాపడం ఈ కాలంలోనూ సాధించాల్సిన లక్ష్యంగా ఐక్యరాజసమితీ అంగీకరించింది. ఈ అంశంపై 'ది అన్‌ఫినిష్డ్ బిజినెస్ ఆఫ్ అవర్ టైమ్' శీర్షికన తన అధికారిక వెబ్‌సైట్‌లో ఒక సమగ్ర వ్యాసాన్నే ప్రచురించింది. ఐక్యరాజ్యసమితిలోని మొత్తం 195 సభ్యదేశాల్లో 143 దేశాలు మాత్రమే తన రాజ్యాంగాల్లో మహిళలకు సమాన హక్కులు కల్పిస్తున్నాయి. వాటిల్లో కూడా చాలా దేశాల్లో..మహిళల సమాన హక్కులకు ఆచరణ యోగ్యం లేదు. రాజ్యాంగాలకు,చట్టాలకే పరిమితమై ఉన్నాయి.ఈ పరిస్థితుల నేపథ్యంలో 2010 జూలై 2న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ మహిళల కోసం ఐక్యరాజ్య సమితిలో ప్రత్యేక సంస్థ ఏర్పాటును ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఫలితంగా అప్పటి వరకు ఐక్యరాజ్యసమితిలోనే ఉన& 'యునైడెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ఫండ్ ఫర్ విమెన్ ఇష్యూస్' 'యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ విమెన్' మొదలైన సంస్థలన్నీ విలీనమై మహిళల సాధికారిత స్వాలంబన కోసం ఏకైక సంస్థగా మారి 'యుఎన్ విమెన్‌గా అవతరించింది.


**1.పార్లమెంట్‌లో..** మన పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదు. దాంతో పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం స్వల్పంగానే పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చాక1951లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో కేవలం పది మంది మాత్రమే లోక్‌సభకు ఎన్నికయ్యారు. ప్రస్తు లోక్‌సభలో 78 మంది మహిళా సభ్యులు ఉన్నారు.

**2.కార్పొరేట్ రంగంలో..** దేశ రాజకీయాలను పరోక్షంగా శాసిస్తున్న కార్పొరేట్ రంగంలో మహిళల ప్రాతినిధ్యం ఇప్పటికీ నామమాత్రంగా ఉంటోంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ఈ రంగంలో మహిళల ఉనికి లేదనే చెప్పొచ్చు. ఇటీవల కాలంలోనే కొంత మార్పు వచ్చింది. కార్పొరేట్ సంస్థల ఎండీ,సీఈవో స్థాయి పదవుల్లో 3.69శాతం మంది మహిళలు ఉన్నారు.

**పోలీసు,రక్షణ బలగాల్లో.** :- పోలీసు,రక్షణ బలగాల్లో మహిళల ప్రాతినిధ్యం నామమాత్రంగా ఉంటోంది. దేశవ్యాప్తంగా పోలీసు బలగాల్లో మహిళలు 7.28 శాతం. వీరిలో కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగులే ఎక్కువ. అధికారం గల పోలీసు ఉద్యోగాల్లో మహిళలు ఒక శాతం లోపే. రక్షణ బలగాల్లోని త్రివిధ దళలనూ చూసుకుంటే వైమానిక దళంలోనే మహిళల పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. వైమానిక దళంలో 13.09శాతం,నావికా దళంలో 6శాతం,సైనిక దళంలో3.8శాతం మహిళలు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో కమాండ్ పోస్టుల్లో మహిళల నియామకాలకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునివ్వడం అశాజనకమైన పరిణామం కనబడుతుంది.

తెలుసుకోవాలని

# చాణక్య నీతి...



రహస్యం ఆయుధంలాంటిది. మన గుప్పెట్లో ఉన్నంతకాలం సురక్షితంగా ఉంటాము. ఇతరుల చేతిలో పడిందా సంక్షోభమే

మన బలాన్ని మనం రహస్యంగా ఉంచుకోవాలి. బలహీనతల్ని మరింత రహస్యంగా ఉంచుకోవాలి. ఈ విషయంలో తాబేలే మనకు ఆదర్శం పైపొర చాటునా తన పాదాన్ని ఎంత జాగ్రత్తగా దాచుకుంటుంది!

చేయి విషతుల్యమైతే చేతిని తీసివేయాలి , కాలు విషతుల్యమైతే కాలును తీసివేయాలి ఆలస్యం చేస్తే విషం నిలువెల్ల వ్యాపిస్తుంది. అవినీతి పరులు, నమ్మకద్రోహులు, కాలకూట విషం కంటే ప్రమాదం.

రాజధాని (కార్పొరేట్ ఆఫీస్) గుండు కాయవంటిది. శత్రు గూఢచారుల ప్రభాల్యం అక్కడ విస్తరించిందంటే అది నాయకుడి వైఫల్యం. మొత్తం పాలన వ్యవస్థ వైఫల్యం.

చిల్లుల పాత్రలో నీరు నిలవడం ఎంత అసాధ్యమో చంచల స్వాభావుల నోట్లో రహస్యాలు దాగడం అంతే అసాధ్యం. అలాంటి వ్యక్తులకు కీలక సమాచారం తెలియనీయకూడదు.

–షేక్ నజీర్, నెల్లూరు


## సహాయానికై అత్యవసర నెంబర్లు

రైల్వే-139, వైద్య సేవలు-104,టెలికాం సేవలు -198, విద్యుత్ సేవలు -18004250028,అగ్నిమాపక సేవలు -101,శాంతి భద్రతలు -1090,ఈవ్ టీజింగ్ -1091,వ్యవసాయం సమాచారం-18001801551,తపాలా భీమా -18001805232, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇబ్బందులు-155361,ఓటు నమోదు కొరకు 1950,పిల్లల వేదింపులు (6 టు14)1098, ఉపాధి హామి పథకం-18002004455, ఆర్.టి.సి-18002004599,మీసేవ-1100,పోలీస్-100, అత్యవసర వైద్య సేవలు 108,

విదేశాల్లో మీవాళ్ళకు కష్టాలు ఎదురైతే.. సంప్రదించాల్సిన అత్యవసర నెంబర్లు

వివిధ దేశాల్లో కష్టాల్లో చిక్కుకున్న వలస కార్మికుల పక్షాన భారత దేశంలో వారి బంధువులు ఢిల్లీలోని టోల్ ఫ్రీ నెంబర్:-1800-11-3090.హాట్ లైన్ నెంబర్ +91-11-40503090,హైదరాబాద్లఓని 'ప్రవాసిమిత్ర'హెల్ప్‌లైన్ నెంబర్ +919394422622,కు గని కాల్ చేయవచ్చు. తెలంగాణావారు టి-ఎన్నారై విభాగం నెంబర్ +919440854433కు, ఆంధ్రప్రదేశ్ వారు ఏపి ఎన్నారై విభాగం నంబర్+919705906976కు ఫోన్ చేయవచ్చు.

-తాండ్ర కిరణ్, వరంగల్



## ఒక మంచి మాట

మీరు సహాయం చేయలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కాల్ చేయండి .

108కి దారి ఇవ్వండి-అపదలో ఉన్నవారికి సహాయం చేయండి.

రక్తదానం చేయండి - ఒక ప్రాణాన్ని కాపాడండి.

మీరు చేయగలిగినప్పుడు చేతనైన సహాయం తప్పక చేయండి.



# చరిత్ర చెప్పిన సత్యాలు

మీరు తెలుసుకోవాలని :- థామస్ అల్వా ఎడిసన్, జొహన్నాస్ కెప్లర్ గొప్ప శాస్త్రజ్ఞులు! కారణం వీరి జీవితాలు ప్రజలకు ఆదర్శం కావడానికి ముఖ్య కారణం వారి తగ్గింపు.

1.'థామస్ అల్వా ఎడిసన్ 'తన పని మీద తనకున్న నమ్మకమే. ఇరవైనాలుగు గంటల పాటు ఆరకుండా వెలిగే ఎలక్ట్రిక్ బల్బ్‌ని కనుక్కున్నాడు. థామస్ అల్వా ఎడిసన్ మొదటి బల్బ్ మీద చేసిన ప్రయోగం విజయవంతం కాగానే, ప్రజల హర్షధ్వానాల మధ్య దాన్ని నౌకర్‌కిచ్చి భద్రపరచ మన్నాడు......శాశ్వతంగా వుండాల్సిన ఆ బల్బ్‌ని, టెన్షన్‌తో మెట్లెక్కుతూ నౌకరు పొరపాటున క్రింద పడేసి బ్రద్దలు కొట్టాడు. తిరిగి పట్టుదలతో మనందరికి వెలుగును అందించాడు.

2.జొహన్నాస్ కెప్లర్ (1571-1630) : ఖగోళంలోని గ్రహాల కదలికలను విస్తృతంగా అధ్యయనం చేసి, గ్రహాలన్ని ఖచ్చితంగా వాటి వాటి కక్ష్యలోనే పరిభ్రమిస్తున్నాయని, అవి కొన్ని నియమిత సూత్రాలకు లోబడి తిరుగుతున్నాయని కనిపెట్టిన ప్రఖ్యాత జర్మన్ ఖగోళ శాస్త్రవేత్త గ్రహాల కదలికలను గూర్చి కెప్లర్ ప్రతిపాదించిన మూడు సూత్రాలు విజ్ఞానశాస్త్రం యొక్క రూపురేఖలను మార్చివేశాయి. ఈనాడు గ్రహాల కదలికలను గూర్చి లెక్కలు కట్టి ముందుగానే చెప్పగల్గుతున్నామంటే అదంతా కెప్లర్ సిద్ధాంతాల ఫలితమే. అంతెందుకు? సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాల్ని ముందుగానే లెక్కలు గట్టి చెప్పగల్గుతున్నామంటే అది కూడా కెప్లర్ ప్రతిపాదించిన ఈ గ్రహ కదలికల సూత్రాల వల్లనే సాధ్యమయింది. ఈయన యేసుక్రీస్తు భక్తుడు. ఈయన ఒకానొక పుస్తకంలో "నేను కనుగొన్నవాటిని బట్టి ఎవ్వరూ నన్ను హెచ్చించకూడదు. నా పేరు తగ్గాలి. దేవుడు ఘనత పొందాలి, శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధి వల్ల దేవునికి ఘనతరావాలి. మనుష్యులకు క్షేమాభివృద్ధి కలగాలి " అని వ్రాశాడు. ఎంత గొప్ప శాస్త్రవేత్త అయిన తన్ను తాను తగ్గించుకోవడం వల్ల మనకు ఆదర్శంగా నిలబడగలిగాడు.

**-వానపల్లి రామకృష్ణ, రాజమండ్రి**

# నమ్మలేని నిజం

1.ఎలుక నీళ్ళు త్రాగకుండా ఒంటే కంటే ఎక్కువ కాలం జీవించగలదు.

2.క్రీ.శ1920నుండి 1930 మధ్య చార్లీ చాప్లిన్ బహుశా ప్రపంచంలోకెల్ల పేరొందిన ప్రముఖ వ్యక్తి. చలన చిత్రాలలో హాస్యనటునిగా పేరొందిన ఇతనికి తన స్వస్థలం లండను వెళ్ళినప్పుడు రెండు రోజుల్లో 73,000 ఉత్తరాలు వచ్చాయి.

3.అమెరికా సంయుక్త రాష్ట్రముల ప్రథమ రాష్ట్రపతి జార్జ్ వాషింగ్టన్ కుస్తీలో ఛాంపియన్. అంతేకాదు హైజంప్ క్రీడాకారుడు కూడా.

4.అల్జీరియా రాజు హజ్ అహ్మల్ ప్రపంచంలో విభిన్న దేశాలనుండి తీసుకు వచ్చిన 385 మంది స్త్రీలను వివాహమాడాడు. కాని భాష రాకపోవుట వలన ఏ పత్నితోను మనసారా మాట్లాడలేకపోయాడట, పాపం.

5.జూలియస్ సీజరు తన ఘనవిజయాన్ని ఈ మాటలతో సూచించాడు. -వినీ,విడి,విసీ - నేను వచ్చాను, నేను చూచాను, నేను గెలిచాను.

6.స్వాభావికంగా ఆడవాళ్ళు మగవాళ్ళ కంటె ఎక్కువ నిద్రపోతారట. - జయంత్ చంద్రా ఎం.ధార్,హైదరాబాద్

# సూక్తులు :

**1.స్నేహితుడిని నీ దు:ఖ సమయంలోను, యోధుడిని యుద్ధంలోను, భార్యను పేదరికంలోను, గొప్ప వ్యక్తిని అతని వినయంలోను పరీక్షించాలి.**

**2.ఓటమి లేనివాడికి అనుభవం రాదు, అనుభవం లేనివాడికి జ్ఞానం రాదు, గెలిచినప్పుడు పాఠాన్ని స్వీకరించు, ఎలా నిలదొక్కుకున్నావన్నది కావల్సింది. ఓడిపోయి విశ్రాంతి తీసుకుంటు నప్పుడు ఆ ఓటమి నేర్పిన పాఠాన్ని చదువుకో గెలుస్తావు.**

**3.ఎవరికైనా ఉండేది రోజుకు 24గంటలే, గెలిచేవాడు ఆ 24గంటలూ కష్టపడుతుంటాడు. ఓడేవాడు ఆ 24గంటలూ ఎలా కష్టపడలా అని ఆలోచిస్తుంటాడు.**

**4.అంతరాత్మకైనా జవాబిచ్చుకోలేని వాడు మనిషి కాదు.**

**- మహాత్మగాంధీ**

# సముద్రపు నీటి నుంచి హైడ్రోజన్ ఇంధనం

హ్యూమన్ రైట్స్,న్యూఢిల్లీ,ఫిబ్రవరి 2020 : సముద్ర జలాల నుంచి చౌకగా హైడ్రోజన్‌ను తయారు చేసేందుకు ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తలు ఓ వినూత్నమైన పరికరాన్ని అభివృద్ధి చేశారు. కాలుష్యం లేని, సమర్థమైన ఇంధనంగా హైడ్రోజన్‌కు పేరున్న సంగతి తెలిసిందే. నిల్వ,రవాణాల్లో సమస్యలున్న నేపధ్యంలో ఆ వాయువు విస్తృత వాడకం సాధ్యం కాలేదు. ఈ నేపథ్యంలో ఐఐటి మద్రాస్ శాస్త్రవేత్తలు ఎప్పుడు అవసరమైతే అప్పుడు హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేసే పరికరాన్ని తయారు చేశారు. వేడి,విద్యుత్తు,సూర్యరశ్మి వంటి వాటి అవసరమేమీ లేకుండా, పర్యావరన హితమైన పదార్థంతోనే ఇదంతా జరుగుతూండటం విశేషమని శాస్త్రవేత్త మాలెక్ తెలిపారు.

# శాంతి,సామరస్యపూర్వక జీవన విధానమే భారత్

హ్యూమన్ రైట్స్,అమరావతి,ఫిబ్రవరి 2020:విశ్వవ్యాప్తమైన హింస,ద్వేషం,ఉగ్రవాదం,ఘర్షణల నుంచి విముక్తి కోరుకునే ప్రపంచ దేశాలకు భారతీయ జీవన విధానం ఒక ఆశారేఖ అని ప్రధాని మోది అభివర్ణించారు. శాంతి సామరస్యపూర్వక జీవన విధానం కారణం గానే భారతీయ నాగరికత వర్ధిల్లిందన్నారు. బల ప్రదర్శన ద్వారా కాకుండా, శాంతి చర్చల ద్వారానే ఘర్షణలను నిరోధించగలమన్నది భారతీయుల విధానమన్నారు. కేరళలోని కోజికోడ్ ఐఐఎంలో గురవారం గ్లోబలైజింగ్ ఇండియన్ థాట్ పేరుతో జరుగుతున్న సదస్సును ఉద్దేశించి ఆయన వీడియో సందేశం ఇచ్చారు. ఆంక్షలు లేనిచోటే సృజనాత్మకత, భిన్నాభిప్రాయం సహజంగా వస్తాయని ప్రధాని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. మన విధానాలు సులభంగా,ఆచరణయోగ్యంగా ఉంటాయని తెలిపారు. భారత్ అభివృద్ధి సాధిస్తే ప్రపంచం పురోగమిస్తుంది. ప్రపంచం అభివృద్ధి చెందితే భారత్‌కు లబ్ధి చేకూరుతుంది. ఇదే మన విశ్వాసం అన్నారు. ఈ సందర్భంగా ఐఐఎం క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీగా శ్యాంప్రసాద్

హ్యూమన్ రైట్స్,విజయవాడ,ఫిబ్రవరి 2020: విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ శ్యాంప్రసాద్ పిగిలంను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి గత నెల 11 శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# తప్పిపోయిన,బిక్షటనలో ఉన్న పిల్లలకు ధర్పణ్

హ్యూమన్ రైట్స్,హైదరాబాద్, 2020 : తప్పిపోయిన, బిక్షాటనలో ఉన్న, ట్రాఫికింగ్‌కు గురైన పిల్లలను రటేస్ చేసి, రెస్క్యూ చేయడానికి తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆపరేషన్ స్మైల్‌ను ప్రారంభించింది. దీనికి సంబంధించిన దర్పణ్ పేరుతో ముఖ గుర్తింపు టూల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నారు.

# ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భముగా

హ్యూమన్ రైట్స్,కాకినాడ,మార్చి,2020:- మెన్ కలుపుకొని విమెన్ అయ్యింది. హి ను నింపుకొని షీ అయ్యింది. మహిళ అనేపదంలోనే మహి (ప్రపంచం అయ్యింది.)దేవుడు సృష్టించిన అద్భుతం. జీవజాతిలో అపూర్వం అణుకువ ఆమె స్వంతం. అందం ఆమె పాదాక్రాంతం. ఆకలేస్తే అన్నపూర్ణ , అరాచకం చేస్తే ఆధిశక్తి ,కష్టం వస్తే కన్నతల్లి, ఓపికలో నేల తల్లి పేగుబంధాన్ని పంచే అమ్మ,కొత్త బంధాల్ని పెంచే భార్య, అనురాగంలో అక్క, చిలిపితనంలో చెల్లి, ఆమె చేసిన బొమ్మలం. ఆమె కన్నా ఎక్కువ అని ఎలా అనగలం. ఆమె చెయ్యని పాత్రలేదు. నేరవేర్చని ఘనత లేదు. ఉద్యోగంలో రాణించగలదు. రాజ్యాన్ని సహితం పాలించగలదు. ఎంత గొప్పవాడైన ఆమె గర్భాన గడపాల్సిందే. ఎంతటి మొనగాడే ఆమె ప్రేమను పొందాల్సిందే. మహిళా మణులందరికి మరియు మహిళ నడిపించే మనుష్యులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఇట్లు,..మహిళ మలచిన మనిషి

# ఏపిలో దిశ చట్టం అమలు




హ్యూమన్ రైట్స్,అమరావతి,మార్చి,2020: తెలంగాణ రాష్ట్రంలోని శంషాబాద్ శివార్లలో 2019,నవంబర్ 27న జరిగిన వెటర్నరి డా.దిశ గ్యాంగ్‌రేప్,హత్య ఘటనతో దేశం షాక్‌కు గురైంది. మహిళల భద్రత మీద మరింత కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళన దేశవ్యాప్తంగా మొదలైంది. దేశంలో మిగతా రాష్ట్రంలో స్పందించకపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే దిశ పేరుతో ఒక చట్టమును ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రత్మక నిర్ణయంగా దేశమంతా ప్రశంశలు పొందింది ఈ చట్టం.

**ఈ చట్టంలోని ప్రధానమైన అంశాలు :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నిర్భయ చట్టం ప్రకారం నిర్భయ కేసులో దోషికి జైలు మరణ దండన శిక్షగా విధిస్తుండగా ఆంధ్రప్రదేశ్ దిశ చట్టం దోషికి ఖచ్చితంగా మరణ దండన విధిస్తుంది. నిర్భయ చట్టం ప్రకారం 2నెలల్లో దర్యాప్తు పూర్తయితే మరో రెండు నెలల్లో శిక్ష పడాలి. అంటే మొత్తం 4నెలల్లో దర్యాప్తు న్యాయప్రక్రియ పూర్తి కావాలి. కాని ఏపి దిశ చట్టంలో దానిని 4 నెలల నుండి 21రోజులకు కుదించారు. లైగింక దాడి నేరాల్లో స్పష్టమైన తిరుగులేని ఆధారాలు లభించినట్లయితే వారం రోజుల్లో పోలీసు దర్యాప్తు 14 రోజుల్లోపు న్యాయ ప్రక్రియ పూర్తయి 21రోజుల్లోపే దోషికి శిక్ష పడాలి. లైంగిక దాడి సంఘటనల్లో మాత్రమే కాకుండా పిల్లలపై జరిగే లైంగిక నేరాలన్నిటికి శిక్షలు పెంచారు. కేంద్రం చేసిన పోక్సో చట్టం ప్రకారం లైంగిక నేరాలు,లైంగిక వేదింపులు,పాల్పడిన దోషులకు కనీసం 3ఏళ్ళ నుంచి 7ఏళ్ళ వరకు శిక్ష విధించవచ్చు. ఏపిలో ఆ శిక్షను జీవిత ఖైదిగా మార్చారు. లైంగిక దాడి నేరాలకు మాత్రమే కాకుండా పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడిన వారి విషయంలోని కేంద్రం విధించిన ఒక ఏడాది గడువుకు బదులు దర్యాప్తును 7రోజుల్లో పూర్తి చేసి న్యాయ ప్రక్రియ 14 పనిదినాల్లో పూర్తి చేసేలా చట్టానికి సవరణ చేశారు. మెయిల్స్, సోషల్ మీడియా, వంటి డిజిటల్ మధ్యమల్లో ఎవరైన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే మొదటి తప్పుకు 2 ఏళ్ళు, ఆ తరువాత తప్పుకు 4ఏళ్ళ శిక్ష విధించేలా ఐపిసి 354 ఇ కొత్త సెక్షన్ చేర్చారు. లైంగిక దాడులకు సంబంధించి 376 సెక్షన్‌లో సవరణలు తెచ్చి ఖచ్చితమైన సాక్షాదారాలతో నిందితులు దోషులుగా తేలితే వారికి మరణ శిక్ష విధించే వెసులు బాటు కల్పించింది. నిర్భయ చట్టం ప్రకారం లైంగిక నేరాలపై తీర్పు వెలువడటానికి 4 నెలలుగా ఉన్న వ్యవధిని 21 పనిదినాలకు కుదించింది.ఐపిసి 354 సెక్షన్‌లో కొత్తగా 354 ఎఫ్,354 జి. సబ్ సెక్షన్‌లను చేర్చి పిల్లలపై హత్యచారం కాని ఇతర లైంగిక నేరాలకు యావజ్జీవ శిక్ష విధించేందుకు వెసులుబాటు కల్పించింది. మహిళలు పిల్లలపై జరిగే నేరాల సత్వర విచారణకు దేశంలో కొన్ని చోట్ల తప్ప ఇంకెక్కడ ప్రత్యేక కోర్టులు లేవు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి జిల్లాకు ఒక ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ను ఏర్పాటుచేయనున్నారు. మహిళలు పిల్లలపై జరిగిన నేరవిచారణలో జాప్యం లేకుండా వేగంగా విచారణ జరిగి దోషికి శిక్షపడేలా చేశాయి. ఈ ప్రత్యేక కోర్టులో గ్యాంగ్ రేప్, రేప్,యాసిడ్ దాడులు, సోషల్ మీడియా ద్వారా వేదించడం,అసభ్యంగా చూపించడం వంటి నేరాలతో పాటు పోక్సో పరిధిలోని అన్ని నేరాలను ఈ ప్రత్యేక కోర్టుల్లో విచారణ జరిగేలా చేశారు. ఈ నేరాలపై దోషులు హైకోర్టుకు వెళ్ళి అప్పిలు చేసుకునే గడువు కూడా కేంద్ర ప్రభుత్వం చట్టంలో ఉన్న 6 నెలల కాలాన్ని ఏపి పరిధిలో 45రోజులు తగ్గించారు. మహిళలు,పిల్లలపై జరిగే నేరాల సత్వర విచారణ శిక్షల విధింపు కోసం ప్రత్యేక పోలీసుల బృందాన్ని , ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను,ప్రత్యేక కోర్టులను ఏర్పాటుచేసేందుకు కేంద్ర చట్టాల్లో ఇప్పటి వరకు ఎటువంటి ఏర్పాట్లు లేవు. అయితే జిల్లా స్థాయిలో డి.ఎస్.పి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ స్పెషల్ పోలీస్ టీంను ఇందు కోసం ఏర్పాటు చేసేందుకు ఏపి దిశ చట్టం ద్వారా వీలు కల్పించారు. అలాగే ప్రతి ప్రత్యేక కోర్టుకు ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను నియమించుకునే అవకాశాన్ని ఇస్తూ ఈ చట్టాన్ని చేశారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాల నమోదుకు కేంద్ర ప్రభుత్వం ఒక నేషనల్ రిజిస్ట్రీని పెట్టింది. అయితే ఆ రిజిస్ట్రీ ద్వారా డిజిటల్ పద్ధతుల్లో డేటాబేస్ ఉన్నప్పటికి జరిగిన నేరాలు దానితో సంబంధం ఉన్న వ్యక్తుల పేర్లు వంటి వివరాలు బహిర్గతం చేసే అవకాశం లేదు. అంటే ఏ నేరస్తుడు ఏ నేరం చేసాడనే అవకాశం లేదు. అటువంటి డిజిటల్ రిజిస్ట్రీని మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడంతోపాటు ఈ నేరాలకు సంబంధించిన వివరాలన్నిటిని ప్రజలందరికి అందుబాటులో ఉంచుట ద్వారా ఈ నేరస్తుల వివరాలు బహిర్గతం చేయబోతున్నారు.

# జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని శిక్షించాలి

హ్యూమన్ రైట్స్,మార్చి,ఏలూరు,2020:-జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పిలుపునిచ్చింది. దేశ రాజధాని ఢిల్లీలో అల్లర్ల వార్తలను సేకరించే క్రమంలో దాడులకు గురైన జర్నలిస్టులకు సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాల అందజేతవంటి కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఎన్.వెంకట్రావ్,జి.ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలో కొందరు దుండగలు జరిపిన దాడిలో 16మంది జర్నలిస్టులు,వీడియో రిపోర్టర్లు,ఫోటో గ్రాఫర్లు గాయపడ్డారని దాడులుచేసిన నిందుతులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.